ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

సోమవారం 20, అక్టోబర్ 2025 | 16 పేజీలు




# విద్యపై రాజీ లేదు

**అంతర్జాతీయ ప్రమాణాలతోనాణ్యమైన విద్యను అందించడమే మా లక్ష్యం**

**బోనకల్‌లో యంగ్ ఇండియా స్కూల్ నిర్మాణ పనులు పరిశీలనలో భట్టి..**

బోనకల్, ప్రభాతవార్త, అక్టోబర్ 19

మండలంలో లక్ష్మీపురం గ్రామంలో నిర్మాణ దశలో ఉన్న యంగ్ ఇండియా








# శోభ

## జగతిని జాగృతం చేసే చైతన్య దీప్తుల..

**ఖమ్మం కల్చరల్, ప్రభాతవార్త :** ఉమ్మడి ఖమ్మం జిల్లాలో దీపాలు వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకొనున్నారుదీపావళి అంటే ఆనందాలు పంచి, వెలుగులు పెంచాల్సిన పండుగగా ...జగతిని జాగృతం చేసే చైతన్య దీప్తుల శోభ దీపావళి.. ఆసేతు హిమచలం పిల్లలు, పెద్దలు ఎంతో ఆనందంగా జరుపుకునే పండుగ దీపావళి. చీకటిని పారద్రోలుతూ వెలుగులు తెచ్చే పండుగగా విజయానికి ప్రతీకగా దీపావళి పండుగను జరుపుకుంటారు. దీపామాలికల శోభతో వెలుగొందే గృహంగణలు ఆనంద కోలాహాలంతో వెల్లువిరిచే అబాలగోపాలం, నూతన వస్త్రాల రెపరెపలు, పిండివంటల ఘుమఘుమలు, బాణసంచా చప్పుళ్లు ఈ దివ్య దీపా సోయగాలు. ఈ పండుగ ప్రతియేటా అమావాస్య రోజున సంభవిస్తుంది.

**చీకటి వెలుగుల రంగేళి... దీపావళి**

**నేడు దీపావళి**


భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)
కేంద్ర కమిటీ






## పార్టీ ద్రోహులను..

# శిక్షించండి

**మల్లోజుల, ఆశన్నలు పార్టీకి ద్రోహం చేసారు**

**మావోయిస్టు కేంద్ర అధికార ప్రతినిధి అభయ్**

చర్ల, అక్టోబర్ 19,(ప్రభాతవార్త)

మల్లోజుల ఆశన్నలు విప్లవ ద్రోహులుగా, పార్టీ విచ్ఛిన్నకులుగా, విప్లవ ప్రతిఘాతకులుగా మారి శత్రువుకు లొంగిపోయారని వారిని పార్టీ అనుచరులకు తగిన శిక్ష విధించాల్సిందిగా మావోయిస్టు కేంద్ర అధికార ప్రతినిధి అభయ్ పిలుపునిచ్చారు. ఈ మేరుకు పత్రికలకు లేఖ విడుదల చేసారు. మల్లోజుల ఆశన్న ముఠాను పార్టీ నుండి బహిష్కరిస్తున్నాం. దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు వివేక్, డీకే ఎస్.జెడ్.సీ. ప్రత్యమ్నాయ సభ్యురాలు దీప (రనిత) 10 మంది డివిజనల్ కమిటీ కంపెనీ పార్టీకమిటీ సభ్యులు, పార్టీ సభ్యులు, పీ.ఎల్.జీ.ఏ. సభ్యులు మొత్తం 61 మంది అక్టోబర్ 14 నాడు మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ సమక్షంలో గడ్చిరోలీలో పోలీసులకు లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలిసారు. పార్టీకి విప్లవ ప్రజలకు చెందిన 50 తుపాకుల్ని శత్రువుకు అప్పగించారు. ఈ లొంగుబాటు విప్లవ




# గందరగోళంగా డబుల్ బెడ్రూం ఇళ్ళ లబ్దిదారుల ఎంపిక

**అర్హులకు దక్కని డబుల్ బెడ్రూం ఇళ్ళు**

**అన్యాయమౌతున్న నిరుపేదలు**

**ఒకే ఇంట్లో పలువురికి ఇళ్ళ కేటాయింపు**

**ఒకే ఇంట్లో ఇందిరమ్మ ఇల్లు, డబుల్ బెడ్రూం ఇల్లు కేటాయింపు**

పెనుబల్లి, ప్రభాతవార్త

మండల పరిధిలోని ఏరుగట్ల గ్రామంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో మంజూరై నిర్మాణంలో ఉన్న 40 డబుల్ బెడ్రూం ఇళ్ళ లబ్దిదారుల ఎంపిక రోజుకో మలుపు తిరుగుతూ గందరగోళంగా మారింది. అధికార విపక్షాల ఎత్తుల పై ఎత్తులకు గ్రామంలోని అర్హులైన లబ్దిదారులకు డబుల్ బెడ్రూం ఇళ్ళు దక్కకుండా పోతున్నాయి. గత బీఆర్ఎస్




# అర్ధరాత్రి ఏసీబీ దాడులు

**పాల్వంచ ఆర్టీఏ చెక్‌పోస్టుపై ఏసీబీ దాడి**

**రూ.25,100 నగదు స్వాధీనం**

పాల్వంచ, అక్టోబర్ 19 ప్రభరతవార్త:

అర్ధరాత్రి నుంచి ఏసీబీ అధికారులు ఒక్కసారిగా దాడులు నిర్వహించారు. అసలు ఎం జరుగుతుందో తెలియదు... అక్కడ ఉన్న వారు కూడా ఒక్కసారిగా షాక్ అయ్యారు... తేరుకునే సరికే అధికారులు సోదాలు మొదలుపెట్టారు.

## టీసీఏ ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా

# డా. కూరపాటి ప్రదీప్

**కార్యదర్శి గా వీరేష్ గౌడ్**

**ప్రకటించిన తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ధరం గురువరెడ్డి**

ఖమ్మం వైద్య విభాగం, అక్టోబర్ 19(ప్రభాతవార్త)


ఖమ్మం జిల్లా ప్రైవేట్ వైద్య



## జగతిని జాగృతం చేసే చైతన్య దీప్తుల శోభ దీపావళి

(మొదటి పేజీ తరువాయి..)

ఒకే రోజు రెండు తిథిలు రావడంతో దీపావళిని ఆదివారం సోమవారం నాడు జరుపుకుం టున్నారు. శ్రీకృష్ణుడు సత్యభామ సమేతుడై లోకకంఠకుడైన నరకాసురున్ని సంహరించిన సంబరంగా దీపావళిని జరుపు కుంటారు. దీపావళికి ధేధూప్యమైన దివ్యకాం తుల దీపాలను అలంకరించి బాణసంచా కాలుస్తూ అందరు ఆనందాలను వ్యక్తపరుస్తారు. దీపావళి ఏ ఇంటి ముందుదీపాలు సమృద్ధిగా వెలుగుతాయో శ్రీ మహలక్ష్మి ప్రవేశిస్తుందని రుగ్వేదం చెబుతుంది. అటువంటి పుణ్యదిన సాయం సంధ్య కాలమందు లక్ష్మి స్వరూపమైన తులసి కోట ముందు తొలుత దీపాలు వెలిగిస్తారు. సర్వ ప్రాణకోటికి హృదయ తాపాలను పొగొట్టు సర్వ సంపన్న శక్తురాలిగా భావించి నివేదన చేసి పూజ అనంతరం గృహమంత దీపాలంకృతం చేయడం అనావా యితీ. దీపావళి రోజున ఆకుపచ్చని రంగును కూర్చొన్న శ్రీ మహలక్ష్మి పటాన్ని లేదా వెండితో తయారు చేసిన లక్ష్మి దేవి ప్రతిమను పూజిం చాలని ఆధ్యాత్మిక పండితులు పేర్కొం టున్నా రు. దీపావళి రోజున ఉదయం 5 గంటలకు లేచి తలస్నానం చేసి పూజ మందిరం ఇంటిని శుభ్రం చేసుకుంటారు. గడపకు కుంకుమ, గుమ్మానికి తోరణాలు, పూజ మందిరంలో అందమైన ముగ్గులతో తీర్చిదిద్దు కోవాలి. తెలుపు బట్టలు ధరించాలి, పూజ గదిలో పటాలకు గంధం, కుంకుమ, పూలతో అలంకరించుకోవాలి. ఎర్రటి అక్షింతాలు, ఎర్ర పమన తెలుగు వారికి ఆశ్వయుజ మాసంలో నరక చతుర్దశి, దీపావళి(అమావాస్య) బలి పాడ్యమి.. నరకాస ురుని సంహరించిన మరుసటి రోజు అతడి పీడ వదిలిన ఆనందంలో ప్రజలు దీపావళి చేసుకుం టారని పురణాలు చెబుతు న్నాయి. అలాగే లంకలోని రావణుడిని వధించిన తర్వాత్రశ్రీరాముడు సతిసమేతంగా అయోధ్యకు మధ్య దీపావళిని జరుపుకున్నారని రామాయణం తెలుపుతుంది. పద్మాలు, తెలుపు కలువలు, గులాబి పూలతో పూజించాలి. జామకాయలు, రవ్వలడ్డులు, అరిసెలు, కేసరి వంటి పిండిపదార్థాలను నైవేద్యం ఎట్టి శ్రీలక్ష్మి అష్టస్తోత్రం పటించాలి. దీపావళి పర్వదినాన దేవాలయాల్లో శ్రీలక్ష్మి అష్టస్తోత్ర నామ ఎ జ చేయడం వలన గృహంలో సిరిసంపదలు వెల్లువిరిస్తాయని పండితులు చెబుతున్నారు. దీపావళి అంటే ఆనందాలు పంచాల్సి న, వెలుగులు పెంచాల్సి న పండుగగా ప్రజలు జరుపుకుంటారు.



## గందరగోళంగా డబుల్ బెడ్రూం ఇళ్ళ లబ్దిదారుల ఎంపిక

(మొదటి పేజీ తరువాయి..)

ప్రభుత్వం 40 డబుల్ బెడ్రూం ఇళ్ళు మంజూరు చేయగా, అట్టి డబుల్ బెడ్రూం ఇళ్ళ నిర్మాణం చేపట్టదలచిన ప్రభుత్వ స్థలంలో ఇళ్ళ స్థలాలు కూడా లేని 15 మంది నిరుపేదలు అప్పటికే ప్రభుత్వ స్థలంలో గుడిసెలు వేసుకుని నివాసం సాగిస్తున్నారు. 40 డబుల్ బెడ్రూం ఇళ్ళు మంజూరు కాగా, అప్పటి అధికార పార్టీ నాయకులు అప్పటి పెనుబల్లి ఎంపిప లక్కినేని అలేఖ్య వినీల్ నిరుపేదలైన గుడిసెల్లో ఉన్న వారికి నచ్చజెప్పి, డబుల్ బెడ్రూం ఇళ్ళు కట్టదలుచుకున్న స్థలంలో ఉన్నా 15 మంది గుడిసెలను తొలగించి, డబుల్ బెడ్రూం ఇళ్ళు ఇస్తామని చెప్పడంతో వారు సైతం గుడిసెలను తొలగించేందుకు అంగీకరించారు. డబుల్ బెడ్రూం ఇళ్ళు నిర్మాణంలో కొంత జాప్యం జరగడం, ఇంతలోనే సాధారణ ఎన్నికలు రావడం, ఎన్నికల్లో అధికారుల చేతులు మారడంతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో డబుల్ బెడ్రూం ఇళ్ళ లబ్దిదారుల ఎంపిక కాస్తా రసాభసాగా మారుతూ గందరగోళానికి దారి తీస్తూ వచ్చింది. గత రెండు రోజుల క్రితం అప్పటి అధికార పార్టీ, ప్రస్తుత ప్రతిపక్ష పార్టీ నాయకులు డబుల్ బెడ్రూం ఇళ్ళ నిర్మాణం కోసం గుడిసెలు తొలగించిన 15 మందికి డబుల్ బెడ్రూం ఇళ్ళు కేటాయించాలంటూ కలెక్టర్‌ను కలిసి ఫిర్యాదు చేయడం, కలెక్టర్ సూత్రప్రాయంగా అంగీకరించడం, కింది స్థాయి అధికారులు సైతం అదేశాలిచ్చారు. ఇదే విషయమై ప్రతిపక్ష పార్టీ వారు గుడిసెలు తొలగించిన నిరుపేదల వారి తరఫున హైకోర్టుకు వెళ్ళడంతో హైకోర్టు నుండి తహశీల్దార్‌కు 15 మందికి ఇళ్ళు కేటాయించాలంటూ ఆదేశాలిచ్చింది. కానీ అట్టి ఇళ్ళను కేటాయించేందుకు తహశీల్దార్ గ్రామంలో రమకా వేయించి, గ్రామ సభ నిర్వహించి, గ్రామసభ ద్వారా ఎంపిక చేయాల్సి ఉండగా, అవేమి నిర్వహించకుండానే గ్రామ సభనిర్వహించినట్లు లబ్దిదారుల ఎంపిక పూర్తైనట్లు, 15 మంది నిరుపేదల్లో కేవలం ఐదుగురికి మాత్రమే అర్హత ఉన్నట్లు మిగిలిన వారు అర్హులు కాదంటూ జిల్లా కలెక్టర్‌కు నివేదికలు పంపడంతో ఈ గొడవ కాస్తా అనేక గొడవలకు కారణమైంది. అనేక మందిని లబ్దిదారులుగా ఎంపిక చేసేందుకే ఇటీవలే ఓటర్ లీస్టులో ఓటర్లుగా చేర్చడంతో పాటు కొత్త రేషన్ కార్డులు కూడా మంజూరు చేయించి స్థాని కులుగా వారికి కూడా ఇళ్ళు కేటాయించడం పట్ల అధికారుల తీరు పట్ల పేదలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. శనివారం పొద్దు పొద్దున్నే పోలీస్ బలగాలతో తహశీల్దార్ శ్రీనివాస్ యాదవ్, సత్తుపల్లి రూరల్ సీఐ ముత్తులింగం, వి.ఎం. బంజర్ ఎస్సై ఎన్. వెంకటేష్‌ల ఆధ్వర్యంలో పోలీస్ యంత్రాంగం, తహశీల్దార్ తమ రెవెన్యూ యంత్రాంగంతో డబుల్ బెడ్రూం ఇళ్ళకు చేరుకుని అందులో నివాసం ఉంటున్న ఇళ్ళు దక్కని 10 మంది లబ్దిదారులను బయటకు పంపించి, ఎంతో మంది అనర్హులను అర్హులుగా 40 డబుల్ బెడ్రూం ఇళ్ళలోకి అధికారులే దగ్గరుండి పంపించారు. దీంతో ఇళ్ళ నిర్మాణం కోసం స్థలాలిచ్చిన నిరుపేదలు ఇళ్ళు రాక రోడ్డున పడడమే కాకుండా పోలీస్ యంత్రాంగం దాష్టికాలకు బలయ్యారు. డబుల్ బెడ్రూం ఇళ్ళు ఖాళీ చేయించే క్రమంలో పోలీస్‌లకు నిరుపేదలకు మధ్య తోపులాటలు, వాగ్వివాదాలు జరిగాయి. 40 మందిని డబుల్ బెడ్రూం ఇళ్ళలోకి పంపిన అనంతరం 15 మందిని కల్లూరు పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఉదాహరణకు గ్రామానికి చెందిన వణుకూరి భద్రారెడ్డి ఇద్దరు కొడుకులు. భద్రారెడ్డికి గతంలోనే 4 గదుల బిల్డింగ్ ఉంది. తన ఇద్దరు కొడుకుల్లో వణుకూరి ధనలక్ష్మి, భర్త : ఏసు కృష్ణారెడ్డికి నూతనంగా మంజూరైన ఇందిరమ్మ ఇళ్ళలో ఇల్లు మంజూరయి ఇల్లు నిర్మాణంలో ఉండగా, మరో కొడుకైన వణుకూరి వెంకటేశ్వరరెడ్డి, భార్య : రమ్యకు డబుల్ బెడ్రూం ఇళ్ళు కేటాయించారు. అదే విధంగా మోదుగు దీవెనకు గతంలో ఇందిరమ్మ ఇల్లు ఇవ్వగా మూడెకరాల వ్యవసాయ భూమి సైతం ఉండగా డబుల్ బెడ్రూం ఇల్లు కేటాయించారు. ఒంటరి మహిళలకు డబుల్ బెడ్రూం ఇళ్ళు కేటాయించొద్దని నిబంధన ఉన్నప్పటికీ ఇనపనూరి నీలమ్మకు గతంలో ఇందిరమ్మ ఇల్లు అసంపూర్తిగా నిర్మించి, బిల్లు పొందడం జరిగింది. అదే కాకుండా ప్రస్తుతం ఇళ్ళ స్థలం ఉన్నప్పటికీ డబుల్ బెడ్రూం ఇల్లు కేటాయించారు. అదే విధంగా రాజ లింగమ్మ అనే మహిళకు గ్రామంలో ఒక ఇల్లు, మరో రేకుల షెడ్డు ఉండి ఒంటరి మహిళ అయినప్పటికి డబుల్ బెడ్రూం ఇల్లు కేటాయించారంటూ ఇల్లు రాని నిరుపేదలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామానికి చెందిన సాగబోయిన అరుణకుమారి, భర్త : బాల వర్ధిరాజుకు నాలుగెకరాల వ్యవసాయ భూమి సైతం ఉండి నాలుగు గదుల బిల్డింగ్ ఉన్నప్పటికీ డబుల్ బెడ్రూం ఇల్లు కేటాయింపులో మళ్ళీ ఇల్లు కేటాయించడం పట్ల ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. అదే విధంగా సగ్గుర్తి పావని, భర్త : శివాజీకు సైతం 4 గదుల బిల్డింగ్, 2 ప్రభుత్వ ఖాళీ ఇళ్ళు స్థలాలు సైతం వారి స్వాధీనంలో ఉండగా, డబుల్ బెడ్రూం ఇల్లు కేటాయించడం పట్ల గ్రామస్థులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. నిష్పక్షపాతంగా నిరుపేదలను ఎంపిక చేసి ఇళ్ళ నిర్మాణం కోసం స్థలాలిచ్చిన 15 మంది నిరుపేదలకు ఇళ్ళు కేటాయించేలా చేయాల్సిన అధికార యంత్రాంగం అధికార పార్టీ నాయకుల కనుసన్నల్లో లబ్దిదారులను ఎంపిక చేస్తూ అర్హులైన తమకు అన్యాయం చేస్తున్నారంటూ, ఇకనైనా అసలైనా నిరుపేదలకు, అర్హులైన వారికి ఇల్లు కేటాయించి తమను ఆదుకోవాలంటూ ప్రభుత్వాధికారులను వేడుకుంటున్నారు.

## పార్టీ ద్రోహులను శిక్షించండి

(మొదటి పేజీ తరువాయి..)

లోపాలపై స్వీయాత్మక విశ్లేషణతో కూడిన నిర్ధారణలు చేస్తూ ఒక పత్రాన్ని ప్రవేశపెట్టాడు. దాన్ని కేంద్రకమిటీ తిరస్కరించింది. ఆ తర్వాత ఎప్పటికపుడు జరుగుతూ వచ్చిన కేంద్రకమిటీ (సీసీ), పొలిట్ బ్యూరో (పీబీ) సమావేశాల్లో ఆయనలోని తప్పుడు రాజకీయ భావాలను విమర్శించి, సరిదిద్దడానికి సెంట్రల్ కమిటీ కృషి చేసింది అయినా 2011లో జరిగిన దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ ప్లీనం మల్లోజుల వ్యక్తివాదాన్ని అహంభావాన్ని, తీవ్రమైన పెత్తందారీతనాన్ని (బ్యూరాక్రసీని) తీవ్రంగా విమర్శించి, వాటిని సరిదిద్దుకోవాలని కోరింది. ఆ తర్వాత జరుగుతూ వచ్చిన డీకే ఎస్.జెడ్.సీ. సమావేశాల్లో ఎస్. జెడ్.సీ. సభ్యులు ఆయన్ను విమర్శించారు. 2025 మే నెలలో జరిగిన కగార్ దాడిలో మా పార్టీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ నంబాల కేశవరావు ( బసవరాజు ) చనిపోయిన తర్వాత సోనులో దీర్ఘకాలంగా పేరుకుపోయిన సైద్ధాంతిక, రాజకీయ, నిర్మాణ బలహీనతలు గుణాత్మక మార్పును సంతరించుకుని శత్రువు ముందు మోకరిల్లేలా చేసాయి.2024 జనవరి నుండి మొదలయిన విప్లవ ప్రతిఘాతక కగార్ యుద్ధంతో విప్లవకారులందరు, విప్లవ ప్రజలందరు ప్రతిరోజూ శత్రు దాడులను ఎదుర్కొంటూ పనిచేసే పరిస్థితి ఏర్పడింది. పార్టీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ బసవరాజు అమరత్వం తర్వాత విప్లవోద్యమానికి నాయకత్వాన్ని అందించడమంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొనసాగిస్తున్న కగార్ యుద్ధాన్ని, ప్రాణాంతక చుట్టుముట్టిమట్టుబెట్టే దాడులను ప్రతిఘటిస్తూ ప్రతిరోజూ ప్రాణ త్యాగానికి సిద్ధపడి నిబ్బరంగా నిలబడే స్థితిగా మారింది. సోనులో పెరుగుతూ వచ్చిన స్వార్థం ఆ త్యాగానికి సిద్ధపడని స్థితికి ప్రాణభీతికి దారితీసింది. ఈ విషయాన్ని నిజాయితీతో అంగీకరించడానికి ఆయన సిద్ధపడలేదు. కానీ ఆయన తనలో దీర్ఘకాలంగా ఉన్న అహంభావాన్ని సరిదిద్దుకొని ఫలితంగా తన బలహీనతలకు, ప్రాణభీతికి ముసుగు కప్పి పార్టీ అనుసరిస్తున్న తప్పుడు రాజకీయ సైనిక పంథా (వ్యూహం) ఫలితంగా భారత విప్లవోద్యమం ఓటమి పాలయ్యే స్థితికి దారి తీసిందని, ఈ స్థితిలో ఆయుధాల్ని శత్రువుకు అప్పగించి, తాత్కాలిక సాయుధ పోరాట విరమణ చేయడం మినహా మరో మార్గం లేదనే మితవాద అవకాశవాద, రివిజనిస్టు వైఖరితో కూడిన లొంగుబాటు పత్రికా ప్రకటనను విడుదల చేసాడు.నిజాయితీ కలిగిన విప్లవకారులు ఎవరయినా, విప్లవతత్వం ఉన్న వారెవరయినా విప్లవోద్యమం తాత్కాలిక వెనకంజకు దారితీసిన కారణాలను మార్క్సిస్టులెనినిస్టుమావోయిస్టు విశ్లేషణ పద్ధతిని అనుసరించి విశ్లేషిస్తారు. అందుకోసం గత చరిత్రను, వర్తమాన స్థితిని, భవిష్యత్ అవకాశాలను విశ్లేషిస్తారు. వస్తుగత స్థితిని, స్వీయాత్మక స్థితిని, శత్రు బలాబలాలను, ఉద్యమ బలాబలాలను వాస్తవికంగా విశ్లేషిస్తారు. అందులో భాగంగా అంతర్జాతీయ, దేశీయ పరిస్థితులను విశ్లేషిస్తారు. కానీ ఆయన ఈ మధ్య రాసిన వ్యాసాల్లో, ప్రజలకు విజ్ఞప్తి, కాడర్లకు విజ్ఞప్తి పత్రాల్లో, సెప్టెంబర్ 15 నాడు విడుదల చేసిన పత్రికా ప్రకటనలో దీనికి భిన్నమైన బూర్జువా స్వీయాత్మక విశ్లేషణ పద్ధతి ఉంది. పార్టీ అనుసరిస్తున్న మౌలిక పంథా రాజకీయ సైనిక పంథా లేదా రాజకీయ సైనిక వ్యూహాలు తప్పు అని నిర్ధారించడానికి ప్రధానంగా మూడు కారణాలను చెప్పాడు. అలా అనేక మార్లు మితవాదం చేసాడని అన్నారు.నిజంగా సోనుకు తను రాసిన వాటిపై విశ్వాసం ఉంటే పార్టీలో ఉంటూ కేంద్రకమిటీ పొలిట్ బ్యూరో చర్చించడానికి సిద్ధపడాలి.ప్రాణ త్యాగానికి సిద్ధపడి విప్లవానికి నాయకత్వం వహిస్తూ తన అభిప్రాయాలను వాదనలను పార్టీతో చర్చించి కృషిచేసి ఉంటే బాగుండేదని అలా కాకుండా లొంగిపోయాడని అన్నారు.అలా కాకుండా వివిధ స్థాయి కేడర్లకు తప్పుడు సంకేతాలు ఇస్తూ పార్టీ సభ్యులలో విభేదాలు సృష్టించి విచ్ఛిన్నం చేసే చర్యలకు పూనుకున్నాడని లేఖలో తెలిపారు.అనుచరులతో లొంగిపోయిన తను ఆయుధాలు అప్పగించ కుండా తప్పుచేసాడని విమర్శించారు.పార్టీకి ద్రోహం చేసిన వీరిని పార్టీ బరిష్కరించిందని అన్నారు.గత ఏడాది పథకం ప్రకారమే మల్లోజుల సహచరిని మహారాష్ట్ర ముఖ్యమంత్రి సమక్షంలో లొంగిపోయేలా చేసి అప్పటి నుండి ఆయనతో టచ్ లో ఉన్నాడని ఆరోపించారు.కోవర్టుగా మారి పార్టీ సిద్ధాంతాలను పక్కన పెట్టి నూతన ఒరవడికి నాంది పలికాడని పేర్కొన్నారు.

అలాంటి విప్లవ ద్రోహి అన్నారు.మల్లోజులతో లొంగిపోయిన వారందరి వలన పార్టీ నష్టమే అయినా ఆ వెనుక వెళ్లి తప్పుచేసామనే భావన ఉందన్నారు.చత్తీస్‌గఢ్ లో లొంగిపోయిన రూపేష్ రనిత భాస్కర్ ( రాజ్ మన్ ) లు కూడా పార్టీకి తీరనిద్రోహం చేసారని వారికి పార్టీ క్షమించదని అన్నారు.పార్టీ ని విచ్ఛిన్నం చేసే కుట్రదారుల వల్ల పార్టీకి నష్టంలేదని ఇలాంటి ఉద్యమ ద్రోహులు ఎంత మంది పోయినా పార్టీకి తాత్కాలిక నష్టమే తప్ప మావోయిస్టు పార్టీకి ఎన్నటికీ నష్టం ఉండదని అన్నారు.ఇలాంటి ఒడిదొడుకులను ఎన్నోసార్లు చవి చూసామని ఎంత అనిచి వేసిన ద్రోహం చేసినా పార్టీ మరింత పుంజుకుంటుందని అన్నారు.విప్లవోద్యమాన్ని పురోగమనం కోసం మరింత ఆత్మ విశ్వాసంతో దైర్య సహసాలతో ముందుకు సాగుతామని అంతిమ విజయం ప్రజలదేనని అభయ్ పేరిట పత్రికలకు పంపిన లేఖలో పేర్కొన్నారు.

## విద్యపై రాజీ లేదు...

(మొదటి పేజీ తరువాయి..)

ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ను ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆదివారం పరిశీలించారు నిర్మాణంలో ఎక్కడ రాజీ పడ వద్దని అధికారులకు ఉపముఖ్యమంత్రి సూచించారు. యంగ్ ఇండియా స్కూల్ ను అనుసంధానం చేస్తూ నిర్మించే రహదారులపై అధికారులతో చర్చించిన ఉపముఖ్యమంత్రి. యంగ్ ఇండియా స్కూల్ కోసం సూచించిన ప్లాన్ ప్రకారం నిర్మాణాలు జరగాలని అన్ని వసతులతో కూడిన సౌకర్యాలను ఏర్పాటు చేయాలన్నారు. నిర్మాణం కోసం ఉపయో గించే మెటీరియల్ విషయంలో కూడా ఎక్కడ రాజీ పడొద్దని చెప్పారు. నిర్మాణ పనుల్లో మరింత వేగాన్ని పెంచాలని అందుకు అవస రమైన కూలీలను వెంటనే ఏర్పాటు చేసుకోవాలని గుత్తేదారులకు సూచిం చారు. యంగ్ ఇండియా స్కూల్ నిర్మాణ దశలో ఉన్న పునాదులను దగ్గరుండి పరిశీలన చేశారు. ఈ సందర్భంగా యంగ్ ఇండియా స్కూల్ కన్ స్ట్రక్షన్ ప్లాన్ ని పరిశీలన చేశారు. నిర్మాణ దశలో ఉన్న పాఠశాల ప్రాంగణాన్ని కలిగి తిరుగుతూ అధికారులతో కలిసి పరిశీలన చేశారు. విద్య అనేది భవిష్యత్తు తరాలకు మనం అందించే ఒక అతిపెద్ద ఆస్తి అని చెప్పారు. తెలంగాణ బిడ్డలకు అంతర్జాతీయ స్థాయిలో నాణ్యమైన విద్యను అందించాలని సంకల్పంతో ప్రజా ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ పాఠశాలలకు శ్రీకారం చుట్టింది. విద్య విషయంలో ప్రజా ప్రభుత్వం ఎక్కడ రాజీ పడబోదని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

## అర్ధరాత్రి ఏసీబీ దాడులు...

(మొదటి పేజీ తరువాయి..)

పాల్వంచ జాతీయ రహదారిలోని నాగారం లో ఉన్న అంతర్రాష్ట్ర రవాణా శాఖ చెక్‌పోస్టుపై అవినీతి ఆరోపణల నేపథ్యంలో ఏసీబీ దాడులు నిర్వహించింది. ఖమ్మం జిల్లా ఏసీబీ డిఎస్పీ రమేష్ ఆదేశాల మేరకు వరంగల్ ఏసీబీ డీఎస్పీ సాంబయ్య బృందం ఆధ్వర్యంలో శనివారం అర్ధరాత్రి దాడి చేశారు. గత కొద్ది రోజులుగా ఈ చెక్‌పోస్టులో అవినీతి జరుగుతోందని, రవాణా శాఖ అధికారులు రహదారిపై వెళ్లే వాహనదారులపై ఆర్టీఏ చట్టం ప్రకారం సరైన ఫైన్లు వేయకుండా లేదా వైలెట్ చేసిన వారికి ఫైన్లు వేయకుండానే ఎక్కువ మొత్తంలో డబ్బులు వసూలు చేసి ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారనే ఆరోపణలు ఏసీబీ దృష్టికి వచ్చాయి. ముఖ్యంగా, ప్రభుత్వం చెక్‌పోస్టులను ఎత్తివేసినప్పటికీ, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అదే స్థానంలో అనధికారికంగా చెక్‌పోస్టులను నిర్వహిస్తూ వసూళ్లకు పాల్పడుతున్నారనే ఫిర్యాదులు కూడా ఉన్నాయి. పై అధికారుల సూచన మేరకు రంగంలోకి దిగిన వరంగల్ ఏసీబీ డీఎస్పీ సాంబయ్య, తమ ఇన్‌స్పెక్టర్ నల్ల రాజు, లావుడియా రాజులు బృందంతో కలిసి రాత్రి 12:30 గంటల నుంచి ఆదివారం ఉదయం 6.30 గంటల వరకు తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో సిబ్బంది వద్ద ఓవల్ ఓవర్ లోడ్ వాహనాల నుంచి ఫైన్ వేసినట్లుగా రసీదులు, పర్మిట్లు ఇచ్చినట్లుగా, టాక్సీ కలక్షన్ చేసినట్లు గాని ఎలాంటి ఓచర్లు లేని నగదు రూ. 25,100 అన్‌అకౌంటెడ్ (లెక్కల్లో చూపని) నగదును గుర్తించి, స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన నగదు పై చెక్ పోస్ట్ లో ఉన్న మోటార్ వెహికల్ ఇనిస్పెక్టర్ మనోహర్ ను వివరణ కోరిన ఆయన సరైన సమాధానం ఇవ్వలేదు. దీంతో దాడి చేసిన డిఎస్పి సాంబయ్య తనిఖీల వివరాలపై సమగ్ర నివేదికను తయారుచేసి ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుందని డీఎస్పీ సాంబయ్య తెలిపారు. ప్రజలకు ఏవైనా ప్రభుత్వ ఉద్యోగులు తమ పనులు చేయడానికి డబ్బులు డిమాండ్ చేస్తే, వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1064కి కాల్ చేసి ఫిర్యాదు చేయాలని డీఎస్పీ సాంబయ్య విజ్ఞప్తి చేశారు.

# నిధులు లేమితో గ్రామపంచాయతీలు కుదేలు

**సొంత నిధులతో పనులు చేయిస్తున్న పంచాయతీ కార్యదర్శులు**
**.బిల్లుల రాక ఆర్థికంగా సతమతం.**
**.అప్పుల బాధతో అయోమయం**
**..తలకు మించిన ఆర్థిక భారం.**
**.నాలుగు నెలలుగా జీతాలు లేని గ్రామపంచాయతీ సిబ్బంది.**

*ఏన్కూరు,అక్టోబరు19, ప్రభాత వార్త*

:మండలంలో 25 గ్రామపంచాయతీలు ఉన్నాయి. చిన్న గ్రామ పంచాయతీ మొదలు కొని పెద్ద గ్రామపంచాయతీల వరకు నిధులు కొరత వేధిస్తుంది. నిధులు లేమితో అన్ని గ్రామపంచాయతీలు కుదేల్ అవుతున్నాయి. గత రెండు సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వం నుండి రావలసిన నిధులు 20 నెలలు గా కేంద్ర ప్రభుత్వం విడుదల చేయాల్సిన గ్రాంట్లు..గ్రామ పంచాయతీలకు చేరకపోవడంతో నేడు పంచాయతీల పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. గత ప్రభుత్వం అభివృద్ధి పనులు పేరుతో మాజీ సర్పంచులను ఒత్తిడిలకు గురిచేసి పూర్తి చేసిన పనులకు లక్షల్లో బిల్లులు చెల్లించకపోవడంతో మాజీ సర్పంచుల పరిస్థితి దుర్భరంగా మారింది.సర్పంచుల పదవి కాలం ముగిసి 20 నెలలు కాలం గడుస్తున్న బిల్లులు ఎప్పుడు వస్తాయో ఎదురు చూస్తూ కాలం గడుపుతున్నారు. గ్రామపంచాయతీలలో అంతా తామై పంచాయతీ కార్యదర్శులు రేయ్.. పగలు కష్టపడుతూ గ్రామపంచాయతీల బాగోగులు చూసుకుంటు న్నారు.విధి నిర్వహణలో పై స్థాయి అధికారులు రోజు రోజుకు బాధ్యత పెంచుతూ విధులు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసినప్పుడు తూ..చా తప్పకుండా తమ బాధ్యతలు నిర్వహించడంతోపాటు..సర్పంచ్ నిర్వర్తించాల్సిన బాధ్యతలను కూడా సక్రమంగా నిర్వహిస్తున్నారు. గ్రామపంచాయతీలలో నిధుల



కొరతనే కార్యదర్శులకు పెద్ద సవాలుగా మారింది. ప్రభుత్వం నుంచి డబ్బులు రాకపోవడంతో పారి శుద్ధ్య పనులకు..డబ్బులు లేక కార్యదర్శులకు ఇబ్బందులు తప్పడం లేదు. ఇంటి పన్నులు ద్వారా వసూలు చేసినటువంటి డబ్బులను బ్యాంకు ఎకౌంట్లో జమ చేసి వాటిని తిరిగి గ్రామపంచాయతీ అభివృద్ధి పనులకు వినియోగించడానికి చెక్కులు కొడుతు న్నప్పటికీ వాటిని వినియోగించుకునే అవకాశం కూడా కార్యదర్శులకు ఉండటం లేదు.

### సొంత నిధులతో పనులు చేస్తున్న కార్యదర్శులు :

నిధులు కొరత ఉండటంతో గ్రామ పారిశుధ్య పనులు నిర్వ హణకు నిధులను కార్యదర్శులు అప్పులు చేసైన తమ సొంత జేబుల నుండి కేటాయించాల్సి వస్తుంది. కార్యదర్శులు అప్పు లు చేయక తప్పని పరిస్థితి ఉంది. గ్రామపంచాయతీలలో లక్షల రూపాయలు పెండింగ్ బిల్లులు మంజూరులో జాప్యం అవడం వల్ల పల్లెలు అభివృద్ధిపై తీవ్ర ప్రభావం చూపుతుంది. పంచాయతీ కార్యదర్శి పై పని ఒత్తిడి.. మరోవైపు అప్పుల భారం..గ్రామ పంచాయతీలలో ఇటీవల కాలంలో కార్యదర్శులు ప్రభుత్వానికి సంబంధించిన అన్ని సర్వేలలో భాగస్వామి చేయడం.. కార్యదర్శులు అన్ని సర్వేలలో నిర్వహించడం.. మరోవైపు కార్యదర్శుల విధులు భాధ్యతలతో తీవ్ర ఒత్తిడికి గురవుతు న్నారు. కార్యదర్శుల పరిస్థితి ముందు చూస్తే నుయ్యి..వెనుక చూస్తే గొయ్యి అన్న చందం గా మారింది.ఉద్యోగాని కాపాడుకోవాలంటే గ్రామపంచా యతీ బాధ్యతలను నిర్వహిం చాల్సిన పరిస్థితి గ్రామాలలోని కార్యదర్శులది.

**చిన్న పంచాయతీల పరిస్థితి మరి దారుణం..**

మండలంలో చిన్న గ్రామపంచాయతీలు. .తండాల పరిస్థితి మరి దారుణంగా ఉంది. పంచాయతీలలో పనులు చేయకపోతే గ్రామస్తులు..మాజీ ప్రజా ప్రతినిధులు..పంచాయతీ కార్యదర్శులను నిలదీస్తుంటే ఏమి సమాధానం చెప్పాలో అర్థం కాక..కా ర్యదర్శుల పరిస్థితి అయోమయంగా మారుతుంది. ట్రాక్టర్ కు అప్పు చేసైనా సొంతంగా డబ్బులు పెట్టి డిజిల్ పోయించాల్సిన పరిస్థితి ఏర్పడింది. పంచాయతీ కార్యదర్శులు బ్యాంకు నుండి తీసుకున్న ఈఎంఐలు కట్టలేక అప్పుల భా రం పెరుగుతుందని వాపోతున్నారు.

### సిబ్బంది జీతాలకు ఇబ్బందులు..

పంచాయతీలో విధులు కొరత ఏర్పడడంతో సిబ్బందికి జీ తాలు ఇవ్వలేని పరిస్థితి నెలకొంది. చి న్న గ్రామపంచాయతీలో 100 శాతం బిల్లులు వసూలు చేసిన కూడా ఆ డబ్బులు పనులకు.. కొంతమేరకు సిబ్బంది జీతాలకు సరిపోతున్నాయి. దీనికి తోడు అక్కడ క్కడ సిబ్బంది కొరత ఉంది. పంచాయతీలలో సిబ్బందికీ జీతాలు సమయానికి అం దక ఆర్థికంగా ఇబ్బందులు గురవుతున్నారు. ఎక్కడ సమస్య రాకుండా కార్య ద ర్శులు నిరంతరం మల్టీ పర్పస్ వర్కర్లతో సహకరిస్తూ గ్రామపం చాయతీలలో పా రిశుద్ధ్య పనులు నిరంతరం జరిగేలా కృషి చేస్తున్నారు.

**పంచాయతీలో నిధుల విడుదల ఎప్పుడు..?**

ప్రత్యేక అధికారుల పాలన ఏర్పడినప్పటి నుండి నిధులు విడుదల లేకపోవడంతో సొంత నిధులతో గ్రామాలలో చేస్తున్న కార్య దర్శుల కష్టాలు తీరేది ఎప్పుడు ? ఏది ఏమైనా ప్రభుత్వం అధికారులు స్పందించి గ్రా మపంచాయతీలలో లక్షల రూపాయల పెండింగ్ బిల్లుల మంజూరులో జాప్యం చే యకుండా త్వరగా నిధులు విడుదల చేసి..అభివృద్ధిపై ఎటువంటి ప్రభావము పడకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

## నేరాలు-దారుణాలు

### త్వరలో ఆన్‌లైన్ ఆర్టీఐ విధానం సిసిఆర్ మెంబర్ షరీఫ్

*ఖమ్మం,అక్టోబర్ 19 ప్రభాత వార్త:*



తెలంగాణ మాదిగ హక్కుల దండోరా సమాచార హక్కు చట్ట పరిరక్షకుల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషనర్ పి.వి. శ్రీనివాస్ ను సిసిఆర్ మెంబర్ షరీఫ్ కలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆర్టిఐ లో మార్పులు చేయాలని ప్రజలకు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకునే విధానాన్ని తీసుకురావాలని,దీంతో మండల, జిల్లా స్థాయి లోని దరఖాస్తుల సమాచారం కమీషనర్ మానిటరింగ్ సులభతరం అవుతుందని ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. అలాగే అనేక మండల, గ్రామ స్థాయిలో ఆర్టీఐ, సిటిజన్ బోర్డులను పెట్టడం లేదని ఆయన తెలియజేశారు.ఈ విషయం పై స్పందించిన కమీషనర్ చర్చలు జరుగుతున్నాయని అందుబాటులోకి ఆన్ లైన్ విధానము తెస్తామని,అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సిటిజన్, ఆర్టీఐ బోర్డులను పెట్టే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు.

### ఎస్సై శ్రీకాంత్ ను కలిసిగౌడ సంఘం నాయకులు

*కామేపల్లి, అక్టోబర్ 19 ప్రభాతవార్త:*



కామేపల్లి నూతన ఎస్సై పినిశెట్టి శ్రీకాంత్ ను తాళ్ల గూడెం గ్రామానికి చెందిన గౌడ సంఘం ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి ముత్యం రామకృష్ణ,కామేపల్లి కి చెందిన మండల నాయకులు మట్ట ఉప్పలయ్య ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.శాలువా కప్పి సత్కరించారు.ఎస్సైను సత్కరించిన ఈ కార్యక్రమంలో పలువురు గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

### తల్లాడలో ఘనంగా గ్యార్‌మీ పండుగ వేడుకలు



*తల్లాడ, అక్టోబర్ 19, ప్రభాతవార్త*

తల్లాడలో పీర్ల దర్గా వద్ద ముస్లిం సోదరుల పండుగ గ్యార్‌మీ ను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా జెండాలు చేతబట్టి తల్లాడ పుర వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. అనంతరం సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు షేక్ మస్తాన్, బడేమియా, చాంద్‌పాషా, నాగుల్‌మీరా, నాగులు, మెహరాజ్, అక్బర్, రఫీ, షరీఫ్, పాషా, బాబు, మదార్, నజీర్, బాజీ డాక్టర్ సైదా, చాంద్‌పాషా, బుడే, ఆటో జాని, యాకుబ్‌పాషా, లాలా తదితరులు పాల్గొన్నారు.

### ఏఐసిసి పరిశీలకులను కలిసిన కాపా



*తల్లాడ, అక్టోబర్ 19, ప్రభాతవార్త*

ఏఐసిసి పరిశీలకులు మహేంద్రను డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ ను మండల కాంగ్రెస్ అధ్యక్షులు కాపా సుధాకర్ మర్యాద పూర్వకంగా కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఇటీవల తనకు వైరా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా ఎంపిక చేసినందుకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కటికి కిరణ్‌కుమార్, షేక్ జమాల్, గుండ్ల వెంకటేశ్వర్లు, గుజ్జర్లపూడి చింటు, కాపా మహేష్ తదితరులు పాల్గొన్నారు.

### అంగన్వాడీ కేంద్రంలో మంటలు...

*లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 19 ప్రభాతవార్త:*



మండలంలోని బావోజి తండా అంగన్వాడీ కేంద్రంలో ఆదివారం మంటలు చెలరేగాయి. కేంద్రంలో షార్ట్ సర్క్యూట్ తో మంటలు చెలరేగాని గ్రామస్తులు చెప్తున్నారు. ఆదివారం కావడంతో కేంద్రంలో పిల్లలు, సిబ్బంది లేకపోవడంతో ఎలాంటి ప్రమాదం జరగలేదు. ఫర్నిచర్ కాలిపోయి ఉంటుందని స్థానికులు చెపుతున్నారు.

### తాళ్లగూడెం లో ఘనంగా బతుకమ్మ వార్షికోత్సవం





*కామేపల్లి, అక్టోబర్ 19 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం తాళ్ల గూడెం గ్రామంలో బతుకమ్మ 12వ,వార్షికోత్సవ వేడుకలను బి ఆర్ ఎస్ పింజరమడుగు ఎంపీటీసీ ఇంచార్జ శెట్టి శ్రీనివాసరావుఆధ్వర్యంలో ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించారు.స్థానిక బస్టాండ్ సెంటర్‌లో బతుకమ్మ ఉత్సవాలు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి శెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సాంప్రదాయ బద్ధంగా కోలాహాలంగా పండుగ వాతా వరణంలో నిర్వహిస్తున్నారు.వార్షికోత్స వేడుకల సందర్భంగా బతుకమ్మ ఆటలో బతుకమ్మను పేర్చిన ప్రతి మహిళకు ఆకర్ష ణమైన బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన సాంస్కృ తిక కార్యక్రమాలు,నృత్య ప్రదర్శనలు అందరినీ ఎంతగానో అలరించాయి. బతుకమ్మ ఉత్సవాలతో మహిళల్లో ఆనందాన్ని నింపిన ఘనత బి ఆర్ ఎస్ పార్టీ దేనని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో శెట్టి సంతోష్ రావు,పెంజరమడుగు ఎంపీటీసీ బీఆర్ ఎస్ అభ్యర్థి లకావత్ జ్యోతి,లాలూ,



టేకు ల తండా మాజీ సర్పంచ్ రాములు నా యక్,బిఆర్ఎస్ మండల నాయకులు పగడారపు రామ్మూర్తి,గుజ్జర్లపూడి సత్యం,అంగడాల అనంత రాములు, అంగడాల వెంకటేశ్వర్లు,కంపసాటి సురేష్,కోల రమేష్, బొంగాని కృష్ణ,కోల రామకృష్ణ,బొంగని సత్యనారాయణ,ముత్యం రామకృష్ణ, చిప్పలపల్లి శ్రీనివాసరావు,బానోత్ బద్రు, మహిళలు,గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### హేమ్లా కుటుంబాన్ని పరామర్శించిన దయానంద్



*తల్లాడ, అక్టోబర్ 19, ప్రభాతవార్త*

మండల పరిధిలోని వెంకట్రామునితండాలో ఇటీవల మృతిచెందిన బోడా హేమ్లా దశదిన కర్మ సందర్భంగా ఆదివారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్ హేమ్లా చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. అంతకు ముందు ముద్దునూరులో చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాపా సుధాకర్, దీవెల కృష్ణయ్య, సామినేని రామప్పారావు, జక్కంపూడి రమేష్, దీవెల రామకృష్ణ, గుండ్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ ద్రోహులను శిక్షించండి

**- మల్లోజుల ఆశన్నలు పార్టీకి ద్రోహం చేసారు**

**- మావోయిస్టు కేంద్ర అధికార ప్రతినిధి అభయ్**



భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)

కేంద్ర కమిటీ

**చర్ల, అక్టోబర్ 19,(ప్రభాతవార్త):** మల్లోజుల ఆశన్న లు విప్లవ ద్రోహులుగా, పార్టీ విచ్ఛిన్నకులుగా, విప్లవ ప్రతిఘాతకులుగా మారి శత్రువుకు లొంగిపోయారని వారిని పార్టీ అనుచరులకు తగిన శిక్ష విధించాల్సిందిగా మావోయిస్టు కేంద్ర అధికార ప్రతినిధి అభయ్ పిలుపునిచ్చారు. ఈ మేరుకు పత్రికలకు లేఖ విడుదల చేసారు. మల్లోజుల ఆశన్న ముఠాను పార్టీ నుండి బహిష్కరిస్తున్నాం. దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు వివేక్, డీకే ఎస్.జెడ్.సీ. ప్రత్యమ్నాయ సభ్యురాలు దీప ( రనిత ) 10 మంది డివిజనల్ కమిటీ కంపెనీ పార్టీకమిటీ సభ్యులు, పార్టీ సభ్యులు, పీ.ఎల్.జీ.ఏ. సభ్యులు మొత్తం 61 మంది అక్టోబర్ 14 నాడు మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ సమక్షంలో గడ్చిరోలీలో పోలీసులకు లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలిసారు. పార్టీకి విప్లవ ప్రజలకు చెందిన 50 తుపాకుల్ని శత్రువుకు అప్పగించారు. ఈ లొంగుబాటు విప్లవ ద్రోహం, పార్టీ విచ్ఛిన్నకర చర్య అని అభివర్ణించారు. 2011 చివరి నుండి గడ్డు స్థితిని ఎదుర్కొంటూ వచ్చిన దండకారణ్య విప్లవోద్యమం, దేశవ్యాప్త విప్లవోద్యమం 2018 నాటికి తాత్కాలిక వెనకంజకు గురయ్యాయి. అప్పటినుండి మల్లోజులలో రాజకీయ బలహీనతలు బయటపడుతూ వచ్చాయి. 2020 డిసెంబర్ లో జరిగిన కేంద్రకమిటీ సమావేశంలో సోను దండకారణ్య విప్లవ ఆచరణలోని కొన్ని లోపాలపై స్వీయాత్మక విశ్లేషణతో కూడిన నిర్ధారణలు చేస్తూ ఒక పత్రాన్ని ప్రవేశపెట్టాడు. దాన్ని కేంద్రకమిటీ తిరస్కరించింది. ఆ తర్వాత ఎప్పటికపుడు జరుగుతూ వచ్చిన కేంద్రకమిటీ (సీసీ), పొలిట్ బ్యూరో (పీబీ) సమావేశాల్లో ఆయనలోని తప్పుడు రాజకీయ భావాలను విమర్శించి, సరిదిద్దడానికి సెంట్రల్ కమిటీ కృషి చేసింది అయినా 2011లో జరిగిన దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ ప్లీనం మల్లోజుల వ్యక్తివాదాన్ని అహంభావాన్ని, తీవ్రమైన పెత్తందారీతనాన్ని (బ్యూరాక్రసీని) తీవ్రంగా విమర్శించి, వాటిని సరిదిద్దుకోవాలని కోరింది. ఆ తర్వాత జరుగుతూ వచ్చిన డీకే ఎస్.జెడ్.సీ. సమావేశాల్లో ఎస్. జెడ్.సీ. సభ్యులు ఆయన్ను విమర్శించారు. 2025 మే నెలలో జరిగిన కగార్ దాడిలో మా పార్టీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ నంబాల కేశవరావు ( బసవరాజు ) చనిపొయిన తర్వాత సోనులో దీర్ఘకాలంగా పేరుకుపోయిన సైద్ధాంతిక, రాజకీయ, నిర్మాణ బలహీనతలు గుణాత్మక మార్పును సంతరించుకుని శత్రువు ముందు మోకరిల్లేలా చేసాయి. 2024 జనవరి నుండి మొదలయిన విప్లవ ప్రతిఘాతక కగార్ యుద్ధంతో విప్లవకారులందరు, విప్లవ ప్రజలందరు ప్రతిరోజూ శత్రు దాడులను ఎదుర్కొంటూ పనిచేసే పరిస్థితి ఏర్పడింది. పార్టీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ బసవరాజు అమరత్వం తర్వాత విప్లవోద్యమానికి నాయకత్వాన్ని అందించడమంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొనసాగిస్తున్న కగార్ యుద్ధాన్ని, ప్రాణాంతక చుట్టుముట్టిమట్టుబెట్టే దాడులను ప్రతిఘటిస్తూ ప్రతిరోజూ ప్రాణ త్యాగానికి సిద్ధపడి నిబ్బరంగా నిలబడే స్థితిగా మారింది. సోనులో పెరుగుతూ వచ్చిన స్వార్థం ఆ త్యాగానికి సిద్ధపడని స్థితికి ప్రాణభీతికి దారితీసింది. ఈ విషయాన్ని నిజాయితీతో అంగీకరించడానికి ఆయన సిద్ధపడలేదు. కానీ ఆయన తనలో దీర్ఘకాలంగా ఉన్న అహంభావాన్ని సరిదిద్దుకొని ఫలితంగా తన బలహీనతలకు, ప్రాణభీతికి ముసుగు కప్పి పార్టీ అనుసరిస్తున్న తప్పుడు రాజకీయ సైనిక పంథా (వ్యూహం) ఫలితంగా భారత విప్లవోద్యమం ఓటమి పాలయ్యే స్థితికి దారి తీసిందని, ఈ స్థితిలో ఆయుధాల్ని శత్రువుకు అప్పగించి, తాత్కాలిక సాయుధ పోరాట విరమణ చేయడం మినహా మరో మార్గం లేదనే మితవాద అవకాశవాద, రివిజనిస్టు వైఖరితో కూడిన లొంగుబాటు పత్రికా ప్రకటనను విడుదల చేసాడు. నిజాయితీ కలిగిన విప్లవకారులు ఎవరయినా, విప్లవతత్వం ఉన్న వారెవరయినా విప్లవోద్యమం తాత్కాలిక వెనకంజకు దారితీసిన కారణాలను మార్క్సిస్టు లెనినిస్టుమావోయిస్టు విశ్లేషణ పద్ధతిని అనుసరించి విశ్లేషిస్తారు. అందుకోసం గత చరిత్రను, వర్తమాన స్థితిని, భవిష్యత్ అవకాశాలను విశ్లేషిస్తారు. వస్తుగత స్థితిని, స్వీయాత్మక స్థితిని, శత్రు బలాబలాలను, ఉద్యమ బలాబలాలను వాస్తవికంగా విశ్లేషిస్తారు. అందులో భాగంగా అంతర్జాతీయ, దేశీయ పరిస్థితులను విశ్లేషిస్తారు. కానీ ఆయన ఈ మధ్య రాసిన వ్యాసాల్లో, ప్రజలకు విజ్ఞప్తి, కాడర్లకు విజ్ఞప్తి పత్రాల్లో, సెప్టెంబర్ 15 నాడు విడుదల చేసిన పత్రికా ప్రకటనలో దీనికి భిన్నమైన బూర్జువా స్వీయాత్మక విశ్లేషణ పద్ధతి ఉంది. పార్టీ అనుసరిస్తున్న మౌలిక పంథా రాజకీయ సైనిక పంథా లేదా రాజకీయ సైనిక వ్యూహాలు తప్పు అని నిర్ధారించడానికి ప్రధానంగా మూడు కారణాలను చెప్పాడు. అలా అనేక మార్లు మితవాదం చేసాడని అన్నారు. నిజంగా సోనుకు తను రాసిన వాటిపై విశ్వాసం ఉంటే పార్టీలో ఉంటూ కేంద్రకమిటీ పొలిట్ బ్యూరో చర్చించడానికి సిద్ధపడాలి. ప్రాణ త్యాగానికి సిద్ధపడి విప్లవానికి నాయకత్వం వహిస్తూ తన అభిప్రాయాలను వాదనలను పార్టీతో చర్చించి కృషిచేసి ఉంటే బాగుండేదని అలా కాకుండా లొంగిపొయాడని అన్నారు. అలా కాకుండా వివిధ స్థాయి కేడర్లకు తప్పుడు సంకేతాలు ఇస్తూ పార్టీ సభ్యులలో విభేదాలు సృష్టించి విచ్ఛిన్నం చేసే చర్యలకు పూనుకున్నాడని లేఖలో తెలిపారు. అనుచరులతో లొంగిపొయిన తను ఆయుధాలు అప్పగించ కుండా తప్పుచేసాడని విమర్శించారు. పార్టీకి ద్రోహం చేసిన వీరిని పార్టీ బరిష్కరించిందని అన్నారు. గత ఏడాది పథకం ప్రకారమే మల్లోజుల సహచరిని మహారాష్ట్ర ముఖ్యమంత్రి సమక్షంలో లొంగిపొయేలా చేసి అప్పటి నుండి ఆయనతో టచ్ లో ఉన్నాడని ఆరోపించారు. కోవర్టుగా మారి పార్టీ సిద్దాంతాలను పక్కన పెట్టి నూతన ఒరవడికి నాంది పలికాడని పేర్కొన్నారు. అలాంటి విప్లవ ద్రోహి అన్నారు. మల్లోజులతో లొంగిపొయిన వారందరి వలన పార్టీ నష్టమే అయినా ఆ వెనుక వెళ్లి తప్పుచేసామనే భావన ఉందన్నారు. చత్తీస్‌గఢ్ లో లొంగిపొయిన రూపేష్ రనిత భాస్కర్ ( రాజ్ మన్ ) లు కూడా పార్టీకి తీరనిద్రోహం చేసారని వారికి పార్టీ క్షమించదని అన్నారు. పార్టీ ని విచ్ఛిన్నం చేసే కుట్రదారుల వల్ల పార్టీకి నష్టంలేదని ఇలాంటి ఉద్యమ ద్రోహులు ఎంత మంది పొయినా పార్టీకి తాత్కాలిక నష్టమే తప్ప మావోయిస్టు పార్టీకి ఎన్నటికీ నష్టం ఉండదని అన్నారు. ఇలాంటి ఒడిదొడుకులను ఎన్నోసార్లు చవి చూసామని ఎంత అనిచి వేసిన ద్రోహం చేసినా పార్టీ మరింత పుంజుకుంటుందని అన్నారు. విప్లవోద్యమాన్ని పురోగమనం కోసం మరింత ఆత్మ విశ్వాసంతో ధైర్య సహసాలతో ముందుకు సాగుతామని అంతిమ విజయం ప్రజలదేనని అభయ్ పేరిట పత్రికలకు పంపిన లేఖలో పేర్కొన్నారు.




## మెగా వైద్య శిబిరం విజయవంతం....

**- ప్రారంభించిన ఎమ్మెల్యే డా.వెంకట్రావు...**

**భద్రాచలం టౌన్ ప్రభాతవార్త :**



లయన్స్ క్లబ్ వికాస్ తరంగణి భద్రాచలం శాఖ ఆధ్వర్యంలో ఆదివారం చేపట్టినటువంటి మెగా వైద్య శిబిరం విజయవంతమైంది. ముందుగా ఈ శిబిరాన్ని భద్రాచలం శాసనసభ్యులు డా. తెల్లం వెంకట్రావు రావు ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సీజన్ వ్యాధులతో ఇబ్బంది పడుతున్నటువంటి కొత్త కాలనీ అశోక్ నగర్ కాలనీ ప్రజలు ఈ శిబిరాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ పి. రాజశేఖర్ (పిల్లల వైద్య నిపుణులు), డాక్టర్ అక్కినేని లోకేష్ (జనరల్ వైద్య నిపుణులు), డాక్టర్ శ్రీక్రాంతి (మహిళా వైద్య నిపుణులు) డాక్టర్ తేజస్వినీ (జనరల్ వైద్య నిపుణులు) వైద్య శిబిరంలో పాల్గొని వారి సేవలను అందించారు. కొత్త కాలనీ అశోక్ నగర్ కాలనీ ప్రజలు ఈ క్యాంపులో జనరల్ సమస్యల తో ఇతర వ్యాధులతో వారికి ఉన్న సమస్యలను ఈ డాక్టర్ ల దృష్టికి తీసుకొచ్చి ఉచిత మందులు, సలహాలు సూచనలు పొందారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు కమల రాజశేఖర్, కార్యదర్శి సిద్దారెడ్డి, వికాస తరంగణి అధ్యక్షుడు వెంకటాచారి, లయన్స్ క్లబ్ సభ్యులు, వికాస తరంగణి సభ్యులు వారి సేవలను అందించారు. అనంతరం వైద్య సేవలు పొందిన ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.



## 99వ వార్డు కోఆర్డినేటర్‌గా మహమ్మద్ ఖాన్

**బూర్గంపహాడ్, అక్టోబర్ 20, ప్రభాతవార్త:**

హైదరాబాద్ జూబ్లీహిల్స్ లో జరగబోయే ఉప ఎన్నికకు వెంగళరావు నగర్ 99వ డివిజన్ కు జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ కన్వీనర్ మహమూద్ ఖాన్ ను నియమించారు. ఏఐసీసీ మైనారిటీ సెల్ చైర్మన్ ఎంపీ ఇమ్రాన్ ప్రతాప్ గారి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మైనారిటీ శాఖ నేషనల్ కోఆర్డినేటర్ తెలంగాణ ఇన్చార్జ్ షకీల్ నవాజ్ నియమించారు. తనకు ఈ బాధ్యతలు అప్పగించిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి మైనారిటీ భాగం నాయకులకు తెలంగాణ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ జిల్లా అధ్యక్షులు



పొదం వీరయ్యకు కృతజ్ఞతలు తెలియజేశారు. తనపై నమ్మకంతో తనకు అప్పగించిన 99వ వార్డు వెంగళరావు నగర్ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించి మైనారిటీలు అధికంగా ఉన్న ఈ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీకి అత్యధిక ఓట్లు వచ్చే విధంగా స్థానిక నాయకులతో సమన్వయం చేసుకుంటూ పార్టీ అభ్యర్థి గెలుపుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు.

## భద్రాద్రిలో యువకుడుపై పలువురు దాడి..

**- క్షణాల వ్యవదిలో స్పందించి నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు...**

**భద్రాచలం క్రైమ్ ప్రభాతవార్త :** భద్రాచలం పట్టణంలోని పాత మార్కెట్ వద్ద పలువురు యువకులు ఘర్షణ పడిన ఘటన ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. ఈ ఘటనలో కటారి ప్రవీణ్ అనే యువకుడు తీవ్రంగా గాయపడగా...



గమనించిన స్థానికులు భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. కాగా సమాచారం అందుకున్న పోలీసులు క్షణాల వ్యవధిలో ఘటన స్థలానికి చేరుకొని ఘటనకు సంబంధించిన వివరాలను సేకరించి నిందితులను అదుపులోకి తీసుకున్నారు.

## ఇంజక్షన్ వికటించి యువకుడు మృతి..

**- ఆర్.ఎం.పి ఇంటి ముందు మృతదేహంతో బంధువుల ఆందోళన**



**చింతకాని ప్రభాతవార్త అక్టోబర్ 19:**

ఆర్ఎంపీ ఇచ్చిన ఇంజక్షన్ వికటించి యువకుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని కోదుమురు గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది స్థానికులు తెలిపిన వివరాలు మేరకు మండల పరిధిలోని వందనం గ్రామానికి చెందిన పృథ్వీ యశ్వంత్( 17 ) అనే యువకుడు సమీప కొదుమూరు గ్రామానికి చెందిన ఓ ఆర్ఎంపీ దగ్గరకు రాగా సుమారు ఎనిమిది గంటల సమయంలో వెళ్లడం జరిగిందని ఆర్.ఎం.పి ఆ యువకుడకు ఇంజక్షన్ ఇవ్వడం జరిగిందని ఇంజక్షన్ ఇచ్చిన వెంటనే వాంతులు అవుతుంటే హుటా హుటిన ఆ యువకుడుని ఖమ్మం ఆసుపత్రికి తీసుకెళ్తున్న క్రమంలో మార్గం మధ్యలోనే మృతి చెందడం జరిగిందని వారన్నారు మృతదేహాన్ని స్థానిక కోదుమూరు ఆర్ఎంపి సాగర్ ఇంటి ముందు ఉంచి న్యాయం చేయాలని బంధువులు తల్లిదండ్రులు ఆందోళన చేపట్టారు

## గిరిజన ప్రజలకు, అధికారులకు దీపావళి శుభాకాంక్షలు...

**- పండగ నేపథ్యంలో గిరిధర్బార్ రద్దు**

**- ఐటిడిఏ పిఓ బి.రాహుల్...**

**భద్రాచలం ప్రభాతవార్త :**



సోమవారం దీపావళి నరకాచతుర్దశి (పండుగ) సందర్భంగా భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలో జరిగే గిరిజన దర్బార్ రద్దు చేసినట్లు భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. దీపావళి, నరక చతుర్దశి (పండుగ) ఉన్నందున ఐటీడీఏ యూనిట్ అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండని కారణంగా గిరిజన దర్బార్ రద్దు చేయడం జరిగిందని, గిరిజనులు ఇట్టి విషయాన్ని గమనించి అర్జీలు సమర్పించడానికి భద్రాచలం లోని ఐటీడీఏ కార్యాలయంకు రావొద్దని ఆయన తెలిపారు.

# దెబ్బతిన్న ఎర్రవాగు చప్టాను పరిశీలించిన పీఆర్ డీఈ నాగేందర్





**జూలూరుపాడు, ప్రభాతవార్త, అక్టోబర్ 19:**

మండల పరిధిలోని మాచినేనిపేట, వాగోడ్డుతండా గ్రామాల మధ్య ఉన్న ఎర్రవాగుపై ఐదేళ్ల క్రితం నిర్మించిన చప్టా భారీ వర్షాల కారణంగా పూర్తిగా దెబ్బతిన్నది. ఈ క్రమంలోనే శనివారం రాత్రి ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం కోసం అవసరమైన ఇసుకను ట్రాక్టర్ తో వాగొడ్డుతండాకు తీసుకెళ్తుండగా చప్టా ఒక్కసారిగా కుంగిపోయింది. సిమెంట్ కాంక్రీట్ ముక్కలు ముక్కలుగా బీటలు వారింది. ఇసుకలోడుతో ఉన్న ట్రాక్టర్ ట్రక్కు ప్రమాదానికి గురై కాంక్రీట్ పగుళ్లలో ఇరుక్కుపోయింది. రెండు గ్రామాల ప్రజలు సంఘటనా స్థలానికి చేరుకొని ట్రాక్టర్ ను బయటకు తీసేందుకు శ్రమించాల్సి వచ్చింది. చప్టా పూర్తిగా దెబ్బతినడంతో ప్రజల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. విషయం తెలుసుకున్న పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ కొత్తగూడెం డివిజన్ ఇంజనీర్ నాగేందర్ ఆదివారం పూర్తిగా దెబ్బతిన్న చప్టాను పరిశీలించారు. భారీ వర్షానికి వచ్చిన వరదకు కొట్టుకొచ్చి చప్టా వద్ద పెద్ద ఎత్తున ఏర్పడిన పెద్ద పెద్ద చెట్లు, ముళ్ళపొదలను జెసిబీలతో తొలగించారు. రాకపోకలకు అంతరాయం జరగకుండా తాత్కాలిక మరమ్మతుల కోసం సత్వర చర్యలు చేపట్టారు. డీఈ వెంట ఏఈ కార్తీక్, వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, గ్రామ పెద్దలు పలువురు ఉన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## పట్టణ కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా గుడివాడ

**కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 19 ప్రభాతవార్త:**



స్థానిక సన్యాసి బస్తికి చెందిన గుడివాడ సీతారామరాజు( రాము) ను కొత్తగూడెం పట్టణ కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా నియమిస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతరాల రవికుమార్ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ... ఈ నియామకానికి సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుడివాడ రామ్ లక్ష్మణ్ వారసుడిగా రాజకీయాలలోకి వచ్చిన తనకు, దళిత వర్గాలకు తన వంతు సేవ చేయడానికి, ఈ అవకాశాన్ని ఇచ్చినందుకు కాంగ్రెస్ పార్టీకి నాయకత్వానికి ఎప్పుడు విధేయుడిగా, రుణపడి ఉంటానని తెలియజేశారు.

## జామియతే ఉలేమా ఏ హింద్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం

**కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 19 ప్రభాతవార్త:**




పేద ప్రజలకు ఆరోగ్య సేవలు అందించాలనే దృఢ సంకల్పంతో కుల మతాలకు అతీతంగా జామియతే ఉలేమాఏహింద్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పని చేస్తుందని జామియతే ఉలేమా ఏ హింద్ జిల్లా అధ్యక్షుడు మోలానా అబ్దుల్ కరీం స్పష్టం చేశారు. ఆదివారం ఉదయం కొత్తగూడెం పట్టణ ఎంజీ రోడ్ ఉర్దూ ఘర్ శాదిఖాన నందు ఇండోకేర్ హాస్పిటల్ ప్రముఖ వైద్యులచే ఉచిత వైద్య శిబిరంకు విశేష స్పందన లభించింది. వందలాది మందికి వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యులు డాక్టర్ ఫయాజ్ ఎండీ చెస్ట్ ఫిజిషియన్ డాక్టర్ సయ్యద్ జియా హుస్సేన్ చికిత్సకు ముందు లంగ్ ఫంక్షన్ టెస్ట్, ఈసీజీ, 2డి ఎకో పరీక్షలు నిర్వహించి . మందులు కూడా ఉచితంగా పంపిణీ చేశారు. ఈ శిబిరంలో దీర్ఘ కాలిక దగ్గు, అస్తమా, క్షయ (టిబి), గురక, న్యుమోనియా, ఫ్లూరర్, ఎఫ్యూషన్,సైనసైటిస్, ఛాతీ నొప్పి, షుగర్, నిద్ర సమస్య, మరియు గుండె సంబంధిత అన్ని సమస్యలపై పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో జామియతే ఉలేమా ఏ హింద్ జనరల్ సెక్రటరీ ముఫ్తీ యాసిర్ నదిం , హాఫీజ్ జలీల్,, అన్వర్ , అక్బర్, ముఫ్తీ రఫీక్, అస్మద్, తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు పట్టణ నూతన కన్వీనర్‌గా భూక్య రమేష్

**కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 19 ప్రభాతవార్త:**




సిఐటియు కొత్తగూడెం పట్టణ మహాసభలో నూతన కమిటీనీ ఎన్నుకోవడం జరిగింది. నూతన కమిటీ 27 మంది, మరో ఇద్దరిని కో ఆప్షన్ గా ఎన్నుకున్నారు. సీఐటీయూ కమిటీ నూతన కన్వీనర్ గా భూక్య రమేష్ ను ఏకగ్రీవంగా మహాసభ ప్రతినిధులు ఎన్నికోవడం జరిగింది. సిఐటియు కొత్తగూడెం పట్టణ కన్వీనింగ్ కమిటీ సభ్యులుగా లిక్కి బాలరాజు, జనుమాల నాగేష్, నందిపాటి రమేష్, సూరం ఐలయ్య, ప్రమోద్, మహమ్మద్ జలాల్, అంబాలదుర్గమ్మ ,పాషా, గూగుల్ సక్రాం ,సామ్యూల్, బత్తుల నాగేశ్వరరావు, కళావతి, శైలజ, కట్టా శైలజ, రాజేశ్వరి, భవాని, జమీల్ పాషా, నిహారిక ,నరేందర్, సలీం, రామ్ కోటి, సయ్యద్, సతీష్, మరో ఇద్దరు కో ఆప్షన్ గా ఎన్నుకోవడం జరిగింది.

# బాణాసంచా కాల్చే సమయంలో జాగ్రత్తలు తీసుకోండి

**- జూలూరుపాడు సబ్ ఇన్స్పెక్టర్ బాదావత్ రవి**

**జూలూరుపాడు, ప్రభాతవార్త, అక్టోబర్ 19:**




దీపావళి అంటేనే వెలుగులను నింపే పండుగ. చిన్నాపెద్దా తేడా లేకుండా ఇంటిల్లిపాదీ సంతోషంగా ఆస్వాదించే వేడుక. అందరూ బాణాసంచా కాల్చి ఉత్సాహంగా జరుపుకుంటారు. దీపాలు వెలిగించడంతో పాటు టపాసులు కాల్చడం సర్వ సాధారణంగా వస్తున్న ఆనవాయితీ. అయితే తగిన జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా దీపావళి పండుగను ఆనందమయం చేసుకోవచ్చని జూలూరుపాడు పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ బాదావత్ రవి అన్నారు. ఆదివారం ఆయన "ప్రభాతవార్త" తో మాట్లాడుతూ, ముందుగా ఆయన మండల ప్రజలకు దీపావళి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. చిన్నచిన్న జాగ్రత్తలు పాటిస్తూ, సంతోషాల నడుమ దీపావళి టపాసులు కాలుస్తూ కుటుంబ సభ్యులతో అందరూ ఆనందంగా గడపాలని ఆకాంక్షి ంచారు. బాణాసంచా కాల్చేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే ఊహించని ప్రమాదాలు జరుగుతాయని, ప్రమాదకరమైన బాణాసంచా పేల్చడంతో ఆరోగ్యానికి కూడా మంచిది కాదన్నారు. పిల్లలు బాణాసంచా కాల్చేటప్పుడు పెద్దలు త ్ ఎ ్ ప ని స ్ రి గా పర్యవేక్షి ంచాలని, ఆ సమయంలో వదులుగా ఉండే కాటన్ దుస్తులు మాత్రమే ధరించాలని అన్నారు. ఇంట్లో ఎట్టి పరిస్థితుల్లో టపాసులు కాల్చకూడదని, ఆరుబయట మాత్రమే జాగ్రత్తలు పాటిస్తూ, టపాసులు కాల్చాలని కోరారు. ఆసుపత్రులు, పెట్రోల్ బంకుల వద్ద బాణాసంచా కాల్చకూడదని, అందుబాటులో నీరు ఉండేలా చూసుకోవాలన్నారు. టపాసులను ఇంట్లో గ్యాస్ స్టవ్, సిలిండర్ల సమీపంలో ఉంచడం చాలా ప్రమాదకరమని అన్నారు. బాణాసంచా కాల్చే సమయంలో కనీస జాగ్రత్తలు

## జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన నల్లా

**కొత్తగూడెం, అక్టోబర్ 19 ప్రభాతవార్త:**



ఈ దీపావళి పండుగ జిల్లా ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని శ్యామల గోపాలం ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ చైర్మన్ నల్లా సురేష్ రెడ్డి ఆకాంక్షి ంచారు. ఈ పండుగను సుఖ సంతోషాలతో జరుపుకోవాలని చెప్పారు. టపాసులు కాల్చేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. పండుగ వేళా అందరు సంతోషంగా ఉండాలని

## సంతోషంగా పండుగ జరుపుకోవాలి...

**- దీపావళి శుభాకాంక్షలు తెలిపిన కోనేరు చిన్ని...**

**కొత్తగూడెం, అక్టోబర్ 19 ప్రభాతవార్త:**



జిల్లా ప్రజలకు కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కోనేరు సత్యనారాయణ (చిన్ని) దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. పండుగను కుటుంబ సభ్యులతో సంతోషభరితంగా, ఆ స ం ద ో త ్ స వా ల తో జరుపుకోవాలని సూచించారు. టపాసులు కాల్చేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ప్రజల జీవితాల్లో దీపావళి పండుగ కోటి కాంతులు నింపాలని ఆకాంక్షి ంచారు.

## ప్రజలు పండుగను సంతోషంగా జరుపుకోవాలి..

**- టీజీఆర్ఎస్ఏ అధ్యక్షుడు భద్రు..**

**కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 18 ప్రభాతవార్త:**



జిల్లా ప్రజలు దీపావళి పండుగను సంతోషంగా జరుపుకోవాలని టీజీఆర్ఎస్ఏ అధ్యక్షుడు బాదావత్ భద్రు అన్నారు. ఈ పండుగ అందరికి ఎంతో ప్రత్యేకం అని, బాణాసంచా కాల్చే సమయంలో ప్రజలు, పిల్లలు తగు జాగ్రత్తలు పాటించాలి అన్నారు. కుటుంబ సభ్యతలతో అందరు కలిసి సంతోషంగా పండుగను జరుపుకోవాలని చెప్పారు.

## అమ్మవారిని దర్శించుకున్న భక్తులు..

పాల్వంచ రూరల్, అక్టోబర్ 19 ప్రభాతవార్త:

మండలంలోని శ్రీ కనుక దుర్గదేవస్థానం (పెద్దమ్మగుడి)లో ఆదివారం సందర్భంగా భక్తులు పోటెత్తారు. భక్తులతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. పరిసర గ్రామాలనుండి కాకా జిల్లా మారుమూల నుండి రాష్ట్రాలనుండి భక్తులు అమ్మవారి ఆలయానికి చేరుకొని మొక్కులు చెల్లించుకున్నారు. అన్నప్రాసనలు, అక్షరాభ్యాసం, తలనీలాలు, ఒడిబియ్యం సమర్పించుకొని, తీర్థ ప్రసాదములు, స్వీకరించారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి రజని కుమారి ఆదేశానుసారం, ఆలయ పాలకమం సభ్యులు అన్ని ఏర్పాట్లు చేసారు.







## ఐఐటి విద్యార్థినికి లక్ష 12 వేల500 రూపాయల ఆర్థిక సహాయం

కారేపల్లి అక్టోబర్ 19 ప్రభాతవార్త

నిరుపేద ఆదివాసి విద్యార్థిని చీమల దేవకి నందన్ కి గుజరాత్ లో ఐఐటి సీటు వచ్చిన క్రమంలో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా గోండ్వానా ఫౌండేషన్, ఆదివాసి విద్యా సహాయ కేంద్రం ద్వారా సేకరించిన లక్ష ఒక్క వెయ్యి 116 ,ఆదివాసి ఉద్యోగుల సంక్షేమ పరిషత్ 12500 రూపాయలను ఆదివారం తుడుం దెబ్బ నేతలు అందజేశారు.భద్రాద్రి జిల్లా ఇల్లందు మండలం ఒడ్డుగూడెం గ్రామంలోని నిరుపేద ఆదివాసి చీమల సైదులు కుమార్తె దేవకి నందన ఐఐటి లో సీటు సాధించారు. వారి కుటుంబ పరిస్థితులను అర్థం చేసుకున్న స్థానిక తుడుం దెబ్బ నేతలు, గోండ్వానా ఫౌండేషన్,



ఆదివాసి విద్యా సహాయ కేంద్రం ద్వారా సేకరించిన ఒక లక్ష ఒక వెయ్యి 116 రూపాయలుఆదివాసి ఉద్యోగుల సంక్షేమ పరిషత్ (2013 పోలీస్ శాఖ) సేకరించిన 12,500 విద్యార్థిని దేవకీ నందన్ కు అందజేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగానేతలు మాట్లాడుతూ ఐటీడీఏ పీవోలు నిరుపేద ఆదివాసి కుటుంబాల నుండి ఉన్నత చదువులు చదివే ఆదివాసి విద్యార్థులకు, సంస్థ ద్వారా ప్రత్యేక బడ్జెట్ కేటాయించి అడ్మిషన్ పొందిన వెంటనే ఫీజులు చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. తమకు ఆర్థిక సహాయం అందజేసిన ఆదివాసిగౌరవ ఆర్థిక దాతలుకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలుతెలియజేశారు.ఈకార్యక్రమంలోతుడుం దెబ్బనేతలు,ముక్తిరాజకోడంవెంకటేశ్వర్లపోదేం రామ్మూర్తి రాష్ట్ర కార్యదర్శులు,భద్రాద్రి జిల్లా తుడుందెబ్బ కార్యదర్శి, మోకాళ్ళ సతీష్ కుమార్ సింగరేణి మండలఅధ్యక్షులుపులసంభద్రం తుడుం దెబ్బ గేయ రచయిత జబ్బా రామమూర్తి ఆదివాసి సంఘం ఉద్యోగ సంఘం నాయకులు పూనం సారయ్య , ఎట్టి పూర్ణచందర్ రావు గ్రామ పెద్దలు ఈసంఈరన్నకుంజ రామనాథం, బొర్ర వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## గాదెపాడు బస్సును పునః ప్రారంభించాలని వినతి

కారేపల్లి: అక్టోబర్ 19 ప్రభాతవార్త

ఖమ్మం నుండి వయా ఊట్కూరు మీదుగా కారేపల్లి మండల కేంద్రంలోని గాదెపాడుకు ఆర్టీసీ బస్సును పునః ప్రారంభించాలని ఈ ప్రాంత వాసులు కోరుతున్నారు. గాదెపాడు, ఒడ్డుగూడెం, చర్లపల్లి ,మాణిక్యారం, రూప్లా తండ ,గుడి తండా, ఎర్రబోడు, గ్రామాల నుండి వయా ఊటుకూరు, కామేపల్లి గ్రామాల మీదుగా ఖమ్మం ఇల్లందు ప్రధాన రహదారిని కలుపుతూ వెళ్లే గాదెపాడు బస్సును ఆర్టీసీ అధికారులు మూడు నెలల క్రితం నిలిపివేశారు. ఈ గ్రామాల నుండి అనునిత్యం ఉద్యోగులు, విద్యార్థులు, వ్యాపారులు, ఇంకా ఎంతో మంది ప్రజలు ఖమ్మం జిల్లా కేంద్రానికి తమ తమ పనుల



నిమిత్తం వెళుతుంటారు. ఉదయం ఒకసారి గాదెపాడు వచ్చి, తిరిగి వెళ్లే ఈ బస్సు, సాయంత్రం ఐదున్నర గంటలకు ఖమ్మం నుండి బయలుదేరి ఏడు గంటలకు గాదెపాడు చేరుకొని తిరిగి రాత్రి ఖమ్మం వెళ్లిపోతుంది. అయితే ఉదయం వేళ తమ పనులు చక్కబెట్టుకొని, రాత్రివేళ తిరిగి బస్సుకు వచ్చే ప్రయాణికులు తమ గ్రామాలకు బస్సు రాకపోవడంతో నానా ఇబ్బందులు పడుతున్నారు. ఈ గ్రామాలకు ఇప్పటికీ సరైన రవాణా సౌకర్యాలు లేకపోవడంతో, ఉన్న ఒకటి అరకొరా ఆటోలు సైతం సమయానికి రాకపోవడంతో ముఖ్యంగా ఈ వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల బారిన పడిన ఆసుపత్రికి వెళ్లాల్సిన వృద్ధుల ,రోగుల, స్త్రీల సమస్యలు వర్ణనాతీతం. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు స్పందించి, గాదెపాడు వయా ఊటుకూరు బస్సును తిరిగి ప్రారంభించాలని ప్రయాణికులు కోరుతున్నారు. ఈ విషయమై ఖమ్మం డిపో మేనేజర్ ను సంప్రదించగా ఈ రూట్ లో నడుస్తున్న బస్సుకు సంబంధించిన టెండర్ కాలం అయిపోయిందని, నూతనంగా టెండర్ ను పిలిచి త్వరల

## పంటలకు మద్దతు ధర కల్పించాలి

కారేపల్లి అక్టోబర్ 19 ప్రభాతవార్త

ఆకాల వర్షాలు, చీడ పీడలను తట్టుకొని రైతు చేతికి పంట వస్తున్న దశలో రైతు మద్దతు ధర అందించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు అన్నారు. సీపీఐ(ఎం), తెలంగాణ రైతు సంఘం బృందాలు ఆధ్వర్యంలో ఆదివారం కారేపల్లి మండలం మాణిక్యారం, ఎర్రబోడు గ్రామాల్లో పంటలను పరిశీలించాయి. అధిక వర్షాలతో పత్తి పంట ఎదుగుదల లేక, గిట్టబారి పోవటం, పత్తికాయ నల్లబడటంను వారు పరిశీలించారు. వరి పొలాలు చీడపీడలతో తాలు అధికంగా కనిపిస్తుందని రైతులు సీపీఐ(ఎం) నేతలకు వివరించారు. అధిక వర్షాలతో పెసర పంట చేతికి రాకుండా పోయిందనిరైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ వాతావరణ పరిస్థితి సరిగా లేక పంటలు రక్షి ంచుకోవటానికి రైతులు అవస్థలు పడ్డారన్నారు. యూరియా కొరతతో రైతుకు పంట పెట్టుబడి విపరీతంగా పెరిగిందన్నారు. రైతుకు గిట్టుబాటు కావాలంటే పత్తి కొనుగోలు సీసీఐ కేంద్రాలను జరిపించి రైతులకు మద్దతు ధర అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కారేపల్లిలో వెంటనే సీసీఐ కేంద్రాన్ని తెరిచి మద్దతు ధర రూ.7710తో కొనుగోలు ప్రారంభించాలన్నారు. అధిక వర్షాలతో పంటలు నష్టపోయాయని వాటిని అంచనా వేసిన ప్రభుత్వం పరిహారం ఇవ్వటంలో జాప్యం చేస్తుందన్నారు. పంట నష్టపోయినరైతులను ఆదుకోవాలని కోరారు. యాసంగిలో ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యంకు ఇంతవరకు బోనస్ రైతు ఖాతాలలో జమ చేయలేదన్నారు. వచ్చే రబీకి సంబంధించి వెంటనే రైతు భరోసా పైకాన్ని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) వైరా డివిజన్ కమిటీ సభ్యులు వజ్జా రామారావు, మండల కమిటీ సభ్యులు పోతర్ల నాగేశ్వరరావు, నాయకులు కరపటి సీతారాములు, కుర్సం శ్రీను, బొజెడ్ల గోవిందరావు,




## రజకులకు అండగా సిపిఐ ముందుంటుంది...

### - వెంకటేశ్వర్లు మృతికి ఎమ్మెల్యే నివాళి..

లక్ష్మీ మ్దేవిపల్లి, అక్టోబర్ 19 ప్రభాతవార్త:



రజక కుటుంబ సభ్యుల ప్రతీ సమస్యలలో కష్టంలో భారత కమ్యూనిస్టు పార్టీ ముందుంటుందని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. రజక సంఘం సమస్యల గురించి అనేక పోరాటాలు చేసిన మంచినీళ్ల చిట్టెమ్మ భర్త మంచినీళ్ల వెంకటేశ్వర్లు హఠాన్మరణం చాలా బాధాకరం, ప్రతిరోజు ప్రతి ఇంట్లో ప్రతి ఒక్క కుటుంబ సభ్యుల లా రజకులు అందిస్తున్న సేవలు అనిర్వచనీయమన్నారు. మంచినీళ్ల వెంకన్న మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. ఆయన వెంట శ్రీనగర్ కాలనీ మాజీ ఉపసర్పంచ్ లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం అధ్యక్షులు సిపిఐ నాయకులు లగడపాటి రమేష్ చంద్, వీరా చారి ప్రవీణ్ రజక సంఘం సభ్యులు మంచినీళ్ల బిక్షం, మదార్ , వెంకటయ్య , చెట్ల. రవి , రవీందర్ , శేఖర్ , కుమార్ మాచర్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదుల ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా లక్కినేని సత్యనారాయణ

కొత్తగూడెం లీగల్, అక్టోబర్ 19 ప్రభరతవార్త:





హైదరాబాద్ మెట్రోపాలిటన్ క్రిమినల్ కోర్ట్స్ బార్ అసోసియేషన్ హాల్లో ఆదివారం జరిగిన తెలంగాణ రాష్ట్ర న్యాయవాదుల ఫెడరేషన్ ఎన్నికలు విశేషంగా, శాంతియుత వాతావరణంలో జరిగాయి. ఈ ఎన్నికల్లో మహబూబ్‌నగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అనంతరెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ ఏకగ్రీవంగా రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నుకోబడ్డారు. డిసెంబర్ 31 వరకు అనంతరెడ్డి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షునిగా బాధ్యతలు నిర్వర్తించగా, జనవరి 1 నుండి తదుపరి ఎన్నికలు జరిగే వరకు లక్కినేని సత్యనారాయణ రాష్ట్ర అధ్యక్షునిగా బాధ్యతలు చేపడతారు. ఇతర హోదాల్లో ఎన్నికైన నాయకులలో...హానరరీ ప్రెసిడెంట్: విష్ణువర్ధన్ రెడ్డి (సంగారెడ్డి బార్ అసోసియేషన్)జనరల్ సెక్రటరీ: అమరేందర్ రెడ్డి (మేడ్చల్–మల్కాజిగిరి)ఆర్గనైజింగ్ సెక్రటరీ: రవి కిషోర్ (నాంపల్లి క్రిమినల్ కోర్ట్స్)వర్కింగ్ ప్రెసిడెంట్లు: డి.హరి ప్రసాద్,శ్రీ సాయి రెడ్డి (నిజామాబాద్), నాగరాజు వై.శ్రీనివాసరెడ్డి సుధీర్, వై.రాజశేఖర్ రెడ్డి, కే.లింగయ్య (సూర్యాపేట)జాయింట్ సెక్రటరీలు, క్రీడా–సాంస్కృతిక కార్యదర్శి: ఏ.ముకుందరావు (తొర్రూర్)కార్యవర్గ సభ్యులు: వివిధ బార్ అసోసియేషన్ల నుండి ప్రతినిధులుగా ఎన్నుకోబడ్డారు. ఈ ఎన్నికలను తెలంగాణ హైకోర్టు బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు ఏ.రవీంద్రారెడ్డి ఎన్నికల అధికారిగా విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ఎర్రపాటి కృష్ణ, సాదిక్ పాషా, అక్కినేని వెంకట దుర్గారావు, యెర్రా కామేష్, మారపాక రమేష్, అంబటి రమేష్, చిన్నికృష్ణ, సామంత్, వడ్లకొండ హరిప్రసాద్, జి. గోపికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బరి తెగింపు...!

**సోషల్ మీడియా వేదికగా**

**మీడియాను టార్గెట్..!?**

**వీలైతే లూటీ.. దొరికితే**

**బుజ్జగింపులు..!**

**అధికారుల పర్యవేక్షణ లేకే**

**ఇష్టారాజ్యం..**

**ఎవరు ఏమి**

**చేయలేరంటూ డంకీలు...!**

**నిలువునా దోపిడీ చేస్తూ...సేవా**

**అని చెప్పుకుంటున్న వైనం..!?**

మల్హార్ రావు, అక్టోబర్ 19, ప్రభాతవార్త




మండల కేంద్రమైన తాడిచెర్ల లోని ప్రశాంతి హెచ్ పి పెట్రోల్ బంకు లో ఆది నుంచి అదే దోపిడీ అనే ఆరోపణలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. పెట్రోలు, డీజిల్ కోసం వచ్చే వినియోగదారులను గమనించి లూటీ చేయడం.. దొరికితే అయ్యో పొరపాటు జరిగింది ఇంకోసారి ఇలా జరగదు అంటు బుకాయింపు, బుజ్జగింపులతో మభ్యపెడుతు గుట్టు చప్పుడు కాకుండా హెచ్ పి పెట్రోలు బంకు దోపిడీ



కొనసాగుతున్నట్లు తెలుస్తుంది. ఈ బంక్ ప్రారంభం నుండి ఇలాగే కొనసాగితున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. వినియోగదారులు ఇంత పెద్ద ఎత్తున దోపిడీకి గురవుతున్న సంబంధిత అధికారుల పర్యవేక్షణ లేమి వల్ల ఈ తతంగం అంతా కొనసాగుతు వస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికారుల నిరక్ష ్యమ్లా.. లేక వా రి కనుసన్నల్లోనే ఇది జరిగుతుందా అనేది మాత్రం తీసుకునే చర్యలతో రుజుకానున్నట్లు వినియోగదారులు పేర్కొంటున్నారు. కాగా శనివారం తాడిచెర్ల గ్రామానికి చెంది న వినియోగదారుడు బంక్ సిబ్బంది చేసిన మోసాన్ని గమనించి గట్టిగా నిలదీయగా గన్ ట్యాపరింగ్ వ్యవహారం బట్ట బయలై పలు పత్రికల్లో ప్రచురణ కావాడంతో అనేక మంది వినియోగదారులు విశేషంగా స్పందించారు. తమకు ఇలాగే జరిగిందని సిబ్బందిని ప్రశ్నించగా బుజ్జగింపులతో సద్దుమనిగించి చేతులు దులుపుకున్నారని పలువురు తెలుపుతున్నారు. వినియోగదారులను నిలువునా దోపిడీ చేస్తున్న సంఘటన విషయం బయటకు రావడంతో బంకు యజమాని ఊరికి సేవా చేయాలనే దృక్పథంతో రూ కోటి రూపాయలతో బంక్ పెట్టాను. జెడ్పిహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలల్లో అనేక సేవా కార్యక్రమాలు చేశా అని కొత్త పల్లవి ఎత్తుకోవడం కొసమెరుపు. ఏదేమైనా ఈ వ్యవహారం పై హెచ్ పి పెట్రోలియం సేల్స్ అధికారులు, జిల్లా పౌరసరఫరాల అధికారులు విచారణ జరిపి కఠిన చర్యలు తిసుకోవాలని వినియోగదారులు పెద్ద ఎత్తున డిమాండ్ చేస్తున్నారు.




## నగర ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

**నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి**

వరంగల్ అక్టోబర్ 19 ప్రభాతవార్త



గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ శ్రీమతి గుండు సుధారాణి నగర ప్రజలకు దీపావళి పండుగ సందర్భంగా హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగాఎల్ మేయర్ మాట్లాడుతూ దీపావళి వెలుగుల పండుగని, అంధకారాన్ని తొలగించి వెలుగు ప్రసరించే ఈ పండుగ మనకు ఆనందం, శాంతి, ఐక్యతను తీసుకువచ్చాలని ఆకాంక్షి ంచారు. ప్రజలంతా సురక్షి తంగా, పర్యావరణ హితంగా దీపావళిని జరుపుకోవాలని కోరారు. పటాకుల వలన కలిగే కాలుష్యాన్ని తగ్గించే దిశగా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలి. స్వచ్ఛమైన వరంగల్ నిర్మాణంలో భాగస్వాములవుదాం" అని తెలిపారు

## జిల్లాస్థాయి ఖో ఖో ఎంపిక పోటీలను ప్రారంభించిన జంగా.రాఘవరెడ్డి



అక్టోబర్ 19 కాజిపేట్ మండల్(ప్రభాతవార్త)

ఉమ్మడి వరంగల్ జిల్లా ఖో ఖో సంఘం ఆధ్వర్యంలో స్థానిక జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి పురుషులు,మహిళలకు ఖోఖో ఎంపిక పోటీలు నిర్వహించారు.తెలంగాణ ఆయిల్ ఫెడ్ చైర్మన్, జంగా.రాఘవరెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి వరంగల్ జిల్లా రాష్ట్ర స్థాయిలో అనేకసార్లు ప్రథమ స్థానంలో నిలుస్తూ వస్తూనే ఉంది అదే సాంప్రదాయాన్ని రాబోయే రోజులలో కూడా కొనసాగించాలని క్రీడాకారులకు కావాల్సిన వసతులు సదుపాయాల అన్నిటిని కూడా తాము సహకరిస్తున్నామని మునుముందు కూడా అదే విధంగా మరింత ఉన్నత స్థాయిలో సమకూరుస్తామని మీరు కేవలం ఆటపైన దృష్టి పెట్టి జిల్లా స్థాయిలో రాష్ట్రస్థాయిలో జాతీయస్థాయిలో రాణించి భవిష్యత్తులో ఉన్నత స్థానాల్లో స్థిరపడాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా కోకో సంఘం ప్రధాన కార్యదర్శి తోట శ్యాం ప్రసాద్,రామన్ స్కూల్స్ కరస్పాండెంట్ రాజేష్ కుమార్ , భూపాలపల్లి జిల్లా డివైస్ ఓ రఘు, ఉమ్మడి సంఘం జిల్లా బాధ్యులు సదానంద గట్టి గొప్పల సురేష్ మానుపాటి రమణ, రాజారపు రమేష్,నారాయణ, గోనెల సదానందం సుంచు రామ్మూర్తి, కోట రాంబాబు,ఆవారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు యువతకు ప్రోత్సాహకాన్ని అందిస్తుంది

**టిపిసిసి ప్రధాన కార్యదర్శి**

**దుద్దిల్ల శ్రీనుబాబు**

**డిపిఎల్10 క్రికెట్ టోర్నమెంట్**

**బహుమతి ప్రధానోత్సవం**

**విజేతలకు బహుమతులు**

**అందజేసిన శ్రీనుబాబు**

కాటారం, అక్టోబర్ 19, ప్రభాతవార్త



కాటారం మండలం ధన్వాడ గ్రామంలో ఆదివారం నిర్వహించిన డిపిఎల్ 10 క్రికెట్ టోర్నమెంట్లో విజయం సాధించిన,విన్నర్




జిసిపి టీం మరియు రన్నర్ అప్ హరీష్ 11 టీం జట్లకు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీను బాబు బహుమతులు అందజేస్తూ క్రీడాకారులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడలు యువతలో శారీరక దృఢత్వం, పట్టుదల, జట్టు స్ఫూర్తి వంటి విలువలను పెంపొందిస్తాయని తెలిపారు. యువత దేశ భవిష్యత్తు అని, వారు చదువుతో పాటు క్రీడలలోనూ ప్రతిభ చూపి సమాజ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. క్రీడా మైదానంలో చూపించే కృషి, క్రమశిక్షణ జీవితంలో కూడా విజయానికి దారి తీస్తుందని పేర్కొన్నారు. అదే విధంగా యువత సామాజిక సేవ, ప్రజాసేవ రంగాల్లో ముందుకు రావాలని, కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ యువతకు ప్రోత్సాహంగా నిలుస్తుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు, మార్కెట్ కమిటీ కాటారం చైర్పర్సన్ అంతకాని తిరుమల సమ్మయ్య, కాంగ్రెస్ పార్టీ కాటారం మండల అధ్యక్షుడు వేమునూరు ప్రభాకర్ రెడ్డి, మహదేవపూర్ సింగిల్ విండో చైర్మన్ చల్ల తిరుపతయ్య, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఒన్న వంశవర్ధన్ రావు, మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, కామిడి వెంకట్ రెడ్డి, చీర్ల తిరుపతి రెడ్డి, భూపెల్లి రాజు, యూత్ కాంగ్రెస్ మంథని డివిజన్ అధ్యక్షుడు చీమల సందీప్, యూత్ కాంగ్రెస్ కాటారం మండల అధ్యక్షుడు చిటూరి మహేష్ గౌడ్, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు, మాజీ ఎంపీటీసీ జాడి మహేశ్వరి రమేష్, కుంభం స్వప్న రెడ్డి, గద్దె సమ్మిరెడ్డి, మాచర్ల రాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

## హిందూ బందులందరికీ దీపావళి పండుగ శుభాకాంక్షలు

**బిజేపీ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్**

వరంగల్ సిటీ అక్టోబర్ 19 ప్రభాతవార్త



లోకమంతా వెలుగులు నింపే దివ్యమైన దీపావళి పండుగ సందర్భంగా వరంగల్ జిల్లా ప్రజలకు బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ చీకటిని తరిమికొట్టి వెలుగును ఆహ్వానించే ఈ పండుగ, అందరి జీవితాల్లో కొత్త ఆశలు, ఆనందాలు, విజయాల కాంతులు నింపాలని ఆకాంక్షి ంచారు. లక్ష్మీ ్మదేవి ఆశీస్సులతో సిరిసంపదలు, సుఖసంతోషాలు మీ ఇంట నిత్యం వెలుగులు

# గందరగోళంగా డబుల్ బెడ్రూం ఇళ్ళ లబ్ధిదారుల ఎంపిక

- అర్హులకు దక్కని డబుల్ బెడ్రూం ఇళ్ళు
- అన్యాయయతున్న నిరుపేదలు
- ఒకే కుటుంబంలో పలువురికి ఇళ్ళ కేటాయింపు
- ఒకే కుటుంబంలో ఇందిరమ్మ ఇల్లు, డబుల్ బెడ్రూం ఇల్లు కేటాయింపు

**పెనుబల్లి, అక్టోబర్ 19, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని ఏరుగట్ల గ్రామంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో మంజూరై నిర్మాణంలో ఉన్న 40 డబుల్ బెడ్రూం ఇళ్ళ లబ్ధిదారుల ఎంపిక రోజుకో మలుపు తిరుగుతూ గందరగోళంగా మారింది. అధికార విపక్షాల ఎత్తుల పై ఎత్తులకు గ్రామంలోని అర్హులైన లబ్ధిదారులకు డబుల్ బెడ్రూం ఇళ్ళు దక్కకుండా పోతున్నాయి. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 40 డబుల్ బెడ్రూం ఇళ్ళు మంజూరు చేయగా, అట్టి డబుల్ బెడ్రూం ఇళ్ళ నిర్మాణం చేపట్టదలచిన ప్రభుత్వ స్థలంలో ఇళ్ళ స్థలాలు కూడా లేని 15 మంది నిరుపేదలు అప్పటికే ప్రభుత్వ స్థలంలో గుడెసెలు వేసుకుని నివాసం సాగిస్తున్నారు. 40 డబుల్ బెడ్రూం ఇళ్ళు మంజూరు కాగా, అప్పటి అధికార పార్టీ నాయకులు అప్పటి పెనుబల్లి ఎంపిపి లక్కినేని అలేఖ్య వినీల్ నిరుపేదలైన గుడిసెల్లో ఉన్న వారికి నచ్చజెప్పి, డబుల్ బెడ్రూం ఇళ్ళు కట్టదలుచుకున్న స్థలంలో ఉన్నా 15 మంది గుడిసెలను తొలగించి, డబుల్ బెడ్రూం ఇళ్ళు ఇస్తామని చెప్పడంతో వారు సైతం గుడిసెలను తొలగించేందుకు అంగీకరించారు. డబుల్ బెడ్రూం ఇళ్ళు నిర్మాణంలో కొంత జాప్యం జరగడం, ఇంతలోనే సాధారణ ఎన్నికలు రావడం, ఎన్నికల్లో అధికారుల చేతులు మారడంతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో డబుల్ బెడ్రూం ఇళ్ళ లబ్ధిదారుల ఎంపిక కాస్తా రసాభసాగా మారుతూ గందరగోళానికి దారి తీస్తూ వచ్చింది. గత రెండు రోజుల క్రితం అప్పటి అధికార పార్టీ, ప్రస్తుత ప్రతిపక్ష పార్టీ నాయకులు డబుల్ బెడ్రూం ఇళ్ళ నిర్మాణం కోసం గుడిసెలు తొలగించిన 15 మందికి డబుల్ బెడ్రూం ఇళ్ళు కేటాయించాలంటూ కలెక్టర్‌ను కలిసి ఫిర్యాదు చేయడం, కలెక్టర్ సూత్రప్రాయంగా అంగీకరించడం, క్రింది స్థాయి అధికారులు సైతం అదేశాలిచ్చారు. ఇదే విషయమై ప్రతిపక్ష పార్టీ వారు గుడిసెలు తొలగించిన నిరుపేదల వారి తరఫున హైకోర్టుకు వెళ్ళడంతో హైకోర్టు నుండి తహశీల్దార్‌కు 15 మందికి ఇళ్ళు కేటాయించాలంటూ ఆదేశాలిచ్చింది. కానీ అట్టి ఇళ్ళను కేటాయించేందుకు తహశీల్దార్ గ్రామంలో ఠమకా వేయించి, గ్రామ సభ నిర్వహించి, గ్రామ సభ ద్వారా ఎంపిక చేయాల్సి ఉండగా, అవేమి నిర్వహించకుండానే గ్రామ సభనిర్వహించినట్లు లబ్ధిదారుల ఎంపిక పూర్తైనట్లు, 15 మంది నిరుపేదల్లో కేవలం ఐదుగురికి మాత్రమే అర్హత ఉన్నట్లు మిగిలిన వారు అర్హులు కాదంటూ జిల్లా కలెక్టర్‌కు నివేదికలు పంపడంతో ఈ గొడవ కాస్తా అనేక గొడవలకు కారణమైంది. అర్హులను అనర్హులుగా, అనర్హులను అర్హులుగా పేర్కొంటున్నారంటూ గ్రామస్థులు, అనేక మంది నిరుపేదలు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో డబుల్ బెడ్రూం ఇళ్ళు కేటాయించిన వారిలో అనేక మందికి ఇప్పటికే గతంలో ఇందిరమ్మ ఇళ్ళు పొంది నిర్మాణాలు పూర్తై నివాసం ఉంటున్నవారు కొందరైతే గతంలో ప్రభుత్వం ఇచ్చిన స్థలాలను పొంది, అట్టి స్థలాలను అమ్ముకుని, ఎక్కడెక్కడో నివాసాలు సాగిస్తున్న వారికి సైతం ఇట్టి డబుల్ బెడ్రూం ఇళ్ళలో ఇళ్ళు కేటాయించడంతో స్థానికంగా ఉంటున్న నిరుపేదలు లబోదిబో మంటున్నారు. అనేక మందిని లబ్ధిదారులుగా ఎంపిక చేసేందుకే ఇటీవలే ఓటర్ లీస్టులో ఓటర్లుగా చేర్చడంతో పాటు కొత్త రేషన్ కార్డులు కూడా మంజూరు చేయించి స్థానికులుగా వారికి కూడా ఇళ్ళు కేటాయించడం



పట్ల అధికారుల తీరు పట్ల పేదలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. శనివారం పొద్దు పొద్దున్నే పోలీస్ బలగాలతో తహశీల్దార్ శ్రీనివాస్ యాదవ్, సత్తుపల్లి రూరల్ సీఐ ముత్తులింగం, విఎం. బంజర్ ఎస్సై ఎన్. వెంకటేష్‌ల ఆధ్వర్యంలో పోలీస్ యంత్రాంగం, తహశీల్దార్ తమ రెవెన్యూ యంత్రాంగంతో డబుల్ బెడ్రూం ఇళ్ళకు చేరుకుని అందులో నివాసం ఉంటున్న ఇళ్ళు దక్కని 10 మంది లబ్ధిదారులను బయటకు పంపించి, ఎంతో మంది అనర్హులను అర్హులుగా 40 డబుల్ బెడ్రూం ఇళ్ళలోకి అధికారులే దగ్గరుండి పంపించారు. దీంతో ఇళ్ళ నిర్మాణం కోసం స్థలాలిచ్చిన నిరుపేదలు ఇళ్ళు రాక రోడ్డున పడడమే కాకుండా పోలీస్ యంత్రాంగం దాష్టికాలకు బలయ్యారు. డబుల్ బెడ్రూం ఇళ్ళు ఖాళీ చేయించే క్రమంలో పోలీస్‌లకు నిరుపేదలకు మధ్య తోపులాటలు, వాగ్వివాదాలు జరిగాయి. 40 మందిని డబుల్ బెడ్రూం ఇళ్ళలోకి పంపిన అనంతరం 15 మందిని కల్లూరు పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఉదాహరణకు గ్రామానికి చెందిన వణుకూరి భద్రారెడ్డి ఇద్దరు కొడుకులు. భద్రారెడ్డికి గతంలోనే 4 గదుల బిల్డింగ్ ఉంది. తన ఇద్దరు కొడుకుల్లో వణుకూరి ధనలక్ష్మి, భర్త : ఏసు కృష్ణారెడ్డికి నూతనంగా మంజూరైన ఇందిరమ్మ ఇళ్ళలో ఇల్లు మంజూరయి ఇల్లు నిర్మాణంలో ఉండగా, మరో కొడుకైన వణుకూరి వెంకటేశ్వరరెడ్డి, భార్య : రమ్యకు డబుల్ బెడ్రూం ఇళ్ళు కేటాయించారు. అదే విధంగా మోదుగు దీవెనకు గతంలో ఇందిరమ్మ ఇల్లు ఇవ్వగా మూడెకరాల వ్యవసాయ భూమి సైతం ఉండగా డబుల్ బెడ్రూం ఇల్లు కేటాయించారు. ఒంటరి మహిళలకు డబుల్ బెడ్రూం ఇళ్ళు కేటాయించొద్దని నిబంధన ఉన్నప్పటికీ ఇనపనూరి నీలమ్మకు గతంలో ఇందిరమ్మ ఇల్లు అసంపూర్తిగా నిర్మించి, బిల్లు పొందడం జరిగింది. అదే కాకుండా ప్రస్తుతం ఇళ్ళ స్థలం ఉన్నప్పటికీ డబుల్ బెడ్రూం ఇల్లు కేటాయించారు. అదే విధంగా రాజ లింగమ్మ అనే మహిళకు గ్రామంలో ఒక ఇల్లు, మరో రేకుల షెడ్డు ఉండి ఒంటరి మహిళ అయినప్పటికి డబుల్ బెడ్రూం ఇల్లు కేటాయించారంటూ ఇల్లు రాని నిరుపేదలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామానికి చెందిన సాగబోయిన అరుణకుమారి, భర్త : బాల వర్ధిరాజుకు నాలుగెకరాల వ్యవసాయ భూమి సైతం ఉండి నాలుగు గదుల బిల్డింగ్ ఉన్నప్పటికీ డబుల్ బెడ్రూం ఇల్లు కేటాయింపులో మళ్ళీ ఇల్లు కేటాయించడం పట్ల ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. అదే విధంగా సగ్గుర్తి పావని, భర్త : శివాజీకు సైతం 4 గదుల బిల్డింగ్, 2 ప్రభుత్వ ఖాళీ ఇళ్ళ స్థలాలు సైతం వారి స్వాధీనంలో ఉండగా, డబుల్ బెడ్రూం ఇల్లు కేటాయించడం పట్ల గ్రామస్థులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. నిష్పక్షపాతంగా నిరుపేదలను ఎంపిక చేసి ఇళ్ళ నిర్మాణం కోసం స్థలాలిచ్చిన 15 మంది నిరుపేదలకు ఇళ్ళు కేటాయించేలా చేయాల్సిన అధికార యంత్రాంగం అధికార పార్టీ నాయకుల కనుసన్నల్లో లబ్ధిదారులను ఎంపిక చేస్తూ అర్హులైన తమకు అన్యాయం చేస్తున్నారంటూ, ఇకనైనా అసలైనా నిరుపేదలకు, అర్హులైన వారికి ఇల్లు కేటాయించి తమను ఆదుకోవాలంటూ ప్రభుత్వాధికారులను వేడుకుంటున్నారు.



## దయగల గోడకు ఆదరణ కరువు

**కల్లూరు, అక్టోబర్ 18, ప్రభాతవార్త:**

కల్లూరు ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా ప్రభుత్వ ఉపాధ్యాయుల (వాల్ ఆఫ్ కైండ్ నెస్) చొరవతో దయగల గోడను ఏర్పాటు చేశారు. అప్పట్లో కొందరు దుస్తులు ,పాదరక్షలు, పుస్తకాలు ,వస్తువులను, ఉంచితే అవసరమైన వారు తీసుకొని ఉపయోగించుకునేవారు ఇదంతా కొంతకాలం బాగానే జరిగి నా ప్రస్తుతం నిర్వహణ సక్రమంగా లేనందున ఎవరు ముందుకు రాకపోవడంతో దయగల గోడ నిరుపయోగంగా ఉంటుంది. వేసిన వస్తు సామాగ్రి పాత దుస్తులు చెప్పులు వేసిన వాటిని సక్రమంగా పద్ధతి ప్రకారం ఉంచకపోవడంతో నిర్వహణలో లోపం జరుగుతుంది




నిర్వాహకులు నిరుపయోగంగా లేకుండా ఉపయోగకరంగా ఉండేటట్లు చేయాలని ప్రయోజకులు, ప్రజలు కోరుతున్నారు

## దీపాల దీపావళిని ఆనంద ఉత్సాహాలతో జరుపుకోవాలి..

- ఐటిడిఏ పిఓ బి.రాహుల్..

**భద్రాచలం ప్రభాతవార్త :** సంస్కృతికి ప్రతిబింబంగా జరుపుకునేది పండుగలని, వాటిలో ఆనందోత్సాహాలతో జాతి, మత, వర్గ విభేదాలను విస్మరించి సమైక్యంగా జరుపుకునే పండుగ దివ్య దీపాల దీపావళి అని, జిలుగు వెలుగుల రంగుల దీపావళి చిన్న పెద్ద తేడా లేకుండా ఆనందంగా జరుపుకోవాలని, ముఖ్యంగా మారుమూల ప్రాంతాలలోని ఆదివాసి గిరిజన కుటుంబాలు దీపావళి పండుగను చాలా ఘనంగా జరుపుకుంటారని, గిరిజన సంక్షేమ శాఖ ఆధీనంలో పనిచేయుచున్న ఆశ్రమ పాఠశాలలు, గురుకులాలు కళాశాలలో విద్య నభ్యసిస్తున్న గిరిజన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు, ప్రిన్సిపాల్ లకు అదేవిధంగా ఏజెన్సీ ప్రాంతంలో పనిచేయుచున్న ఉద్యోగులకు వారి కుటుంబాలకు అందరికీ దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్నానని, ఈ పండుగను అందరూ సంతోషంగా జరుపుకోవాలని, ముఖ్యంగా పిల్లలు టపాసులు, బాణాసంచలు ఇతర మందు గుండు సామాగ్రి విషయంలో జాగ్రత్తలు పాటించేలా తల్లిదండ్రులు పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని, ఆయన తెలుపుతూ మరి ఒకసారి అందరికి దీపావళి పండుగ శుభాకాంక్షలు అని ఆయన అన్నారు.

## పేలుతున్న టపాసుల ధరలు!

- పండుగ మూడు రోజుల్లోనే లక్షలు గడించాలనే వ్యాపారుల లక్ష్యం
- బాంబులు కొనాలంటే భయపడుతున్న ఇల్లందువాసులు
- నీరు గారి పోతున్న పండగ సందడి
- సామాన్యుడికి అందుబాటులో లేని టపాకాయలు

**ఇల్లందు రూరల్, అక్టోబర్ 19 ప్రభాతవార్త :** టపాసుల ధరలు పేలుతున్నాయి. దీపావళి పండుగ నిర్వహించుకోవాలంటే దీపాలు, పట్టు వస్త్రాలు పూజ సామాన్లతో పాటు సందడి, ఉత్సాహం మరింత నిండాలంటే టపాసుల చప్పుడు తప్పనిసరి పండుగ పర్వదినాన్ని అవకాశంగా మలుచుకొని కొంతమంది దొడ్డిదారిన సంపాదించాలన్న ఆశతో సింగరేణి గ్రౌండ్ లో షాపులో ఏర్పాటు చేసుకున్నారు. తమ లక్ష్యాన్ని అడ్డురాకుండా పలు శాఖల అధికారులకు చేతి ముడుపులు ఇచ్చామని వ్యాపారులు బహిరంగంగా చెబుతున్నట్లు ప్రజలు తెలియజేస్తున్నారు. సరసమైన ధరలకే బాంబుల విక్రయాలు అని ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి అధిక ధరలతో సామాన్యుడి నడ్డి విరగొడుతున్నారు. లైసెన్స్ లేని వారు చాలామంది ఎన్‌ఓసి తెచ్చుకొని షాపుల నిర్వహణ చేస్తున్నారు. పర్మినెంట్ లైసెన్స్ రావాలంటే జిల్లా కలెక్టర్ నుండి రావాలి . తాత్కాలికంగా ఎన్‌ఓసీ మీద షాపులు ఏర్పాటు చేసుకుంటూ ప్రజల వద్ద అధిక ధరలు వస్తువులు చేయడం పై టపాసుల కొనుగోలుదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పిల్లలను తీసుకెళ్లి బాంబులను కొనుగోలు చేద్దామంటే ధరలు అందుబాటులో లేక వెనుతిరిగి రావాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని వాపుతున్నారు. మరోవైపు ఇల్లందులోని ప్రజలందరూ పాల్వంచ వైపు పరుగులు తీయడం గమనార్హం. పాల్వంచ దుమ్ముగూడెం క్రాస్ రోడ్డు వద్ద ఉన్న షాపుల్లో టపాసులు సరసమైన ధరలకు లభిస్తున్నాయని ప్రచారం ఇల్లందులో జోరుగా జరుగుతుంది. దీంతో అక్కడికి వెళ్లిన స్థానికులు భారీ ఎత్తున టపాసులు కొనుగోలు చేసుకుని పండుగ సంబరాలను నిర్వహించుకునేందుకు సిద్ధమవుతున్నారు. ఇల్లందులోని సింగరేణి గ్రౌండ్ బాంబుల విక్రయాలు సన్నగిల్లాయి. ఉదయం నుండి సాయంత్రం వరకు పట్టుమని పదిమంది కొనుగోలుదారులు లేక షాపులు పెట్టుకున్న వ్యాపారస్తులు ఖాళీగా దర్శనమిస్తున్నారు. గిరాకీ లేకపోవడంతో తమ షాపుల పరిస్థితి ఏంటని, పెట్టిన పెట్టుబడి కనీసం వచ్చిన చాలని ఇప్పటికే కొంతమంది టపాసుల దుకాణ వ్యాపారస్తులు వచ్చిన వారితో తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారని సమాచారం. మంచి ఆదాయం వస్తుందని టపాసుల దుకాణాలు ఏర్పాటు చేసుకుంటే ప్రజలందరూ ఇతర ప్రాంతాల వైపుకు వెళ్లి డబ్బాసుల కొనుగోలు చేస్తున్నారని వాపోతున్నారు. ఇలా ఉంటే ఆదాయం ఏమోగానీ ఉన్న పెట్టుబడి వచ్చే పరిస్థితి లేదని నిరాశగా కొనుగోలుదారుల కోసం ఎదురుచూస్తున్నారు. ఇప్పటికైనా పలు శాఖల అధికారులు టపాసుల ధరలను నియంత్రించి సామాన్యులకు అందుబాటులోకి తెచ్చేలా పర్యవేక్షణ నిర్వహించాలని ఇల్లందు పట్టణ, మండల వాసులు కోరుతున్నారు.



# బంద్‌ను విజయవంతం చేసిన ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలు

**- బీసీ సంఘాల సమావేశంలో గుండాల కృష్ణ**

**ఖమ్మం అక్టోబర్ 19, ప్రభాతవార్త:**

బీసీలకు 42శాతం రిజర్వేషన్ సాధించే వరకు ఉద్యమం ఆగదని బిఆర్ ఎస్ ,బీసీ సంఘం సీనియర్ నాయకులు గుండాల కృష్ణ స్పష్టం చేశారు. ఈమేరకు ఖమ్మం లో ఆదివారం జరిగిన బీసీ కులాల సమావేశంలో ఆయన మాట్లాడారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ల అమలు బిల్లు పై హైకోర్టు స్టే విధించడవల్ల నే నిరసనగా బంద్ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు.రిజర్వేషన్ల అమలుకోసం కాంగ్రెస్ ,బిజెపి పార్టీలు బంద్ లో పాల్గొనడం వల్ల వారి బాధ్యత మరింత గాపెరిగిందన్నారు.దీనిలో భాగంగా కాంగ్రెస్ పార్టీ 9వషెడ్యూల్ లో బిల్లు చేర్చడానికి ఉద్యమించాలని,బిజెపి పార్టీ పార్లమెంటు లో ఆబిల్లు ఆమోదం పొందేందుకు బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.లేనియెడల బిజెపి, కాంగ్రెస్ పార్టీలు భవిష్యత్ లో తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుందన్నారు. బంద్ లో పాల్గొని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.భవిష్యత్ లోనూ



రిజర్వేషన్ ల సాధనకోసం జరిగే ఆందోళనలకు కూడా ఇదే తరహా మద్దతు అందించాలని కోరారు .ఈ సమావేశంలో బీసీ సంఘాల నాయకులు కురాకుల నాగభూషణం,బొమ్మా రాజేశ్వర రావు,కత్తి నెహ్రూ ,మేకల సుగుణా రావు, పెరుగు వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

# కమ్మ రంగారావుకు నివాళులు

**ఖమ్మం అర్బన్,అక్టోబర్ 19 (ప్రభాతవార్త):**

ఖమ్మం మామిళ్లగూడెంకు సంబంధించిన ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయ్ కమ్మ రంగారావు దశదిన కర్మలో పాల్గొని నివాళులు అర్పించిన కాంగ్రెస్ జిల్లా నాయకులు శెట్టి రంగారావు, సిపిఎం రాష్ట్ర నాయకురాలు కె హిమబిందు, జానీబేగం, జి శ్రీదేవి, కె మల్లిక మరియు వారి కూతురు జె స్వర్ణ తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.



# గిరిజన గైడ్ రాహుల్ ...!!

**- గిరి ప్రగతికి కెరీర్ గైడెన్స్**

**- రాహుల్ సక్సెస్ మంత్రం**

**- వాడవాడలా చాటింపు**

**- రాష్ట్రస్థాయిలో గుర్తింపు**

**- అన్నీ విద్యాసంస్థల్లో పాటింపు**

**- కెరీర్ గైడెన్స్‌పై పిఓ తాజా ఆదేశాలు**





**భద్రాచలం ప్రభాతవార్త :**

గిరి ప్రగతి ఆయన ప్రధాన ధ్యేయం.విద్యతోనే అది సాధ్యమని అపార నమ్మకం.అందుకే విద్య పైనే ప్రధాన దృష్టి.అడవి బిడ్డలు అందలమెక్కాలనేది లక్ష్యం.ఆ దిశగా అనుక్షణం అడుగులు.కెరీర్ గైడెన్స్ ఆయన సృష్టి.అది గిరిజన అభ్యున్నతికి మైలురాయి.గిరిజన సమగ్ర అభివృద్ధిని కోరుకునే ఆ యువ ఐఎఎస్ ఆఫీసర్ భద్రాచలం ఐటిడిఏ పిఓ బి.రాహుల్ . నిత్యం అడవి బిడ్డల అభ్యున్నతి కోసం తహతహలాడే ఈయన ఆలోచన రాష్ట్రవ్యాప్తంగా అమల్లోకి వస్తున్నదంటే ఆయన అద్భుత మాస్టర్ ప్లాన్ అర్థం చేసుకోవచ్చు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని విద్యాసంస్థల్లో ప్రవేశ పెడుతున్న కెరీర్ గైడెన్స్ విద్యా వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పుగా చెప్పవచ్చు.ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి...

**- మట్టిలో మాణిక్యాలను వెలికి తీసే దిశగా...**

గిరి బిడ్డలు ఒకప్పుడు విద్యకు దూరంగా ఉండేవారు. అభివృద్ధికి ఆమడ దూరంలో నిలిచేవారు. భద్రాచలం ఐటిడిఏ ఏర్పడిన తర్వాత గిరిజన విద్యకు పెద్దపీట వేయడంతో వేలాదిమంది గిరిజనులు అక్షరాస్యులుగా, ఉన్నత విద్యావంతులుగా మారారు. ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కూడా పొందుతున్నారు.అయితే ఇంకా పూర్తిస్థాయిలో గిరి బిడ్డలకు ఉన్నత విద్య, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించే సదాశయంతో భద్రాచలం ఐటీడీఏ పీవోగా బాధ్యతలు నిర్వహిస్తున్న యువ ఐఏఎస్ ఆఫీసర్ బి.రాహుల్ వినూత్న ఆలోచనలకు శ్రీకారం చుట్టిన విషయం విధితమే. అదే కెరీర్ గైడెన్స్. టెన్త్,ఇంటర్,డిగ్రీ పూర్తిచేసిన గిరిజన యువత ఉద్యోగ,ఉపాధి సౌకర్యాలను పూర్తిగా సద్వినియోగం చేసుకోలేకపోతున్నారన్న విషయం గమనించిన పిఓ రాహుల్ వారిని చైతన్యపరిచి, ఉన్నత శిఖరాల వైపు మళ్లించేందుకు కెరీర్ గైడెన్స్ ద్వారా వారికి విద్య, ఉపాధి, ఉద్యోగ ప్రగతికి దోహదపడుతున్నారు. ప్రతి గిరిజన పాఠశాల, కళాశాలల్లో విద్య, ఉద్యోగ, ఉపాధి సమాచారం తెలిపే ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు.ఆయా విద్యాసంస్థలలో పనిచేస్తున్న టీచర్లు, లెక్చరర్లు వీటి ఆవశ్యకతను పిల్లలకు తెలియచేస్తున్నారు. ఇవి వారికి ఎంతగానో ఉపకరిస్తున్నాయి. వివిధ మండలాల్లో పనిచేస్తున్న తహసిల్దార్లు, స్పెషల్ ఆఫీసర్లు, వివిధ శాఖల ఉద్యోగులు గిరిజన విద్యా సంస్థలను సందర్శించి పిల్లలకు కెరీర్ గైడెన్స్ పై మరింత అవగాహన కల్పిస్తున్నారు. తాము ఎలా చదువుకుంటే..? ఎలా ఉద్యోగం పొందామో స్వీయ అనుభవాలను పిల్లలకు తెలియచేస్తుండటంతో ఈ ప్రోగ్రాం పిల్లలను ఆలోచింపచేస్తూ, వారు లక్ష్యాలని ఎంపిక చేసుకునేలా దోహదపడుతోంది.

**- పిఓ స్ఫూర్తితో మొదటిగా అన్ని గిరిజన సంక్షేమ పాఠశాలల్లో అమలు...**

భద్రాచలం ఐటీడీఏ పరిధిలో అమలవుతున్న కెరీర్ గైడెన్స్ చక్కని ప్రోగ్రాం తెలంగాణ రాష్ట్రంలోని అన్ని గిరిజన సంక్షేమ పాఠశాలలో అమలవుతుండటం విశేషం. భద్రాచలం ఐటీడీఏ పీవో బి. రాహుల్ ప్రవేశపెట్టిన ఈ ప్రోగ్రాం రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులను కూడా ఆలోచింపజేసింది. గిరిజన సంక్షేమ శాఖ ఆనాటి స్పెషల్ సెక్రటరీ ఏ.శరత్ ఈ ప్రోగ్రామ్ పట్ల ఆకర్షితులై తెలంగాణ రాష్ట్రంలోని అన్ని గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో, గురుకుల పాఠశాలలో ఈ తరహా కెరీర్ గైడెన్స్ కార్యక్రమమును అమలు చేయాలని ఉత్తర్వులు కూడా విడుదల చేయటం గమనార్హం. ఈ సందర్భంగా ఐటీడీఏ పీవో బి. రాహుల్ సేవలను స్పెషల్ సెక్రటరీ శరత్ ఎంతగానో ప్రశంసించారు. ఈ కెరీర్ గైడెన్స్ ప్రోగ్రాం ద్వారా పెద్ద ఎత్తున యువత ఉపాధి ఉద్యోగ అవకాశాలను పొందేలా దూసుకుపోతున్నారు.



**- రాష్ట్ర విద్యాశాఖ సూచనలతో కెరీర్ గైడెన్స్‌పై పిఓ తాజా ఆదేశాలు...**

రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాలను అనుసరించి గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ స్కూల్స్, హాస్టల్స్‌ని కెరీర్ గైడెన్స్ ప్రోగ్రామును ప్రణాళిక బద్ధంగా నిర్వహించాలని భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్ బి రాహుల్ ఐఏఎస్ సంబంధిత పాఠశాలల నిర్వహకులకు సూచించారు. నెలలో రెండవ, నాలుగవ శుక్రవారం ఆఖరి పిరియడ్లో స్థానిక డిపార్ట్మెంటల్ అధికారుల చేత అవగాహన తరగతులు నిర్వహించాలని కోరారు. సంబంధిత ఏ.టి.డి.ఓ లు, హెచ్.డబ్ల్యు.ఓ లు తగు పర్యవేక్షణ చేసి అంకిత భావంతో కెరీర్ గైడెన్స్ ప్రోగ్రామ్స్ జరిగేలా, తద్వారా విద్యార్థిని విద్యార్థులు లబ్ధి పొందేలా చూడాలని ఆదేశిస్తూ




# పేదల సొంతింటి కల నెరవేర్చటమే ఈ ప్రభుత్వ లక్ష్యం

**- మేయర్ పునుకుల నీరజ**

**అక్టోబర్ 19 గాంధీ చౌక్ (ప్రభాతవార్త) :**



ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిరుపేద కుటుంబాలకు సొంత ఇంటి కల నెరవేర్చడమే ఈ ప్రభుత్వ లక్ష్యమని ఖమ్మం నగర పాలక సంస్థ మేయర్ పునుకుల నీరజ తెలియజేశారు. ఖమ్మం నగరం 30, 34, 35 డివిజన్లో పంపింగ్ వెల్ రోడ్ అభినవ స్కూల్ దగ్గర నుండి ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు ఈరోజు పంపిణీ చేయడం జరిగింది. ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందించి సొంతింటి కల ను నెరవేర్చాలని తుమ్మల నాగేశ్వరరావు గారు కృషి చేస్తున్నారని ఆమె తెలియజేశారు. ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని లబ్ధిదారులందరూ సద్విని చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం ఏ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మరియు ఖమ్మం త్రీ టౌన్ ఏరియా కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ యర్రం బాలగంగాధర్ తిలక్, ఓ బి సి సెల్ అధ్యక్షుడు బాణాల లక్ష్మణ్, కన్నన్ ప్రసన్న కృష్ణ, మాజీ కార్పొరేటర్ బెడదాం సత్యనారాయణ, బొమ్మ ఉదయ్, 36 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గూడెపు నాగరాజు పాల్గొన్నారు.

# శ్రీ అభయ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా అయ్యప్పలకు అన్నదానం

**ఖమ్మం అర్బన్, అక్టోబర్ 19(ప్రభాతవార్త):**

శ్రీ అభయ వెంకటేశ్వర స్వామి ఆలయం ప్రాంగణంలోఅయ్యప్ప స్వాములకు ఘనంగా అన్నదానం నిర్వహించారు. అయ్యప్ప మాల ధరించి 41 రోజులపాటు దీచేపడుతున్న అయ్యప్ప స్వాములకు వెంకటేశ్వర స్వామి ఆలయంలో నిత్యం అన్నదానం నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా ఆదివారం దాతలు అయిన (మల్లంపాటి రవి, శైలజ, త్రి వేణు, పృద్వి) మల్లంపాటికుటుంబ సభ్యులు అయ్యప్ప స్వాములకు అన్నదానంనిర్వహించారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ అన్ని దానాల కన్నా అన్నదానం మహా గొప్పతనం, అదేవిధంగా మాల దరించిన అయ్యప్ప స్వాములకు అన్నదానం నిర్వహించడం మాకు దేవుడిచ్చినవరమని అన్నారు. అనంతరం ఆలయ నిరాహాకులు మాట్లాడుతూ శ్రీ అభయ వెంకటేశ్వర స్వామి ఆలయంలో నవంబర్ 17 వరకుఅయ్యప్ప స్వాములకు అన్నదానం ఏర్పాటు చేయడంజరుగుతుందని అన్నారు. అన్నదానం చేయుటకు ముందుకు వచ్చే దాతలు ఆలయ కమిటీ సభ్యులును కలవాలని ఆలయ కమిటీలు సభ్యులు తెలిపారు.



# మురిసిపోయేలా అభివృద్ధి

- ప్రజానీకానికి హానికలిగించే మొక్కలను తొలగించాలి
- ఆహ్లాదం పెంచే మొక్కలను నాటాం
- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 19 :





ప్రజలందరూ మురిసిపోయేలా మణుగూరును అభివృద్ధి చేస్తానని, దీపావళికి కొత్తకాంతులతో మణుగూరు మెరిసిపోతుందని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు పట్టణంలోని ప్రధాన రహదారిలో రూ.25లక్షల అంచనా వ్యయంతో ఏర్పాటుచేసిన సెంట్రల్‌లైటింగ్, సుందరీకరణ పనుల్లో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సెంట్రల్‌లైటింగ్ వ్యవస్థను సరిగ్గా నిర్వహించకపోవడంతో పాటు గత పాలకులు ఈ పనులకు నిధులను కూడా వెచ్చించలేదన్నారు. డివైడర్ల మధ్యలో పర్యావరణానికి, ప్రజానీకానికి హానికలిగించే మోనోకార్పస్ మొక్కలు నాటారని, ఆ మొక్కలను తొలగించడం జరిగిందన్నారు. ప్రజాప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆహ్లాదకరంగా ఉండే మొక్కలను డివైడర్ల మధ్య నాటేందుకు ఏర్పాట్లు చేసి కొత్తగా మొక్కలు నాటడంతో పాటు సెంట్రల్‌లైటింగ్‌కు మరమ్మత్తులు చేసి దసరా నుంచి వెలుగులు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మున్సిపల్ కమిషనర్ ప్రసాద్, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, పట్టణ అధ్యక్షులు శివసైదులు, మైనార్టీ అధ్యక్షులు రహీంపాష, శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు, మహిళా మండలఅధ్యక్షురాలు సౌజన్య, ముఖ్యనాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బీటీపీఎస్ సీఎస్ఆర్ నిధులను నిర్వాసిత గ్రామాల అభివృద్ధికి ఉపయోగించాలి

- సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్(ప్రజాపంథా) డివిజన్ కార్యదర్శి ఆర్.మధుసూదన్‌రెడ్డి



మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 19 :

భద్రాద్రి థర్మల్ పవర్‌స్టేషన్(బీటీపీఎస్) సీఎస్ఆర్ నిధులను నిర్వాసిత గ్రామాల అభివృద్ధికి ఉపయోగించాలని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్(ప్రజాపంథా) డివిజన్ కార్యదర్శి ఆర్.మధుసూదన్‌రెడ్డి అన్నారు. ఆయన ఆదివారం నిర్వాసిత గ్రామాల ప్రజలతో మాట్లాడారు. అంతర్గతరోడ్లు, డ్రైనేజీలు, విద్య, వైద్యం, విద్యుత్, తాగునీరు వంటి మౌళిక సదుపాయాలు కల్పించేందుకు బీటీపీఎస్ యాజమాన్యం కృషిచేయాలన్నారు. బీటీపీఎస్ నుంచి పెద్దఎత్తున సీఎస్ఆర్ నిధులు వస్తున్నప్పటికీ గ్రామాల అభివృద్ధికి రాష్ట్రప్రభుత్వం చొరవ చూపడంలేదన్నారు. ఇప్పటికైనా పాలకులు, ప్రభుత్వం, అధికారులు నిర్వాసిత గ్రామాలపై ప్రత్యేకదృష్టి పెట్టి అభివృద్ధికి కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కుర్సం రామకృష్ణ, ఇందారపు వెంకటనర్సయ్య, సమ్మన్న, అనిల్, లక్ష్మణ్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కంటి ఆపరేషన్ చేయించుకున్న వారికి ఉచితంగా మందుల పంపిణీ

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 19 :

మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో ఆదివారం కంటి ఆపరేషన్ చేయించుకున్న వారికి ఉచితంగా మందులు అందజేశారు. ఆయుష్మాన్‌భారత్ పథకం ద్వారా గత మూడు సంవత్సరాల క్రితం రేగా విష్ణు మెమోరియల్ ట్రస్ ద్వారా 409మందికి, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ద్వారా 519మందికి కంటి ఆపరేషన్లు చేయించినట్లు, అదేవిధంగా ఇండియన్‌రెడ్‌క్రాస్ సొసైటీ, పుష్పగిరి కంటి ఆస్పత్రి వారి సంయుక్త ఆధ్వర్యంలో 1075మందికి అదేవిధంగా మరో 500మందికి కంటి ఆపరేషన్లు చేయించినట్లు నేత్రవైద్యులు గంజికుంట్ల సంజీవరావు తెలిపారు.



ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండ్ డాక్టర్ సునీల్, ఆర్ఎంవో డాక్టర్ గౌరీప్రసాద్, సభ్యులు ఆదినారాయణ, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయిపాపన్న గౌడ్ వార్సికోత్సవ దినోత్సవం,!

- కాటాపురం క్రాస్ రోడ్డులో జెండావిస్కరణ,
- పెద్ద ఎత్తున హజరైన గౌడ సంఘం, గీతకార్మికులు
- క్రాస్ రోడ్ లో స్వీట్లు పంపిణి



మేడారం ప్రభాతవార్త అక్టోబర్ 19 :



సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ వార్సికోత్సవ దినోత్సవాన్ని ఘనంగా చేశారు, మండలంలోని కాటాపురం క్రాస్ రోడ్ లో ఈవార్సికోత్సవ ఉత్సవాన్ని పతాకదశలో నిర్వహించారు, గౌడసంఘం గ్రామకమిటి అద్యక్షుడు గడ్డం శ్రీదర్ అద్వర్యంలోజరిగింది .జిల్లా అద్యక్షుడు పులి చిన్ననర్సయ్య మాట్లాడుతు ఎన్నోదశాబ్దాల కాలంగా కల్లుగీతకార్మికులు దశదిశల అభి.వృద్దిచెందే విధంగా ఎలలేని కృషిచేశాడన్నారు నిజాం నిరంకుశ పాలన నుంచి కల్లుగీతకార్మికుల కోసం తిరుగుబాటు చేశాడన్నారు, అప్పటికృషిపలితమె ఇప్పుడు కల్లుగీతకార్మికుల జీవన విధానంలొ మార్పులు జరుగుతున్నాయన్నారు తెల్లదొరలన నిరంకుశత్వాన్ని ఎదిరించిపోరాడిన మహనియుడన్నారు, పాలకుర్తి మధు మాట్లాడుతు ఆ నాటి కృషిపలితమె అన్నారు, గౌడకులస్తలంతా ఏకమై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలకోసం పోరాడాలన్నారు, మనహక్కులను, ఆశయాలను సాదించుకున్నప్పుడె పాపన్నగౌడ్ ఆశయాలు నెవేరుతాయన్నారు, జెండావిస్కరణచేసి పాపన్నకు గౌడకులస్తులు నివాళులు అర్పించారు, అనంతరం అందరికి స్వీట్లపంపిణి చేశారు, ఈకార్యక్రమంలో పులిచిన్నరవి, గడ్డంరాములు, రంగుసత్యం, బెల్లంకొండనరేష్, పాలకుర్తిచిన్నరవి, తడికరమేష్, గడ్డంకిరణ్ కుమార్, కాజన్న, బెల్లంకొండరాజు, గండుసాయి, తడికె శ్రీసాయి, పాలకుర్తి ఉపేందర్, ముంజప్రదీప్, గడ్డంమొగిలి ( వర్షం) తదితరులు




# పార్టీకి నష్టం కల్పిస్తే ఉపేక్షించేది లేదు..

- ఎన్నికలను చాలెంజ్‌గా తీసుకోవాలి
- స్థానిక సంస్థలో సత్తాచాటాలి
- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 19 :



ప్రతి ఒక్క కార్యకర్త గ్రామాల్లో క్షేత్ర స్థాయిల్లో పచేయాలని, పార్టీకి నష్టం కల్పించే వారిని ఉపేక్షించేది లేదని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన శనివారం స్థానిక ప్రజాభవన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మణుగూరు మండల, పట్టణ ముఖ్య కార్యకర్తలు. నాయకులతో నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహాక సమావేశంలో పాల్గొని మాట్లాడారు. అన్నారు. ప్రతి ఒక్కరూ స్థానిక సంస్థల ఎన్నికలను చాలెంజ్‌గా తీసుకుని ఎన్నికల్లో సత్తాచాటాలన్నారు. అందుకు అందరూ ఐక్యంగా ఎన్నికలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మండలంలో 14 సర్పంచ్‌లు, 11 ఎంపీటీసీలు, 1 జడ్పీటీసీ పోటీ చేయనున్నారని పోటీ చేసే మీ అందరి కోసం నేను పని చేస్తానన్నారు. మీ మధ్యన ఎన్ని గోడవలు ఉన్నప్పటికీ అన్నింటిని పక్కన పెట్టి సమన్వయంతో ఉంటూ అన్ని స్థానాల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. ఆపదలో ఉన్న ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం వేల కోట్ల రూపాయాల నిధులు ఖర్చు చేస్తుందన్నారు. ఏకాభిప్రాయంతో అభ్యర్థులను ఎన్నిక చేసి ముందుకు అడుగులు వేయాలన్నారు. అందరం సమన్వయంతో పగలు రాత్రి కష్టపడి పని చేయాలని, పార్టీ కోసం పనిచేసేవారికి గౌరవం ఉంటుందన్నారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, పట్టణ అధ్యక్షులు శివసైదులు, ఐఎన్‌టీయూసీ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.కృష్ణంరాజు, ఈశ్వర్‌రెడ్డి, కూచిపూడిబాబు, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు తరుణ్‌రెడ్డి, మహిళా మండల అధ్యక్షురాలు సౌజన్య, మైనార్టీ నాయకులు రహీంపాష తదితరులు పాల్గొన్నారు.



# లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో వైద్యపరీక్షలు

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 19 :



మణుగూరు మండలం రామానుజవరం గ్రామంలో లయన్స్‌క్లబ్ ఆఫ్ మణుగూరు వారి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్యపరీక్షలు నిర్వహించారు. గ్రామస్తులకు షుగర్, బీపీ పరీక్షలు ఉచితంగా నిర్వహించి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముత్తంశెట్టి నాగేశ్వరరావు, బి.సురేష్, టి.కృష్ణ, డాక్టర్ దేవదాసు తదితరులు పాల్గొన్నారు.

# దీపావళి శుభాకాంక్షలు తెలిపిన పుర ప్రముఖులు

ఇల్లందు, అక్టోబర్ 19 ప్రభాతవార్త :



ఇల్లందు నియోజకవర్గ ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు ఇల్లందు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ తెలిపారు. శనివారం ఆమె మాట్లాడుతూ.. చెడుపై మంచి విజయం సాధించినందుకు ప్రతీకగా దీపావళి పండుగ ఉత్సవాలను యుగయుగాల నుండి నిర్వహించుకుంటూ వస్తున్నామన్నారు. నియోజకవర్గ ప్రజలందరూ సురక్షి తంగా దీపావళి పండుగ వేడుకలను నిర్వహించుకుంటూ ఇంటిల్లిపాది సంతోషంగా ఉండాలని లక్ష్మీ దేవి అమ్మవారిని కోరుకుంటున్నట్లు తెలిపారు.

## - టపాసులను జాగ్రత్తగా కాల్చాలి

## - ఇల్లందు టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి ముద్రగడ వంశీ



దీపావళి పండుగను ప్రజలతో పాటు యువత సురక్షి తంగా జరుపుకోవాలని, ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలని ఇల్లందు టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ ముద్రగడ వంశీ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటి ఎదుట వెలుగులు ప్రసరించే దీపాలను అలంకరించి పండుగను ఇంటి ఆడపడుచులతో నిర్వహించుకోవడం సంతోషాన్నిస్తుందన్నారు. టపాసులు పేల్చేటప్పుడు పిల్లలు దూరంగా ఉండాలన్నారు. పెద్దలు ఎప్పటికప్పుడు పిల్లలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ ఆనందోత్సవాల మధ్య పండుగ వేడుకలు నిర్వహించుకోవాలని ఆకాంక్షి ంచారు.

## - చీకటి పారద్రోలి వెలుగులు విరజిమ్మే పండుగ దీపావళి

## - ఇల్లందు మాజీ మున్సిపల్ చైర్మన్ మడత రమ వెంకట్ గౌడ్



అమావాస్య చీకటిని పారద్రోలి వెలుగులు విరజిమ్మే పండుగ దీపావళి అని ఇల్లందు మాజీ మున్సిపల్ చైర్మన్ మడత రమ వెంకట్ గౌడ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్ లు అన్నారు. ఇల్లందు పట్టణ ప్రజలకు మడత దంపతులు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వనవాసం ముగించుకొని శ్రీ సీతారామ లక్ష్మణులు అయోధ్యకు విచ్చేసిన రోజున ప్రజలందరూ దీపాలను ఇంటి ఎదుట వెలిగించి తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ దీపావళి పండుగను నాడు జరుపుకున్నారన్నారు. చెడుపై మంచి విజయం సాధించినందుకు నాటి నుండి నేటి వరకు దేశ ప్రజలతో పాటు వివిధ దేశాల్లో నివాసముంటున్న భారతీయులు దీపావళి పండుగలను జరుపుకోవడం ఆనవాయితీ గా వస్తుందన్నారు. నరకాసుడి పీడ విరగడైనందుకు ప్రజలందరూ సంతోషంగా దీపావళి పండుగ వేడుకలను నిర్వహించుకుంటున్నారన్నారు. మున్సిపాలిటీలోని వార్డుల ప్రజలందరి జీవితాల్లో దీపావళి పండుగ సుఖసంతోషాలు, అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలు, భోగభాగ్యాలు కలగాలని సర్వదినం రోజున దేవుడుని కోరుకుంటున్నాట్లు తెలిపారు.

# ఇల్లందు ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు

## - ఇల్లందు బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు దంతాల ఆనంద్



ఇల్లందు రూరల్, అక్టోబర్ 19 ప్రభాతవార్త: ఇల్లందు నియోజకవర్గ ప్రజలందరికీ దీపావళి పండుగ శుభాకాంక్షలని ఇల్లందు బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు దంతాల ఆనంద్ తెలిపారు. ఆదివారం ఈ మేరకు ఆయన మాట్లాడారు. దీపావళి పండుగను చెడుపై మంచి విజయం సాధించినందుకు ప్రతీకగా జరుపుకోవడం అనాదిగా వస్తుంది

# ప్రభుత్వ ఆసుపత్రికి దిండ్లు వితరణ



గార్ల, అక్టోబర్19 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగుల సౌకర్యార్థం కోసం బయ్యారం మండల ఇరుసు లాపురం ఆశ్రమ ఉన్నత పాఠశాల లో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న గార్ల మండల కేంద్రానికి చెందిన గుగులోత్ భద్రు దిండ్లు వితరణ చేశారు. ఆదివారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యాధికారి డాక్టర్ హనుమంతరావు వైద్య సిబ్బందికి 1,600రూపాయల విలువైన 12 దిండ్లు లను అందించారు. ప్రభుత్వ ఆసుపత్రులో వైద్యులు అందిస్తున్న మెరుగైన వైద్యంను రోగులు సద్వినియోగం చేసుకోవాలని భద్రు కోరారు. ఈ సందర్భం గా వైద్యులు డాక్టర్ హనుమంతరావు, వైద్య సిబ్బంది రోగుల తరుపున కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి కృష్ణ గౌడ్, మండల కాంగ్రెస్ నాయకులు కోల కుమార్ గౌడ్, యువజన నాయకులు షేక్ యాకూబ్ పాష, భూక్య రాంకుమార్, వైద్యులు, సిబ్బంది, తదితరులున్నారు.

# ఘనంగా గీత సంఘం దినోత్సవం



గార్ల,అక్టోబర్ 19,ప్రభాత వార్త : మహబూబాబాద్ జిల్లా గార్ల మండలంలో తెలంగాణ రాష్ట్ర గీతా పనివారల సంఘం 68వ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. సీనియర్ నాయకులు తోడేటి కొమురయ్య గౌడ్ సంఘం జెండాను ఆవిష్కరించారు. జిల్లా అధ్యక్షులు దొంతు రామ్మూర్తి గౌడ్ జిల్లా కోశాధికారి నక్క నాగార్జున గౌడ్ హాజరై మాట్లాడారు. గీత కార్మికులంతా ఒక్కతాటిపై కొచ్చి సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు అనంతరం సీనియర్ నాయకులు తెలంగాణ సాయుధ పోరాట యోధుడు తోడేటి కొమురయ్య గౌడ్ ను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మంగ వెంకన్న, రాస మల్ల పెద్ద వెంకన్న, తోడేటి శ్రీను, గాజుల కృష్ణ, బొమ్మ కంటి ఎల్లయ్య, తాళ్లపల్లి కృష్ణ గౌడ్, రాస మల్ల వీరన్న గౌడ్, పిట్టల ఉప్పలయ్య, మంగ శ్రీను, బొమ్మ కంటి వెంకన్న, కందునూరు ఈశ్వరయ్య, టి సత్యనారాయణ, టి రవి, ఎం వెంకటరాజ్యం, ఎం రాంబాబు, తోడేటి కోటేష్, ఎం సమ్మయ్య, కోర సమ్మయ్య, కత్తి శివ, ఏ సమ్మయ్య, శంకరన్న, కత్తి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలపై విస్తృతంగా ప్రచారం చేయాలి

నేలకొండపల్లి, అక్టోబర్ 19 ప్రభాతవార్త: కేంద్ర బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల పై క్షేత్ర స్థాయిలో బిజెపి శ్రేణులు విస్తృతంగా ప్రచారం చేయాలని నేలకొండపల్లి మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ పిలుపు నిచ్చారు. ఆదివారం కొత్తకొత్తూరు గ్రామం నందు మండల బిజెపి పార్టీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పైనంపల్లి గ్రామానికి చెందిన తంగెళ్ల సతీష్ ను బిజెపి మండల యువ మోర్చా అధ్యక్షుడుగా మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ నియమించారు. ఈ మేరకు నియామకపు పత్రంను అందజేశారు. ఈ సందర్భంగా పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ బిజెపి పార్టీ బలోపేతంలో యువ మోర్చా కీలకంగా పని చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యాలను ప్రజలకు వివరించాలని ఆయన చెప్పారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు బిజెపి శ్రేణులు సిద్ధంగాఉండాలని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా నాయకులు మన్నె కృష్ణారావు, బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు షేక్. షరీఫుద్దీన్, నేలకొండపల్లి మండల బిజెపి ప్రధాన కార్యదర్శులు మల్లెబోయిన గోవిందరావు, బాజా రామకృష్ణ, నాయకులు పురాణం దివాకర్, కొండా హర్షవర్ధన్, సయ్యద్ మోహినుద్దీన్, కల్యాణం నాగేశ్వరరావు, పిట్టల సూరిబాబు, కందరబోయిన గోపి, దేశబోయిన వేణుబాబు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లెందు వార్త

## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# ఏకల్ అభియాన్ ఉత్తర తెలంగాణ ఉపాధ్యక్షునిగా బోడ పుణ్య నాయక్ ఎన్నిక

టేకులపల్లి, అక్టోబర్ 19, ప్రభాతవార్త :



ఏకల్ అభియాన్ ఉత్తర తెలంగాణ సంభాగ్ సమితి వైస్ ప్రెసిడెంట్ గా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి నివాసి గ్రావిటీ ప్రీమియర్ స్కూల్ డైరెక్టర్ బోడ పునియా నాయక్ ఎన్నుకున్నారు. శనివారం భద్రాచలంలోని శిశు మందిర్ ప్రాంగణంలో ఈ [illegible] నిర్వహించారు. ఏకల్ అభియాన్ చైతన్య కార్యక్రమాలకు ముందుకు తీసుకువెళ్లేందుకు తెలంగాణ రాష్ట్ర కమిటీ చే బాధ్యత స్వీకరించి ఎన్నుకొని సంకల్పం చేయించారు. జిల్లాలో 130 ఏకల్ సాయం కాలిన పాఠశాలల ఆచార్యులు విద్యార్థులు వారి తల్లిదండ్రుల తరఫున జిల్లా ఏకల్ అభియాన్ అధ్యక్షుడిగా యత్రిపరివార్ డాక్టర్ సతీష్ ఖండేల్వాల్ పుష్పగుచ్ఛ అందజేసి అభినందనములు తెలిపారు.ఏకల్ అభియాన్ నాన్ ప్రాఫిట్ మేకింగ్ సంస్థలో నన్ను ఉత్తర తెలంగాణ విభాగానికి ఉప అధ్యక్షునిగా నియామకంలో సహకరించిన పెద్దలందరికీ కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నా, ఇందులో మరీ ముఖ్యంగా ఈ సంస్థకు నన్ను పరిచయం చేసి, నా వెన్నంటి నడిపించిన ఏకల్ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు సతీష్ ఖండేల్వాల్ కు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు.ఈ సంస్థ ద్వారా గ్రామాల్లోని షెడ్యూల్డ్ ట్రైబ్స్ పిల్లల విద్యా, ఆరోగ్యం, జీవన ప్రమాణాలు మెరుగుపరచడానికి నావంతు కృషి చేస్తానని పుణ్య నాయక్ అన్నారు . ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు అప్పలరాజు కార్యదర్శి వాసుదేవరావు,ఏకల్ అభియాన్ నార్త్ తెలంగాణ శాఖలో ప్రభాగ్ సమితి ప్రముఖులు, ఉత్తర తెలంగాణ సంభాగ్ సమితి ప్రముఖులు, ఉత్తర ఆంధ్ర సంభాగ్ సమితి ప్రముఖులు, విజయవాడ అంచల్ సమితి, భద్రాద్రి కొత్తగూడెం అంచల్ సమితి ప్రముఖులు, సమితి సభ్యులు ఏకల్ పూర్తి సమయ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# స్పెషల్ బస్సులను సద్వినియోగం చేసుకోండి

ఇల్లందు రూరల్, అక్టోబర్ 19 ప్రభాతవార్త : కార్తీక మాసం స్పెషల్ బస్ సర్వీసులను ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని ఇల్లందు డిపో ఇన్చార్జి ఈ సునీత అన్నారు. ఆదివారం ఈ మేరకు ఆమె కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఇల్లందు డిపో నుండి ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలైన పంచారామాలు అన్నవరం, అమరావతి, భీమవరం, పాలకొల్లు, ద్రాక్షారామం, సామర్లకోటకు స్పెషల్ బస్సులను నడిపిస్తున్నామన్నారు. అరుణాచలానికి ప్రత్యేక బస్సులు ఉన్నాయన్నారు. అక్టోబర్ 26 నుండి నవంబర్ 2,9,16 తేదీల్లో రాత్రి 9 గంటలకు సూపర్ లగ్జరీ, డీలక్స్ బస్సులు ప్రారంభమవుతాయి అన్నారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా 4 వ తేదీ మంగళవారం రాత్రి సూపర్ లగ్జరీలు నడిపిస్తున్నామన్నారు. పెద్దలకు రూ. 2,250 పిల్లలకు రూ.1150 లు చార్జీలు ఉన్నాయన్నారు. అదేవిధంగా డీలక్స్ బస్సులకు పెద్దలకు రూ. 780, పిల్లలకు రూ.440లు గా చార్జీలు ఉంటాయన్నారు. ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# పేటలో పర్యటించిన ఎమ్మెల్యే జారె

### విద్యుత్ టవర్ పనులు పరిశీలన ఇందిరా మహిళా శక్తి క్రాకర్స్ షాప్‌ను ప్రారంభించిన జారె

*అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 19 ప్రభాతవార్త:*

స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆదివారం అశ్వారావుపేట పట్టణంలో పర్యటించారు. ఈ క్రమంలో పట్టణంలో



నిర్మాణం జరుగుతున్న హైలెవల్ విద్యుత్‌టవర్



వర్క్ పనులను జారె పరిశీలించి నాణ్యతా ప్రమాణాలు పరిశీలించిత్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం పాత్రికేయుడురవికిరణ్ తండ్రి విశ్రాంత ఉపాధ్యాయుడైన లాజర్‌ను పరామర్శించి ఆరోగ్యవివరాలు తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షి ంచారు. ఇందిరా మహిళ శక్తి క్రాకర్స్ షాప్‌ను ప్రారంభించిన జారెడ్వాక్రా మహిళలు వడ్డీలేని రుణాలతో అశ్వారావుపేట పట్టణంలో ఏర్పాటు చేసినఇందిరా మహిళ శక్తి క్రాకర్స్ దుకాణాన్ని స్థానిక ఎమ్మెల్యే జారెఆదినారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం మహిళల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు తీసుకురావడం జరుగుతుందని వీటిని మహిళలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా



బలోపేతంకావాలన్నారు. ఈ కార్యక్రమాలలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలుపాల్గొన్నారు.

# రైతుల సమస్యలపై ఎఐకెఎస్ అనేక పోరాటాలు

### ఎఐకెఎస్ మండల అధ్యక్షునిగా మోరంపూడి

*దమ్మపేట, అక్టోబర్ 19 ప్రభాతవార్త:*

ఎఐకెఎస్ మండల అధ్యక్షునిగా మోరంపూడి రామ్‌మోహన్‌రావు ఎన్నికయ్యారు. ఆదివారం సిపిఎం కార్యాలయంలో మండల రైతాంగ సమావేశం నిర్వహించగా ఈసమావేశానికి ఏఐకేఎస్ తెలంగాణ రైతు సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులుకొక్కెరపాటి పుల్లయ్యలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ ఏఐకేఎస్ అఖిల భారత కిసాన్ సభ స్వాతంత్రం రాకముందు సంఘంఏర్పడి రైతుల సమస్యలపై అనేక







పోరాటాలు నిర్వహించిందని అన్నారు. ఈ విధంగాఎన్నో పోరాటాలని నిర్వహించిన చరిత్ర మన ఏఐకేఎస్ అఖిల భారత కిసాన్ సభకుఉందన్నారు. ఈ సంఘం అనుబంధమే తెలంగాణ రైతు సంఘం రాష్ట్రంలో మన జిల్లాలో రైతులు తరఫున రైతుల కోసం అనేక పోరాటాలు చేసిందని అన్నవరపు అన్నారు. అనంతరం 16 మందితో దమ్మపేట మండల ఏఐకేఎస్ తెలంగాణ రైతు సంఘం నూతన మండలకమిటీని ఎన్నుకోగా సంఘం అధ్యక్షులుగా మోరంపూడి రామ్‌మోహన్‌రావు ,కార్యదర్శిగా మోరంపూడి కేశవరావు, ఉపాధ్యక్షులుగా కోరం సత్తిబాబు, మొరంపూడి శ్రీనివాసరావు, గౌరవ అధ్యక్షులుగా ఎంద్రాతి అప్పారావుతో పాటు 11మందితో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లాఉపాధ్యక్షులు పిట్టల అర్జునరావు, దొడ్డ లక్ష్మీ ్మనారాయణ, కొండబోయినవెంకటేశ్వర్లు, రావుల శోభన్ బాబు, ఆబోతు చెన్నకేశవులు, పాల్గొన్నారు.

# ఘనంగాభగవాన్ ధన్వంతరి జయంతి

*నేరేడుచర్ల అక్టోబర్ 19 ప్రభాతవార్త*

నేరేడుచర్ల లో ఆదివారంనాయి బ్రాహ్మణుల ఆధ్వర్యంలో ధన్వంతరి జయంతిని ఘనంగా నిర్వహించి పండ్లు పంపిణీ చేశారు, ఈ సందర్భంగా పలువురునాయి బ్రాహ్మణులు మాట్లాడుతూనాయి బ్రాహ్మణ కులదేవ మూల పురుషుడు భగవాన్ ధన్వంతరి నాయి బ్రాహ్మణ యొక్క భారతదేశంలో మొట్టమొదటి ఆయుర్వేదిక దైవం వైద్య నారాయణ గా భారత దేశ ప్రజలుకు వైద్య అందించిందని, ఆయుర్వేదిక పేరుపొందిని నాయి బ్రాహ్మణుడు మొదటి సర్జన్ గా పేరు పొందినాడని ఆధునిక యుగంలో ప్రజల యొక్క ఆరోగ్యానికి మూల ఆయుర్వేదిక్ ని ప్రజలకు పరిచయం చేసిన ఘనత కూడా నాయి బ్రాహ్మణులదె నని పేర్కొన్నారు, ఆధునిక యుగంలో ఇప్పుడున్న



యుగం లో మానవులకు వైద్యాన్ని అందించడం, నాయి బ్రాహ్మణులు దేవాలయాల్లో శుభకార్యాలు ముందుండి నిర్వహించడం మంగళ వాయిద్యాలు వాయించడం, సమాజంలో వైద్య విధానానికి ముందుటనే నాయి బ్రాహ్మణులు ఆయుర్వేదికంగా మూలపురుషులుగా భారతదేశానికి వైద్యాన్ని భగవాన్ ధన్వంతరి అందించారని తెలిపారుఈ కార్యక్రమంలోనాయి బ్రాహ్మణ పట్టణ అధ్యక్షుడుకాపర్తి శ్రీను ప్రధాన కార్యదర్శి జంపాల శ్రవణ్ ,గౌరవ అధ్యక్షులు మెగరాల సత్యనారాయణ ఉపాధ్యక్షులు కేతవరపు రాంప్రసాద్, తిరుమలగిరి నాగయ్య, కోశాధికారి దేవులపల్లి కార్తీక్ కార్యదర్శులు సమ్మెట వెంకన్న మొగరాల ఉదయ్, మిడిసిన మెట్ల ,రాజు నాయి బ్రాహ్మణ నాయకులు నాగవెల్లి ఉపేందర్, మొగరాల వాసు జంపాల వెంకన్న హుజూర్నగర్ నియోజకవర్గ యూత్ లీడర్ మిడిసిన మెట్ల సతీష్ , నాగబెల్లి ఉపేందర్, చిట్యాల శ్రీను పేరూరి సైదులు రాచమల్ల కృష్ణ పయ్యావుల వెంకన్న, వీరబాబు, సుందర్ మణిబాబు నాగరాజు తదితరులు పాల్గొన్నారు

### అలనాటి మిత్రుల ఆత్మీయ కలయిక

*హుజూర్ నగర్ రూరల్, అక్టోబర్19,ప్రభాతవా*

మ్తండల పరిధిలోని లింగగిరి గ్రామంలోని ఫార్ బాయిల్డ్ రైస్ మిల్ వద్ద హుజూర్ నగర్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1987 88 విద్యా సంవత్సరం 10వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా వారు అలనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని ఆడి, పాడి ఆనంద ఉత్సాలతో జరుపుకున్నారు. అనంతరం క్రికెట్ క్రీడను, సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్ర మంలో పెండ్యాల నాగరాజు, కుక్కడపు కోటేశ్వరరావు, రవీందర్, రాం ప్రసాద్ , విజయ్ శంకర్, రామనరసింహారావు, జానీ పాషా, చందాల శ్రీను, వెంకట్రావు, సులువ యాదగిరి, మిట్టపల్లి శ్రీను, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.





### భవ్యశ్రీ లక్ష్మిని సత్కరించిన మెచ్చా



*అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 19 ప్రభాతవార్త:*

జాతీయ స్థాయి చెస్ పోటీలకు ఎంపికైన పట్టణానికి చెందిన భవ్యశ్రీ లక్ష్మని మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి మెచ్చా నాగేశ్వరరావు ఆదివారం ఘనంగా సత్కరించారు. చిన్నవయసులో జాతీయ స్థాయికిఎంపిక కావడం గర్వకారణమని అన్నారు. జాతీయ స్థాయి పోటీల్లో విజయం సాధించాలని ఆకాంక్షి ంచారు.

### ఆయిల్‌ఫెడ్ జీవో కాపీలను దగ్ధం

*దమ్మపేట, అక్టోబర్ 19 ప్రభాతవార్త:*

ఆయిల్‌ఫెడ్ సంస్థ రైతులు, మీడియాపై ఆంక్షలు విధిస్తూ తీసుకువచ్చిన జీవోకాపీలను ఎఐకెఎస్ ఆధ్వర్యంలో ఆదివారం దగ్ధం చేశారు. ఈ సందర్భంగా రైతుసంఘరాష్ట్ర నాయకులు కొక్కెరపాటి పుల్లయ్య, జిల్లా కార్యదర్శి అన్నవరపుసత్యనారాయణలు మాట్లాడుతూ బ్రిటీష్ కాలం నాటి అక్రమమైన చట్టాలనుతీసుకొచ్చి రైతులను, విలేకర్లను, ఇతర వ్యక్తులను ఫ్యాక్టరీలోకి గాని, నర్సరీలోకి గాని రానివ్వని జీవో తీసుకురావడం దుర్మార్గమైన చర్య అనిఅన్నారు. దీనిని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోనాయకులు దొడ్డా లక్ష్మినారాయణ, మోరంపూడి శ్రీనివాసరావు, శోభన్‌బాబు, మోరంపూడి రామ్‌మోహన్‌రావు, చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.

### హిందూ జాతీయ వాద పునాదుల పై ఆవిర్భవించింది ఆర్‌ఎస్‌ఎస్

*హుజూర్ నగర్ టౌన్, అక్టోబర్ 19, ప్రభాతవార్త :*



హిందూ జాతీయ వాద పునా దుల పై ఆవిర్భవించిన సంస్థ ఆర్‌ఎస్‌ఎస్ అని మానవ వికాస వేదిక రాష్ట్ర అధ్యక్షులు బి సాంబ శివరావు అన్నారు. ఆదివారం హుజూర్ నగర్ పట్టణంలోని ప్రజా భవన్ టౌన్ హాల్లో మానవ వికాస వేదిక సూర్యాపేట జిల్లా శాఖ ఆధ్వ ర్యంలో నిర్వహించిన మానవ వాద అధ్యయన తరగ తులలో భాగంగా హిందూ జాతీయ వాదం ఆర్‌ఎస్‌ఎస్ అనే అంశంపై ఆయన మాట్లా డుతూ భారత దేశానికి స్వాతం త్రం తేవడమే కాకుండా హిందూ ముస్లింల ఐక్యత కోసం కృషి చేసిన జాతిపిత గాంధీని హత మార్చిన హిందూ జాతీయ వాది నాథూరం గాడ్సే ఆర్ఎస్ ఎస్ సభ్యుడే అన్న విషయం దేశ ప్రజలందరికీ తెలుసు అన్నారు. దేశంలో మరోసారి సనాతన ధర్మం పేరిట దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయి పై న్యాయ వాది దాడి చేయడం తీవ్ర జాతీయవాద భావజాలా నికి నిదర్శనం అన్నా రు. కేంద్రంలోని బిజెపి పాలనలో హిందూ అతి తీవ్ర జాతీయవాద శక్తులు రెచ్చిపో తున్నాయటానికి ఇంతక న్నా నిదర్శ నం మరొకటి అవసరం లేదు అన్నారు. మానవ వికాస వేదిక రాష్ట్ర ప్రధాన పివి దుర్గాప్రసాద్ జీవం పరిణామం అనే అంశంపై మాట్లాడగా, మత సంస్కృతి మానవ వాదం అనే అంశంపై రాష్ట్ర అధ్యక్షులు తుమ్మ భాస్కర్ ప్రసంగించారు. అలాగే భారత రాజ్యాంగం విలు వల పరిరక్షణ అనే అంశంపై డి హనుమంత రావు మాట్లాడారు. ఈ కార్యక్ర మంలో పుట్టపాక అంజయ్య, గూడా నరసింహా రా వు, జక్కు ల వెంకటేశ్వర్లు, కంభంపాటి అంజయ్య, కడారు సైదులు, శివ రామయ్య పాల్గొన్నారు.

# ఐఐటి విద్యార్థినికి లక్ష 12 వేల500 రూపాయల ఆర్థిక సహాయం



**కారేపల్లి అక్టోబర్ 19 ప్రభాతవార్త**

నిరుపేద ఆదివాసి విద్యార్థిని చీమల దేవకి నందన్ కి గుజరాత్ లో ఐఐటి సీటు వచ్చిన క్రమంలో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా గోండ్వానా ఫౌండేషన్, ఆదివాసి విద్యా సహాయ కేంద్రం ద్వారా సేకరించిన లక్ష ఒక్క వెయ్యి 116 ,ఆదివాసి ఉద్యోగుల సంక్షేమ పరిషత్ 12500 రూపాయలను ఆదివారం తుడుం దెబ్బ నేతలు అందజేశారు.భద్రాద్రి జిల్లా ఇల్లందు మండలం ఒడ్డుగూడెం గ్రామంలోని నిరుపేద ఆదివాసి చీమల సైదులు కుమార్తె దేవకి నందన ఐఐటి లో సీటు సాధించారు. వారి కుటుంబ పరిస్థితులను అర్థం చేసుకున్న స్థానిక తుడుం దెబ్బ నేతలు, గోండ్వానా ఫౌండేషన్, ఆదివాసి విద్యా సహాయ కేంద్రం ద్వారా సేకరించిన ఒక లక్ష ఒక వెయ్యి 116 రూపాయలుఆదివాసి ఉద్యోగుల సంక్షేమ పరిషత్ (2013 పోలీస్ శాఖ) సేకరించిన 12,500 విద్యార్థిని దేవకీ నందన్ కు అందజేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగానేతలు మాట్లాడుతూ ఐటీడీఏ పీవోలు నిరుపేద ఆదివాసి కుటుంబాల నుండి ఉన్నత చదువులు చదివే ఆదివాసి విద్యార్థులకు, సంస్థ ద్వారా ప్రత్యేక బడ్జెట్ కేటాయించి అడ్మిషన్ పొందిన వెంటనే ఫీజులు చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. తమకు ఆర్థిక సహాయం అందజేసిన ఆదివాసిగౌరవ ఆర్థిక దాతలుకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలుతెలియజేశారు.ఈకార్యక్రమంలోతుడుం దెబ్బనేతలు,ముక్తిరాజకోడంవెంకటేశ్వర్లపోదేం రామ్మూర్తి రాష్ట్ర కార్యదర్శులు,భద్రాద్రి జిల్లా తుడుందెబ్బ కార్యదర్శి, మోకాళ్ళ సతీష్ కుమార్ సింగరేణి మండలఅధ్యక్షులపులసంభద్రం తుడుం దెబ్బ గేయ రచయిత జబ్బా రామమూర్తి ఆదివాసి సంఘం ఉద్యోగ సంఘం నాయకులు పూనం సారయ్య , ఎట్టి పూర్ణచందర్ రావు గ్రామ పెద్దలు ఈసంఈరన్నకుంజ రామనాథం, బొర్ర వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# గాదెపాడు బస్సును పునః ప్రారంభించాలని వినతి




**కారేపల్లి: అక్టోబర్ 19 ప్రభాతవార్త**

ఖమ్మం నుండి వయా ఊట్కూరు మీదుగా కారేపల్లి మండల కేంద్రంలోని గాదెపాడుకు ఆర్టీసీ బస్సును పునః ప్రారంభించాలని ఈ ప్రాంత వాసులు కోరుతున్నారు. గాదెపాడు, ఒడ్డుగూడెం, చర్లపల్లి ,మాణిక్యారం, రూప్లా తండ ,గుడి తండా, ఎర్రబోడు, గ్రామాల నుండి వయా ఊటుకూరు, కామేపల్లి గ్రామాల మీదుగా ఖమ్మం ఇల్లందు ప్రధాన రహదారిని కలుపుతూ వెళ్లే గాదెపాడు బస్సును ఆర్టీసీ అధికారులు మూడు నెలల క్రితం నిలిపివేశారు. ఈ గ్రామాల నుండి అనునిత్యం ఉద్యోగులు, విద్యార్థులు, వ్యాపారులు, ఇంకా ఎంతో మంది ప్రజలు ఖమ్మం జిల్లా కేంద్రానికి తమ తమ పనుల నిమిత్తం వెళుతుంటారు. ఉదయం ఒకసారి గాదెపాడు వచ్చి, తిరిగి వెళ్లే ఈ బస్సు, సాయంత్రం ఐదున్నర గంటలకు ఖమ్మం నుండి బయలుదేరి ఏడు గంటలకు గాదెపాడు చేరుకొని తిరిగి రాత్రి ఖమ్మం వెళ్ళిపోతుంది. అయితే ఉదయం వేళ తమ పనులు చక్కబెట్టుకొని, రాత్రివేళ తిరిగి బస్సుకు వచ్చే ప్రయాణికులు తమ గ్రామాలకు బస్సు రాకపోవడంతో నానా ఇబ్బందులు పడుతున్నారు. ఈ గ్రామాలకు ఇప్పటికీ సరైన రవాణా సౌకర్యాలు లేకపోవడంతో, ఉన్న ఒకటి అరకొరా ఆటోలు సైతం సమయానికి రాకపోవడంతో ముఖ్యంగా ఈ వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల బారిన పడిన ఆసుపత్రికి వెళ్లాల్సిన వృద్ధుల ,రోగుల, స్త్రీల సమస్యలు వర్ణనాతీతం. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు స్పందించి, గాదెపాడు వయా ఊటుకూరు బస్సును తిరిగి ప్రారంభించాలని ప్రయాణికులు కోరుతున్నారు. ఈ విషయమై ఖమ్మం డిపో మేనేజర్ ను సంప్రదించగా ఈ రూట్ లో నడుస్తున్న బస్సుకు సంబంధించిన టెండర్ కాలం అయిపోయిందని, నూతనంగా టెండర్ ను పిలిచి త్వరల

# పంటలకు మద్దతు ధర కల్పించాలి



**కారేపల్లి అక్టోబర్ 19 ప్రభాతవార్త**

ఆకాల వర్షాలు, చీడ పీడలను తట్టుకోని రైతు చేతికి పంట వస్తున్న దశలో రైతు మద్దతు ధర అందించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు అన్నారు. సీపీఐ(ఎం), తెలంగాణ రైతు సంఘం బృందాలు ఆధ్వర్యంలో ఆదివారం కారేపల్లి మండలం మాణిక్యారం, ఎర్రబోడు గ్రామాల్లో పంటలను పరిశీలించాయి. అధిక వర్షాలతో పత్తి పంట ఎదుగుదల లేక, గిట్టబారి పోవటం, పత్తికాయ నల్లబడటంను వారు పరిశీలించారు. వరి పోలాలు చీడపీడలతో తాలు అధికంగా కనిపిస్తుందని రైతులు సీపీఐ(ఎం) నేతలకు వివరించారు. అధిక వర్షాలతో పెసర పంట చేతికి రాకుండా పోయిందనిరైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ వాతావరణ పరిస్థితి సరిగా లేక పంటలు రక్షి ంచుకోవటానికి రైతులు అవస్థలు పడ్డారన్నారు. యూరియా కొరతతో రైతుకు పంట పెట్టుబడి విపరీతంగా పెరిగిందన్నారు. రైతుకు గిట్టుబాటు కావాలంటే పత్తి కొనుగోలు సీసీఐ కేంద్రాలను జరిపించి రైతులకు మద్దతు ధర అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కారేపల్లిలో వెంటనే సీసీఐ కేంద్రాన్ని తెరిచి మద్దతు ధర రూ.7710తో కొనుగోలు ప్రారంభించాలన్నారు. అధిక వర్షాలతో పంటలు నష్టపోయాయని వాటిని అంచనా వేసిన ప్రభుత్వం పరిహారం ఇవ్వటంలో జాప్యం చేస్తుందన్నారు. పంట నష్టపోయినరైతులను ఆదుకోవాలని కోరారు. యాసంగిలో ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యంకు ఇంతవరకు బోనస్ రైతు ఖాతాలలో జమ చేయలేదన్నారు. వచ్చే రబీకి సంబంధించి వెంటనే రైతు భరోసా పైకాన్ని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) వైరా డివిజన్ కమిటీ సభ్యులు వజ్జా రామారావు, మండల కమిటీ సభ్యులు పోతర్ల నాగేశ్వరరావు, నాయకులు కరపటి సీతారాములు, కుర్సం శ్రీను, బొజెడ్ల గోవిందరావు, వల్లపు లింగయ్య, కరపటి లక్ష్మయ్య, పాయం ఎర్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఐద్వా జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

**కొణిజర్ల అక్టోబర్ 19 ప్రభాతవార్త:**

ఐద్వా జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షురాలు మెరుగు రమణ,కోరారు. ఆదివారం తనికెళ్ళ గ్రామంలో విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రమణ మాట్లాడుతూ ఐద్వా 14 వ జాతీయ మహాసభలు 2026 జనవరి 25 వ తేదీ నుంచి 28 తేదీ వరకు జరుగుతున్నాయని, తెలంగాణ రాష్ట్రంలో మొదటిసారిగా జరుగుతున్న ఐద్వా జాతీయ మహాసభలకు రాష్ట్ర రాజధాని హైదరాబాద్ వేదిక కానుందని తెలిపారు. దేశ నలుమూలల నుండి ఐద్వా జాతీయ మహాసభలకు 1000 మంది ప్రతినిధులు హాజరవుతున్నారని, ఐద్వా ఆలిండియా ప్యాట్రన్ బృందా కారత్ తోపాటు అధ్యక్ష, కార్యదర్శులు శ్రీమతి టీచర్, మరియం దావలే, కోశాధికారి ఎస్ పుణ్యవతి ఉపాధ్యక్షురాలు సుధాసుందర రామన్ హాజరవుతున్నారని తెలిపారు. శ్రేయోభిలాషులు పెద్దలు, ప్రజలందరూ ఆర్థిక, హార్దిక సహాయ సహకారాలు అందించాలని ఐద్వా జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా వైరా డివిజన్ కార్యదర్శి గుడిమెట్ల రజిత, వైరా డివిజన్ నాయకురాల్లు తాత పద్మ, తాళ్ళపల్లి విజయ, పెద్దమల్ల పద్మతిలకం,సైదాబి తదితరులు పాల్గొన్నారు.

## కామేపల్లి నూతన ఎస్సై శ్రీకాంత్ నుకలిసిన మాజీ సర్పంచ్ భట్టు

**కామేపల్లి, అక్టోబర్ 19 ప్రభాతవార్త:**

కామేపల్లి నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన పి.శ్రీకాంత్ ను జోగ్గూడెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ లు భట్టు శంకర్ నాయక్,జర్పల భగవాన్, జర్పల రామోజీ ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా శాలువా కప్పి సత్కరించారు.ఈ కార్యక్ర మంలో భూక్యా మోతీలాల్,భూక్యా దాదా,జరపల మోతీలాల్,జరపల సెట్రామ్,జరపల బాలు,భట్టు శ్రీనివాస్, భట్టు సక్రు,నూనావత్ నందు,మలోత్ నరసింహ,ధారావత్ కిషన్,జరపల ఉద య్,ధారావత్ రాములు,భట్టు సీతారాము లు,భట్టు శంకర్(బిచ్చ),జరపల రాంసింగ్,జరపల లక్ష్మణ్,లకావత్ రాజేష్,జర పల ఈరు తదితరులు పాల్గొన్నారు.




## సీపీఐ శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయండి

**ఏన్కూరు,అక్టోబరు19,ప్రభాత వార్త :**




సీపీఐ శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన ఏనుకూరులో భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ మండల కార్యవర్గ సమావేశం స్థానిక గోరంట్ల సత్యం ఇంటివద్ద జిల్లా సమితి స భ్యులు అమరనేని వీరభద్రం అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భముగా దండి సురేష్ మాట్లాడుతూ..భారత కమ్యూనిస్ట్ పార్టీ దేశంలో ఏర్పడి 100 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా డిసెంబర్ 26 న ఖమ్మం లో లక్షలాది మంది తో బహిరంగ సభ జరుగుతుందని..దేశంలోని అన్ని రాష్ట్రాల ప్రజలతో పా టు అంతర్జాతీయంగా 30 దేశాల కమ్యూనిస్టు పార్టీ నాయకులు పాల్గొంటున్నారని దానికి ఏన్కూరు నుండి భారీ ఎత్తుగా కదిలి రావాలని ఆయన కార్యకర్తలకు..అభి మానుల కు పిలుపు నిచ్చారు.దేశంలో ఏ పార్టీకి లేని ఘనమైనా చరిత్ర సీపీఐకి మా త్రమే ఉందని..దాని వారసులుగా ప్రజల పక్షాన ప్రజా పోరాటాలను నిర్వహించాలనీ ఆయన అన్నారు.దేశంలో అధికారంలో మత తత్వ శక్తులు ప్రజల మధ్య విద్వేషా లు రెచ్చగొట్టి ప్రజలను విచ్ఛిన్నం చేసి రాజకీయంగా వాడుకుంటూ పెద ప్రజలకు సంక్షేమ పథకాలను దూరం చేస్తుందన్నారు.ప్రజాసంపదను కార్పొరేట్ కంపెనీలకు కట్టబెడుతూ.. ప్రభుత్వ రంగ సంస్థలను మూసివేస్తు లక్షలాది మంది ఉద్యోగులను తీసివేస్తున్నారా న్నారు.కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలగా ప్రజల మధ్య.. ప్రజల కోస ము ప్రజలతో సం ఘటిత పోరాటాలను నిర్వహించాలన్నారుఈ సమావేశంలో ని యోజక వర్గ కార్య దర్శి యర్రాబాబు,మండల కార్యదర్శి జాగర్లమూడి రంజిత్ కు మార్,జిల్లా సమితి సభ్యులు తెప్పల సత్యం,మండల కార్యవర్గ సభ్యులు మడినేని వెంకన్న,పొన్నం రాంబాబు,తాళ్లూరి రమణ,మల్లెంపాటి కోటేశ్వర రావు,యల్లయ్య, మంకెన కృష్ణ,రమేష్,బసవయ్య,సంపత్ ు పాల్గొన్నారు.

## నూతన అంబులెన్స్ సర్వీస్ ను ప్రారంభించిన ఎస్సై



**వైరా అక్టోబర్ 19 (ప్రభాత వార్త)**

ఆదివారం వైరా పట్టణంలో సహాయ హస్తం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫ్రీ అంబులెన్స్ సర్వీస్ను వైరా ఎస్సై పుష్పాల రామారావు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యము వైరా మండల ప్రజలకు అత్యవసరం అంబులెన్స్ సౌకర్యం సహాయ హస్తం ఫౌండేషన్ ద్వారా ఫ్రీ సర్వీస్ 24 గంటలు అందుబాటులో ఉంటుంది.ఈ కార్యక్రమంలో జ్వాలా పుల్లారావు ఫౌండేషన్ ప్రెసిడెంట్ కాంపెల్లి అశోక్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ కాంపెల్లి శ్రీను, సెక్రెటరీ మాజీ సర్పంచ్ ఇలారపు వాసు, కోశాధికారి వేల్పుల కృష్ణయ్య, కార్య నిర్వాహన అధికారులు ఇండ్ల సురేష్ ,కాంపల్లి రాజేష్, ఇలారపు సంగమేశ్వర రావు మరియు చంగల నాగరాజు, ఎండ్రాతి ఉపేందర్ , మిద్దె నరేందర్ కొండ తదితరులు పాల్గొన్నారు.



# గొర్రెల కాపరుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలం

## -జిఎంపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాడబోయిన లింగయ్య

నర్సంపేట, అక్టోబర్ 19, ప్రభాతవార్త




గొల్లకురుమల, గొర్ల కాపరుల సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయాని తెలంగాణ గొర్రెలు,మేకల పెంపకందార్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాడబోయిన లింగయ్య అన్నారు. ఆదివారం వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణ పట్టణ కేంద్రంలోని ప్రజాసంఘాల కార్యాలయంలో గొర్రెలు మేకల పెంపకందార్ల సంఘం వరంగల్ జిల్లా కమిటీ సమావేశం జిల్లా గౌరవ అధ్యక్షులు చల్ల మల్లయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిఎంపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కడబోయిన లింగయ్య హాజరై మాట్లాడుతూ మన సంఘం పోరాట ఫలితంగా గొర్రెలకు మేకలకు సంవత్సరానికి మూడుసార్లు నట్టల మందు పంపిణీ జరిగిందని, గత రెండు సంవత్సరాలుగా నట్టల మందు పంపిణీ చేయకుండా ప్రభుత్వం వ్యవహరించడం సిగ్గుచేటని ఆయన అన్నారు, స్థానిక వెటర్నరీ హాస్పిటల్‌లో సరైన మందులు లేక మూగజీవాల పెంపకం దారులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని ఆయన అన్నారు. గ్రామాలలో సరైన వెటర్నరీ సిబ్బంది లేక మూగజీవాలకు సరైన వైద్యం అందక మూగజీవాలు చనిపోతున్నాయని, మూగజీవాల పెంపకం దారులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన అన్నారు, గొల్లకురుమలు దేశ సంపదను పెంచడంలో ప్రత్యక్షంగాను, పరోక్షంగానూ కృషి చేస్తున్నారని ఆయన అన్నారు, మాంస ఉత్పత్తుల్లో, భూసారము పెంచడంలో గొర్రెల మేకల పెంపకం దారులు కీలక పాత్ర పోషిస్తున్నారని ఆయన అన్నారు, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే గొల్ల కురుమలకు గొర్రెల పంపిణీలో భాగంగా రెండు లక్ష రూపాయలు నగదు బదిలీ చేస్తానని హామీ ఇచ్చి మొఖం చాటేసిందని ఆయన మండిపడ్డారు, ప్రమాదంలో చనిపోయిన గొల్లకురుమలకు 10 లక్షల ఎక్స్ షియా ఇవ్వాలని, ప్రతి గ్రామంలో వెటర్నరీ హాస్పిటల్ ఏర్పాటు చేసి, ఖాళీగా ఉన్న వెటర్నరీ పోస్టులను భర్తీ చేయాలని, మూగజీవాలకు సరిపడు మందులను అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎన్ ఎల్ ఎం స్కీం ద్వారా గొల్లకురుమలకు ఎలాంటి షరతులు లేకుండా లబ్ధి చేకూర్చాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, హక్కులకై గొల్లకురుమలు వృత్తిదారులు ఐక్యంగా ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పరికి మధుకర్, జిల్లా కమిటీ సభ్యులు జక్కుల మల్లేష్, రాజులపాటి సూరయ్య, జక్క రవి, పేర్ల రాజకుమార్, నాంచారి కుమారస్వామి, బుస రాజు, జక్క వెంకన్న, బోయిని నాగరాజు, గజ్జి కుమారి, గాదం సమ్మయ్య, నాన్నబోయిన కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.




## పేదలకు నిత్యవసరాలు పంపిణీ

కల్లూరు, అక్టోబర్ 19, ప్రభాతవార్త:




కల్లూరు స్ఫూర్తి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో పేదలకు నిత్యవసరాలను భూపాలపల్లి డి పి ఆర్ ఓ శ్రీనివాసరావు, మహబూబాబాద్ జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జినుగు మరియన్న చేతుల మీదుగా కల్లూరు లోనిపేదలకు నిత్యవసరాలు ఆదివారం పంపిణీ చేశారు. వక్తలు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్ఫూర్తి ఫౌండేషన్ వారు పేదలకు నిత్యవసరాల తోపాటు దుస్తులు,పేద విద్యార్థులకు చదువు కునేందుకు ఆర్థికమైన సహాయాలు చేస్తుండటం పట్ల ప్రజలు వారి సంస్థను యాజమాన్యాన్ని ప్రతినిధులను అభినందిస్తున్నారు.

## బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షునిగా నర్సయ్య గౌడ్

చెన్నారావుపేట, అక్టోబర్ 19, ప్రభాతవార్త



చెన్నారావుపేట బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షునిగా తాళ్ళపెల్లి నర్సయ్య గౌడ్‌ను, ఉపాధ్యక్షునిగా కుండె కుమారస్వామి కురుమలను వరంగల్ జిల్లా అధ్యక్షులు, నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ ద్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ సమక్షంలో చెన్నారావుపేట మండల అధ్యక్షులు బర్ల యాకయ్య నియమించారు. ఈ సందర్భంగా ద్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ జనాభాలో 60శాతం ఉన్న మనం 42శాతం రిజర్వేషన్లకు కూడా అగ్రకులాలకు చెందిన వారు హైకోర్టు లో పిటిషన్ వేసి అడ్డుకోవడం ఎంత వరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా బీసీ కులాలకు చెందిన వారు బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ల విషయాన్ని గ్రహించక పోతే విద్య, ఉద్యోగాలతో పాటు రాజకీయంగా ప్రమాదం పొంచి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా బీసీ లు స్పందించి బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 42 శాతం రిజర్వేషన్లను సాధించే పోరాటంలో గ్రామాల వారీగా బీసీలు భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు చెన్నూరి రవి, ముదిరాజ్, జిల్లా కార్యదర్శి సంగెం రమేష్, మండల అధ్యక్షుడు బర్ల యాకయ్య, మండల మహిళా అధ్యక్షురాలు బండి విజయ, చెన్నారావుపేట గ్రామ మహిళా అధ్యక్షురాలు ముంజ లక్షీ ృ, మహిళా ప్రధాన కార్యదర్శి కారుపోతుల శ్రీదేవిలు పాల్గొన్నారు.

## పీసీసీ అధ్యక్షులదే పార్టీలో క్రియా శీలక పాత్ర

నర్సంపేట, అక్టోబర్ 19, ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి జిల్లా పార్టీ అధ్యక్షులదే కీలక పాత్ర ఉంటుందని ఏఐసిసి పరిశీలకులు నవజోత్‌పట్నాయక్, ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిలు అన్నారు. సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం పట్టణంలోని సిటిజన్ క్లబ్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి పట్నాయక్, ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిలు మాట్లాడుతూ రాష్ట్రంలో టిపిసిసి ఆధ్వర్యంలో ప్రతి జిల్లాకు పార్టీ అధ్యక్షులను ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. ఎవరైతే పార్టీకి సేవలు అందించారో అలాంటి వారిని గుర్తించి ఎన్నిక చేయాల్సి ఉంటుందన్నారు. పార్టీ కోసం పనిచేసే వారికి ప్రాధాన్యత ఉంటుందని నిబద్దతత క్రమశిక్షణ కలిగి ఉన్న వారిని ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఎన్నికైన జిల్లా అధ్యక్షులు పార్టీలో ఉన్న ప్రతి ఒక్కరిని చిన్నా పెద్దా తేడా లేకుండా సమన్వయం చేసుకుంటూ పార్టీ అభివృద్ధికి తోడ్పడాలన్నారు.



2014లో కాంగ్రెస్ అధిష్టానం టిక్కెట్ ఇవ్వకున్నా స్వాతంత్ర్య అభ్యర్థిగా పోటిచేసి గెలిచిన అనంతరం తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యే మాధవరెడ్డిని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకో వాలని పట్నాయక్ కొనియాడారు. పార్టీలో సంస్థాగత నిర్మాణ ఎన్నికలు జరపడం శుభపరిణామమని ప్రతి నాయకుడు తన అభిప్రాయం తెలిపే అవకాశం దొరుకుతుందన్నారు. పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఇంటిగ్రేటెడ్ మోడల్ సబ్ కలెక్టర్ కార్యాలయం ఏర్పాటుకు ప్రతిపాదన

కల్లూరు, అక్టోబర్ 19, ప్రభాతవార్త:



కల్లూరు లోని ఎన్ఎస్పి ఆవరణలో ఇంటిగ్రేటెడ్ మోడల్ సబ్ కలెక్టర్ కార్యాలయం నివాస గృహాలు ఏర్పాటుకు నిర్మాణానికి మంత్రి తుమ్మల ఆలోచనకు కొత్త రూపు. ఎన్ఎస్పి ఆవరణలో పది ఎకరాలు స్థలంలో 49 కోట్లతో ప్రతిపాదనలు చేయగా మంత్రి తుమ్మలకు ప్రతిపాదన అందించిన సబ్ కలెక్టర్ క్యాంపు కార్యాలయాలు తోపాటు రెసిడెన్స్ నిర్మాణానికి కూడా 250 కోట్లు ప్రజలకు మెరుగైన పరిపాలన అందించే దిశగా సంకల్పంతో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవులు తుమ్మలకు మ్యాప్ తో వివరించినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ మేరకు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ కు మంత్రి కీలకమైన ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆలోచనలతో అన్ని హంగులతో కొత్త ఇంటిగ్రేటెడ్ మోడల్ సబ్ కలెక్టర్ కార్యాలయం త్వరలో దిద్దుకోనుంది. కల్లూరు సబ్ కలెక్టర్ వేదికగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఒకే చోట కొలువుదీరనున్నాయి. అన్ని ప్రభుత్వ శాఖలలో ప్రజలకు సమగ్ర సేవలు సమర్థవంతమైన పరిపాలన అందించాలని ఉద్దేశంతో ఈ సబ్ కలెక్టరేట్ ను నిర్మించేందుకు ప్రణాళికలను సీఎం రేవంత్ రెడ్డి ని కలిసి ఆమోదం కోరనున్నట్లు తుమ్మల తెలిపారు. అదేవిధంగా ఎన్ఎస్పి స్థలాలు ఆక్రమణ చెరువుల ఆక్రమణలపై గ్రామ రాశి భూములపై ప్రత్యేక దృష్టి సారించి రక్షణకు చర్యలు చేపట్టాలని మంత్రి తుమ్మల ఆదేశించారు.

## దీపావళి జ్ఞాన జ్యోతి వెలుగులు ప్రతి ఇంట్లో వెలగాలి

నర్సంపేట, అక్టోబర్ 19, ప్రభాతవార్త



దీపావళి పండుగను పురస్కరించుకుని త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక మహబూబాబాద్ కమిటీ సభ్యుల వారి ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని మహేశ్వరం గ్రామంలో ప్రచార వాహనం ద్వారా త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం చేశారు. ఈ సందర్భంగా హిదు జ్ఞాన వేదిక సభ్యులు దీపావళి గురించి మాట్లాడుతూ గురువు తన జ్ఞానాగ్ని తో శిష్యుల తలలో జ్ఞాన జ్యోతి వెలిగించి యోగ మార్గంలో నడిపిస్తాడు అనుటకు గుర్తుగా దీపావళి రోజున ఇంట్లో దీపాలు వెలిగించాలని అలాగే శరీరం బయట అంతటా విశ్వాన్ని నడిపే పరమాత్మ శక్తి ఉంది అనేందుకు గుర్తింపుగా ఇంటి బయట కూడా దీపావళి రోజు దీపాలు వెలిగించాలని తెలిపారు. మనం నివసించే ఇల్లును మానవ శరీరంతో పోలిస్తే, ఇంటి లోపల దీపాలు వెలిగించడం అనేది జ్ఞానాగ్నికి గుర్తు అని, ఇంటి బయట దీపాలు వెలిగించడం పరమాత్మ శక్తికి సంబంధించిన గుర్తుగా ఉందన్నారు. ఇదే దీపాలు వెలిగించే దీపావళి పండుగ లోని నిజమైన రహస్యము. అర్థం తెలుసుకుని ఆచరిస్తే అది జ్ఞాన సాంప్రదాయంగా మారుతుంది అన్నారు. ఈకార్యక్రమంలో త్రైతసిద్ధాంతంప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక మహబూబాబాద్ కమిటీ అధ్యక్షురాలు, సభ్యులు కృష్ణవేణి, కృష్ణ, సుజాత కాళయుక్తి , ఈశ్వర్,వంశీ, కృష్ణవేణి, రజిత, లలిత, సుష్మ, సుమలత, హేమలత, వీరలక్ష్మి ృ, హేమ, రజిత, జయసుధ, ధన్విక, రవి, పాపక్క లు పాల్గొన్నారు.

## గోదావరిలో వ్యక్తి గల్లంతు

**వెంకటాపురం, ప్రభాతవార్త:** వెంకటాపురం మండలం అలుబాక గ్రామానికి చెందిన షేక్ పాషా అనే యువ రైతు ఆదివారం మధ్యాహ్నం గోదావరిలో గల్లంతైన ఘటన కలకలం రేపింది. సమాచారం ప్రకారం.. పాషా వ్యవసాయ పనుల నిమిత్తం గోదావరి మధ్యలో ఉన్న లంకకు వెళ్తుండగా లంక కింద ఉన్న మడుగులో లోతు అంచనా వేయక పోవడంతో మునిగిపోయునట్లు తెలుస్తుంది. నీటి ప్రవాహం ఎక్కువగా ఉండటంతో ఆయన బయటకు రాలేకపోయినట్లు స్థానికులు పేర్కొంటున్నారు. ఈ ఘటనను గమనించిన స్థానికులు నాటు పడవల సహాయంతో గాలింపు చర్యలు ప్రారంభించారు. అయితే ఇప్పటివరకు పాషా ఆచూకీ తెలియరాలేదు. పోలీసులు, రెవెన్యూ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరిస్తున్నారు. కాగా, అతనికి భార్య ఇద్దరు కూతుర్లు ఉన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలపై విస్తృతంగా ప్రచారం చేయాలి

*నేలకొండపల్లి, అక్టోబర్ 19 ప్రభాతవార్త:*
కేంద్ర బిజేపి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల పై క్షేత్ర స్థాయిలో బిజేపి శ్రేణులు విస్తృతంగా ప్రచారం చేయాలని నేలకొండపల్లి మండల బిజేపి పార్టీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ పిలుపు నిచ్చారు. ఆదివారం కొత్తకొత్తూరు గ్రామం నందు మండల బిజేపి పార్టీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పైనంపల్లి గ్రామానికి చెందిన తంగెళ్ల సతీష్ ను బిజేపి మండల యువ మోర్చా అధ్యక్షుడుగా మండల బిజేపి పార్టీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ నియమించారు. ఈ మేరకు నియామకపు



పత్రంను అందజేశారు. ఈ సందర్భంగా పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ బిజేపి పార్టీ బలోపేతంలో యువ మోర్చా కీలకంగా పని చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యాలను ప్రజలకు వివరించాలని ఆయన చెప్పారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు బిజేపి శ్రేణులు సిద్ధంగాఉండాలని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో బిజేపి జిల్లా నాయకులు మన్నె కృష్ణారావు, బిజేపి మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు షేక్. షరీఫుద్దీన్, నేలకొండపల్లి మండల బిజేపి ప్రధాన కార్యదర్శులు మల్లెబోయిన గోవిందరావు, బాజా రామకృష్ణ, నాయకులు పురాణం దివాకర్, కొండా హర్షవర్ధన్, సయ్యద్ మోహినుద్దీన్, కల్యాణం నాగేశ్వరరావు, పిట్టల సూరిబాబు, కందరబోయిన గోపి, దేశబోయిన వేణుబాంబు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.




## దీపావళి పండుగను ప్రజలు సంతోషంగా జరుపుకోవాలి

### టపాసులు కాల్చటంలో జాగ్రత్తలు తీసుకోవాలి

*నేలకొండపల్లి, అక్టోబర్ 19 ప్రభాతవార్త:*



దీపావళి పండుగను ప్రజలు సంతోషంగా జరుపుకోవాలని 108 సర్వీస్ లఉమ్మడి ఖమ్మం జిల్లా మేనేజర్ పి.శివకుమార్ వెల్లడించారు. ఆదివారం నేలకొండపల్లి నందు 108 వాహానంను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా శివకుమార్ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రతీ ఏడాది దీపావళి సందర్భంగా టపాసులు కాల్చే సమయంలో చాలా మంది ఆజాగ్రత్తగా ఉంటున్నారని అన్నారు. దీని వలన ప్రమాదాల బారిన పడుతున్నారని అన్నారు. చిన్న పిల్లలు టపాసులు కాల్చే సమయంలో పెద్దలు తప్పకుండా దగ్గర ఉండి వారిని గమనిస్తూ ఉండాలని సూచించారు. వదులుగా ఉండే దుస్తులను ధరించాలన్నారు. బాంబులు కాల్చే సమయంలో చెప్పులు ధరించాలని సూచించారు. కళ్లజోడు, మాస్క్. పెటుకోవాలని అన్నారు. అదే విధంగా పండుగ సమయంలో మద్యం తాగి వాహానాలు నడిపి ప్రమాదాలకు గురి అవుతున్నారని అన్నారు.ప్రతీ ఏటా ప్రమాదాల బారిన పడేవారి సంఖ్య ఎక్కువగా పెరుగుతుందని అన్నారు. పండుగను కుటుంబ సభ్యులతో సంతోషంగా జరుపుకోవాలన్నారు. అత్యవసర సమయంలో 108 సేవలను వినియోగించుకోవాలని ఆయన చెప్పారు. 108 సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని ఆయన తెలిపారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

## 20 ఏళ్లకు కలుసుకున్న అలనాటి మిత్రులు

*కూసుమంచి, అక్టోబర్ 19 (ప్రభాతవార్త) :*
మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2000 నుండి 2005వ సంవత్సరంలో 10వ తరగతి వరకు చదువుకున్న విద్యార్థులు స్థానిక పాఠశాలలో ఆదివారం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత వారితో పాటు చదువుకొని మృతి చెందిన విద్యార్థులకు, ఉపాధ్యాయులకు సంతాప సూచకంగా రెండు నిమిషాల పాటు మౌనం పాటించి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు గత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. 20 సంవత్సరాల తర్వాత కలవడంతో చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. వివిధ రంగాలు, ఉద్యోగాలు, వ్యాపారాలు, ఇతర రంగాల్లో స్థిరపడిన అలనాటి మిత్రులంతా ఒకచోట చేరి పాత జ్ఞాపకాలను నెమరు వేసుకొని ఆనందంలో మునిగిపోయారు. ఈ సందర్భంగా ఒకరినొకరు



ఆప్యాయంగా పలకరించుకొని ఆటపాటలతో, సాంస్కృతిక కార్యక్రమాలతో ఆనందంగా గడిపారు. అనంతరం తమకు విద్య నేర్పిన గురువులకు శాలువాలతో సన్మానించి మెమొంటో అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తాజా పరిస్థితులను, కుటుంబ వివరాలను సభా వేదికగా పంచుకున్నారు. అనంతరం విద్యార్థులను క్లాస్ రూమ్ లో కూర్చోబెట్టి ఉపాధ్యాయులు పాఠాలు చెప్పి గత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులు సహపంక్తి భోజనాలు చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామానుజాచార్యులు, ఆశ, సత్తార్ బేగం, రవి, సురేందర్ రెడ్డి, నరసింహారావు, స్కూల్ అటెండర్ రమేష్, విద్యార్థులు బానోతు కృష్ణ, దామల రాజు, అర్వపల్లి నరేష్, నాగేశ్వరరావు, పడిశాల వినయ్, దామల్ల నరేష్, సతీష్, స్వామి, పిడియాల రామ్, లక్ష్ మణ్ స్వరూప, సునీత, రజిని, రేణుకా, స్రవంతి, ధనలక్ష్మి ్మ, ఉమ, భవాని, అనూష, శారద, కీర్తి, ప్రత్యూష, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనును పరామర్శించిన మంత్రి తుమ్మల



*కూసుమంచి, అక్టోబర్ 19 (ప్రభాతవార్త) :*
కూసుమంచి మండలం మునిగేపల్లి గ్రామంలో కాంగ్రెస్ నాయకులు రామా శ్రీనివాసరావు ను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం పరామర్శించారు. శ్రీను తల్లి కళావతి ఇటీవల మృతి చెందారు. ఈ సందర్భంగా కళావతి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, పీసీసీ కార్యదర్శి మద్దినేని బేబి స్వర్ణకుమారి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ప్రజలకు సుశీలమ్మ ఫౌండేషన్ అండగా ఉంటుంది: కోమటిరెడ్డి

*మర్రిగూడ,19అక్టోబర్,ప్రభాతవార్త:*
కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ మునుగోడు ప్రజలందరికీ విద్య,వైద్యంతోపాటు ఏ సమస్య ఉన్నా పరిష్కరించడానికి సిద్ధంగా ఉందని మునుగోడు శాసనసభ్యుడు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు.మర్రిగూడ మండల కేంద్రంలో ఫౌండేషన్ ఆధ్వర్యంలో కస్తూరిబా బాలికల పాఠశాలలో రూ.1కోటి 50లక్షల సొంత నిధులతో నిర్మించిన మౌలిక సదుపాయాలను ఆదివారం ఆయన ఫౌండేషన్ చైర్మన్,తన సతీమణి అయిన కోమటిరెడ్డి లక్ష్మితో కలిసి ప్రారంభించారు.కెజీబివీలో విద్యార్థినిల సౌకర్యంకోసం 9నూతన తరగతి గదులు,36బాత్రూంలు,రెండు ఎకరాల స్థలంలో ప్లేగ్రౌండ్‌వంటి మెరుగౌన మౌలిక సదుపాయాలను వారు కల్పించారు.తమ సొంత నిధులతో అత్యాధునిక హంగులతో నిర్మించిన భవనాల ప్రారంభోత్సవానికి విచ్చేసిన రాజగోపాల్‌రెడ్డి దంపతులను పాఠశాల విద్యార్థినిలు, సిబ్బంది ఘన స్వాగతం పలికారు.రాజగోపాల్‌రెడ్డి దంపతులు విద్యార్థినిలకు స్వయంగా వడ్డించి,సహపంక్తి






భోజనం చేశారు.అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో ఉన్న 18 రెసిడెన్సియల్ పాఠశాలలో ఉన్న సమస్యలను కూడా పరిష్కరిస్తామని తెలిపారు.విద్యార్థులు కష్టపడి తల్లిదండ్రులకు,పాఠశాలకు పేరుతేవాలని అన్నారు.ఫౌండేషన్ ద్వారా ఎంతోమంది తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలకు పోస్ట్ ఆఫీస్‌లో లక్ష రూపాయలను డిపాజిట్ చేస్తూ వారిని ఆదుకుంటున్నామని,.అంతేకాకుండా కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ పేరుమీద ఉచిత కంటి వైద్యశిభిరాలు నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు.కస్తూరిబా పాఠశాలలో బాలికలు సరైన వసతులు లేక ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకుని మౌలిక సదుపాయాలు కల్పించినట్లు తెలిపారు.పాఠశాలలో సిబ్బంది అతి తక్కువ వేతనాలతో పని చేస్తున్నారని,ప్రభుత్వంతో మాట్లాడి వారి వేతనాల పెంపుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు.వేతనాలు పెంచేవరకు ఫౌండేషన్ ద్వారా ప్రతినెల వారిఖాతాలోకి 5వేల రూపాయల చొప్పున 14మందికి అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు,కార్యకర్తలు,మహిళలు,కస్తూరిబా పాఠశాల ప్రిన్సిపాల్,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మమ్మకు నివాళులు అర్పించిన బిజి క్లెమెంట్

*తిరుమలాయపాలెం, అక్టోబర్ 19 (ప్రభాత వార్త)*



పలు పత్రికలలో సుదీర్ఘకాలం పనిచేసి తిరుమలాయపాలెం ఆర్గాన్ రిపోర్టర్గా విధులు నిర్వహిస్తున్న సుబ్లేడు గ్రామానికి చెందిన కురపాటి విజయ్ తల్లి అనారోగ్యంతో మృతి చెందగా, స్థానికుల ద్వారా సమాచారం తెలుసుకున్న సిపిఐ ఖమ్మం జిల్లా నాయకులు కార్పొరేటర్ బిజి క్లెమెంట్ మాజీ డిప్యూటీ కలెక్టర్ గులగట్టు ఎల్లయ్య, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు చిలకబతిని కనకయ్య ఉపాధ్యాయులు కె.వి రత్నం, జిల్లా కాంగ్రెస్ నాయకులు మందడి ఇజ్రాయిల్ సుబ్లేడు గ్రామంలోని ఆమె నివాసంలో మృతదేహంపై పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కుమారుడు విజయ్ ను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. ఆదివారం మధ్యాహ్నం జరిగిన లక్ష్ మ్మ అంత్యక్రియలలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూరపాటి విజయ్ తో ఉన్న అనుబంధాన్ని పంచుకున్నారు. ఒక దళిత కుటుంబంలో జన్మించిన ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొని ఒక ఉన్నతమైన స్థానాన్ని స్థాపించారని కులమతాలకు అతీతంగా అందరి ప్రేమ అభిమానాలు సంపాదించిన విజయ్ కుమార్ కు మాతృ యోగం కలగడం విచారకరమని వారు తెలిపారు.ఆమె భౌతికాంపై నివాళులర్పించిన వారిలో గండమల్ల సుందర్ రావు తిరుమలాయపాలెం స్థానిక జర్నలిస్టులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కురుమల అభివృద్ధికి నిరంతర కృషి

*యాదగిరిగుట్ట అక్టోబర్, 19,ప్రభాతవార్త:*
కురుమ కులస్తుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. ఆదివారం హైదరాబాదులో జరిగిన రాష్ట్ర సంఘ సమావేశంలో మాట్లాడారు. నాగోల్ లోని బీరప్ప ఫంక్షన్ హాల్లో తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం సమావేశంలో ఎగ్గే మల్లేశం, ప్రభుత్వ విప్ బీర్ల ఐల్లయ్య, క్యామ మల్లేశం, పాల్గొన్నారు. రాష్ట్రంలో కురుమల అభివృద్ధి, పలు అంశాల పై చర్చించారు. అనంతరం కురుమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా క్యామ మల్లేశం, వర్కింగ్ ప్రెసిడెంట్ గా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# టీసీఏ ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా డా. కూరపాటి ప్రదీప్



### కార్యదర్శి గా వీరేష్ గౌడ్

### ప్రకటించిన తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ధరం గురువరెడ్డి

**ఖమ్మం వైద్య విభాగం,అక్టోబర్ 19(ప్రభాతవార్త)**

ఖమ్మం జిల్లా ప్రైవేట్ వైద్య రంగంలో తన విశేష సేవలతో ప్రముఖ వైద్యులుగా గుర్తింపు పొందిన ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు, న్యాయవాది, సమాజ సేవకులు డాక్టర్ ప్రదీప్ కుమార్ కూరపాటికి మరో ప్రతిష్టాత్మక ఘనత దక్కింది. డాక్టర్ ప్రదీప్ కుమార్ ను తాజాగా తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ (టీసీఏ) ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా నియమిస్తూ ఆ సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధరం గురవరెడ్డి ప్రకటన జారీ చేశారు. ఈ సందర్భంగా ఆదివారం నాడు తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ విజయ చందర్ రెడ్డి ఖమ్మం విచ్చేసి డాక్టర్ ప్రదీప్ ను, వీరేశ్ గౌడ్ ను సత్కరించి అభినందించారు. హెచ్ సి ఎ లో జరిగిన అవినీతి, అక్రమాల గురించి డాక్టర్ విజయ చందర్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామీణ క్రికెటర్లను ప్రోత్సహించడానికి టిసిఎ ఎల్లప్పుడూ ముందుంటుందని గత 30 సంవత్సరాలుగా హెచ్ సి ఎ లో జరిగిన అవినీతిని ఖండించారు. ఇక నుంచి టి సి ఎ గ్రామీణ స్తాయి నుంచి క్రికెటర్లను ప్రోత్సహిస్తుందని పారదర్శకంగా పనిచేస్తుందని ఈ సందర్భంగా వారు చెప్పారు. డాక్టర్ కూరపాటి ప్రదీప్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి జిల్లా అధ్యక్షుడిగా ఎంపిక చేసిన రాష్ట్ర సభ్యులందరికీ విజయ్ చందర్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు .వీరేష్ గౌడ్ మాట్లాడుతూ ఎటువంటి అవకతవకలకు తావు లేకుండా ఖమ్మం జిల్లా టి సి ఎ ఖమ్మం క్రికెటర్ల సెలక్షన్ జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా విజయచందర్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా ఎంపికైన డాక్టర్ ప్రదీప్‌కి ఖమ్మంలోని వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు.

# మరో వందేళ్లయిన ఇదే స్ఫూర్తి

### కమ్యూనిజం అజరామరం

### ఖమ్మం గుమ్మం ఎరుపెక్కాలి

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని






**పాల్వంచ టౌన్, అక్టోబర్ 19 ప్రభాతవార్త:**

డిసెంబర్ 26న ఖమ్మం గుమ్మం ఎరుపెక్కాలని, ఖమ్మం కేంద్రంగా జరిగే భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జాతీయ శాతాబ్ది ఉత్సవాల ముగింపు ఉత్సవాన్ని అట్ట హాసంగా జరుపుకుందామని, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు అన్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే సారయ్య అధ్యక్షతన పాల్వంచ కేంద్రంగా జిల్లా కార్యవర్గం కౌన్సిల్ సమావేశం జరిగింది. సమావేశానికి ముఖ్య అతిధిగా కూనంనేని హాజరైన మాట్లాడారు. శత వసంత ఉత్సవాలకు 40 దేశాలకు చెందిన ప్రతినిధులు తరలిరానున్నారని తెలిపారు. ఖమ్మం వేదికగా జరిగే ఉత్సవ ముగింపు సభ ఓ చారిత్రాత్మక ఘట్టంగా మిగిలిపోతుందని ఇందుకోసం ప్రతి కార్యకర్త నడుం బిగించాలని చెప్పారు. సిపిఐ పోరాటాలను ఉద్యమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని, అన్ని వర్గాల ప్రజలకు సిపిఐ చరిత్రను వివరించాలని సూచించారు. కమ్యూనిస్టుల పని అయిపోయింది అని అంటున్న వారి నోళ్లు మూతపడేలా ఉత్సాహపూరిత వాతావరణంలో ఈ వేడుక ఉండబోతుందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా కమ్యూనిస్టు రాజ్యాలు వస్తున్నాయని, ప్రజలు పాలకులు సైతం కమ్యూనిస్టులను కోరుకుంటున్నారని, ఇదే స్ఫూర్తితో రాబోయే రోజుల్లో ముందుకు సాగితే రాజ్యాధికారం చేపడతామని అన్నారు. అనంతరం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంతరావు మాట్లాడుతూ... కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కులాలు, మతాల పేరుతో ప్రజలను విడదీస్తూ రాజకీయ పబ్బం గడుపుకుంటుందని, ప్రశ్నించే వారిని జైల్లకు పంపుతూ భయానక వాతావరణాన్ని సృష్టిస్తున్నారని మండిపడ్డారు. ఆపరేషన్ కగార్ పేరుతో 2025 మార్చి 31 నాటికి దేశంలో మావోయిస్టు పార్టీ లేకుండా చేస్తామని బిజెపి ప్రభుత్వం నరహత్యలకు పాల్పడుతోందని, పరిస్థితులకు అనుగుణంగా మావోయిస్టు అగ్రనేతలు తుపాకులు అప్పగించి జనజీవన స్రవంతిలో కలుస్తున్నారని చెప్పారు. అయినప్పటికీ ఉద్యమ స్వరూపాన్ని మార్చి ప్రజా శ్రేయస్సు కోసం పని చేస్తామని మావోయిస్టు అగ్రనేతలు చెప్పటం విశేషమని, కమ్యూనిస్టు పార్టీలు అంతా ఏకమై ప్రజా సంటక పాలకుల చేతుల నుండి అధికారాన్ని చేజిక్కించుకునేందుకు పనిచేయాల్సిన అవసరం ఆసన్నమైందని చెప్పారు. శతవసంతాల ముగింపు సభ వేదికగా కమ్యూనిస్టు పార్టీ మరింత పురోగమన దిశగా ముందుకు సాగాలని, యువత పెద్ద ఎత్తున రాజకీయాలకు వచ్చి నూతన శకానికి నాంది పలకాలని పిలుపునిచ్చారు. ప్రశ్నించే యువత రాజకీయాల్లోకి వచ్చినప్పుడే సమ సమాజ స్థాపన జరుగుతుందని చెప్పారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా జిల్లా రాజకీయ పరిస్థితులను వివరించి శత వసంత ఉత్సవాల జయప్రదంకోసం లక్ష్యాలను సభ్యులకు నిర్దేశించారు. సిపిఐ నూరేళ్ల ముగింపు ఉత్సవం విశేషాన్ని గ్రామ గ్రామానికి తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, కల్లూరి వెంకటేశ్వరరావు, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు మిర్యాల రంగయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు సరెడ్డి పుల్లారెడ్డి, మున్నా లక్ష్మీ కుమారి, నరాటి ప్రసాద్, వై ఉదయ్ భాస్కర్, ఎస్ డి సలీం, సలిగంటి శ్రీనివాస్, రావులపల్లి రవికుమార్, చంద్ర నరేంద్రకుమార్, జి వీరస్వామి, కమటం వెంకటేశ్వర రావు, రేసు ఎల్లయ్య, దెవరకొండ శంకర్, వాసిరెడ్డి మురళి, కంచర్ల జమలయ్య, భూక్య దాస్రు, బంధం నాగయ్య, ఉప్పు శెట్టి రాహుల్, ఎస్ కె ఫహీం, మండల పట్టణ కార్యదర్శులు జిల్లా సమితి సభ్యులు ప్రజాసంఘాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.




## దీపావళి పండుగ.. ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలి

### జిల్లా కలెక్టర్ జితేష్.వి. పాటిల్

**కొత్తగూడెం, అక్టోబర్ 19 ప్రభాతవార్త:**

ప్రజల జీవితాల్లో దీపావళి పండుగ కోటి కాంతులు నింపాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆకాంక్షి ంచారు. చీకటి మీద వెలుగు, చెడు మీద మంచి, దుష్ట శక్తుల మీద దైవశక్తి సాధించిన విజయానికి దీపావళి ప్రతీక అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా ప్రజలందరికీ హృదయపూర్వక దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. పండుగను కుటుంబ సభ్యులతో సంతోషభరితంగా, ఆనందోత్సవాలతో జరుపుకోవాలని సూచించారు. టపాసులు కాల్చేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా చిన్నపిల్లలు బాణాసంచా కాల్చేటప్పుడు తల్లిదండ్రులు తప్పనిసరిగా పర్యవేక్షణ చేయాలని ఆయన సూచించారు. సురక్షి తమైన పద్ధతుల్లో పండుగను జరుపుకోవడంతోపాటు ప్రమాదాలను నివారించుకోవాలని, పర్యావరణానికి హాని కలిగించే టపాసులు ఉపయో గించకుండా హరితదీపావళి జరుపుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

## వికే కోల్ మైన్ ను సందర్శించిన డైరెక్టర్

**రుద్రంపూర్, అక్టోబర్ 19 ప్రభాతవార్త:**



సింగరేణి డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్) కొప్పుల వెంకటేశ్వర్లు కొత్తగూడెం ఏరియాలోని వికే కోల్ మైన్ ను సందర్శించారు. వికే కోల్ మైన్ వ్యూ పాయింట్ నుండి ఓపెన్ క్యాస్ట్ లో జరుగుతున్న మట్టి తొలగి ంపు పనులను పరిశీలించారు. అనంతరం మట్టి తొలగింపు పనులు చేపడుతున్న కాంట్రాక్టర్కు అనుకున్న సమయము లోగా బొగ్గు ఉత్పత్తి కోసం కావలసిన మట్టి తొలగింపు పనులను పూర్తి చేసుకోవాలని, అలాగే ఓబీ డంపులలో, హాలర్ రోడ్ పై తగు రక్షణ సూత్రాలను పాటిస్తూ పను లను చేయవలసిందిగా సంబంధిత అధికారులకు ఆదేశించారు. అలాగే వీకే కోల్ మైన్ కోల్ డిస్పాచ్ ఏర్పాట్ల, ప్రస్తుత స్థితిని సమీక్షి ంచారు. ఈ కార్యక్రమంలో జిఎం షాలేంరాజు తో పాటు వికే కోల్ మైన్స్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం. శ్రీరమేష్, మేనేజర్ రామచంద్ర మురళి, శోధ ఓబీ కాంట్రాక్ట్ మేనేజర్ కిషోర్, సంబంధిత ఉన్నతాధికారులు, అధికారులు పాల్గొన్నారు.

## గడువు పొడిగింపు...

### ఈనెల 23 వరకు దరఖాస్తుల స్వీకరణ...

**కొత్తగూడెం క్రైమ్, అక్టోబర్ 19 ప్రభరతవార్త:**

బీసీ బంద్ బ్యాంకు బందులతో మద్యం షాపుకు దరఖాస్తులు వేసి ఉత్సాహకులు రాలేకపోయారని, వారు చేస్తున్న విజ్ఞప్తి మేరకు దరఖాస్తులు స్వీకరించడానికి తెలంగాణ రాష్ట్ర ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమిషనరీ హరికిరణ్ ఆదేశానుసారం ఈనెల 23 వరకు గడువు తేదీని పొడిగించారు. ఈ దరఖాస్తులను జిల్లా అధ్కారి కార్యాలయం బాబు క్యాంపులో స్వీకరిస్తామని కొత్తగూడెం జిల్లా అల్కారి అధికారి జూనయ్య పేర్కొన్నారు. ఈ నెల 23న కలెక్టర్ సమక్షంలో జరగాల్సిన మద్యం పాపుల డ్రా ను ఈనెల 27 కి మార్చినట్టు, కొత్తగూడెం పట్టణం లోని ఆర్డీఓ ఆఫీస్ పక్కన ఉన్న కొత్తగూడెం క్లబ్ లో నిర్వహిస్తామని తలిపారు. సెప్టెంబర్ 20 నుండి అక్టోబర్ 18 వరకు కొత్తగూడెం జిల్లా పరిధిలోని 88 మద్యం దుకాణాలకు సంబంధించి 3799 దరఖాస్తులు అందాయని తద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి దరఖాస్తు ఫీజు రూపంలో 113 కోట్ల 57 లక్షలు సమకూరాయని తెలిపారు.